
29
53
69
82
ఆగష్టు '65
75 పైసలు
జ్యోతి



— M. శ్రీనివాసులు —

ఏజంటు :- "ఆంధ్రజ్యోతి"

అబ్బాకసాహెబుపేట - - నెల్లూరు - 2

పొలంలోగాని
పెరట్లోగాని

మీ కూరగాయలు మీరే పండించుకోండి


కూరగాయల్లో ఖనిజములు, మాంసకృత్తులు, విటమిన్లు, కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా వుంటాయి. సరియైన ఆహారంలో మనకు 280 గ్రాముల కూరగాయలు అవసరమవుతవి. భారతదేశంలో సగటుగా మనం కేవలం 70 గ్రాములు మాత్రమే తీసుకుంటున్నాము.



కూరగాయలు సమృద్ధిగా తినండి

- చక్కటి ఆరోగ్యం కొరకు.
- ధాన్యాలమీద ఆధారపడాల్సిన మీ అవసరాన్ని తగ్గించుకోవడం కొరకు
- ఇంట్లో చాల కూరగాయలు పండిస్తున్నారంటే, మార్కెట్‌నుంచి చాల తక్కువ తెచ్చుకుంటున్నారని అర్థం.
- మీరే వానిని పండించుకున్నప్పుడు వానిని తినడంలో మీకు అదొక తృప్తి కలుగుతుంది.

విడుదల: భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ



తొలిమాట

సంసార శకటం సుఖంగా, ఒడుదుడుకులు లేకుండా నడిచి పోవడానికి భార్యాభర్తలు ఒకరి నొకరు అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో, తమ్ము తాము అర్థం చేసుకుని తమలోలోటుపాట్లు తాము సరి దిద్దుకోవడం అంతే ముఖ్యం. ఇది కొత్తగా ఒకరు కనిపెట్టి చెప్పవలసిన సిద్ధాంతం కాకపోవచ్చు; దీనిపై ఇప్పటికే చాలా కథలు వచ్చి వుండవచ్చు. కాని రచయితల నేర్పుకొద్దీ దీనిపై ఎన్ని చక్కని, వైవిధ్యం గల కథలైన వ్రాయడానికి వీలున్నది. ఉదాహరణకు ఈ సంచికలో 'కాగితం పువ్వు' (25), 'నాంచారమ్మ' (78) కథలు చూడండి.

* * *

దీపావళికి ఇంకా రెండు 'జ్యోతి' సంచికల మేరకే వుంది. అందుచేత రచయితలు 20 వ పేజీలోని ప్రకటన ప్రత్యేకించి చూడగోరుతున్నాము.

* * *

వచ్చే సంచిక నుంచి శ్రీమతి అబ్బూరి ఛాయా దేవి రచించిన 'ప్రయాణం' అనే పెద్ద కథ ప్రచురించ నున్నాము. ఈ కథను వీలైతే ఒకే సంచికలో వేయవలసిందిగా రచయిత్రి కోరారు. అయితే రెండు మూడు సంచికలాక్రమించదగిన, ఆసక్తికరమైన పెద్ద కథ కావడంవల్ల సీరియలైజ్ చేయక తప్పడం లేదు.

వి. వి. రాఘవయ్య

సచిత్ర మాసపత్రిక
బకింగ్‌హామ్‌పేట పోస్టు, విజయవాడ-2.
విడిప్రతి వెల: 75 పైసలు — ఏడాది చందా: 9 రూపాయలు
సంపుటి 3 ఆగస్టు 1965 సంచిక 8

పేజీ వరుసన

ముఖచిత్రం : రాజలక్ష్మీవారి "వీరాభిమన్యు" చిత్రంలో దృశ్యాలు

మేనేజింగ్ ఎడిటరు : వి. వి. రాఘవయ్య
ఆర్ట్ ఎడిటర్ : బాపు
సంపాదక వర్గం :
నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ, వి. ఎ. కె. రంగారావు, రావి కొండలరావు.

ఉత్తరాయణం

జూలై సంచికలో "సెక్రటరీ" నవలపై ప్రచురించబడ్డ సీ. హారిక గారి విమర్శ మమ్మల్ని ఆశ్చర్యచకితుల్ని చేసింది.

వారు ఈ నవలను సరిగా అర్థం చేసుకోలేదేమో ననిపిస్తుంది. విభిన్న మనస్తత్వాలుగల పరిశీలనే ఈ నవలలో కనిపిస్తుంది శేఖరంలాంటి వ్యక్తులు లోకంలో ముఖ్యంగా మన ఆంధ్రలో లేరనటం అసమంజసంగా తోస్తుంది ఎందుచేతనంటే శ్రీమతి సులోచనారాణి గారు శేఖరం పాత్రను మానవాతీతుడుగాగాని, దైవాంశ సంభూతుడుగా గాని చిత్రీకరించ లేదు. అతనికున్న వైభవం కూడా ఆశ్చర్యంగా తోచదు. ఇక అతనికి కూడా మానవ సహజమైన అసూయ, కోపం తదితర లక్షణాలన్నీ ఉన్నాయి. అయినప్పటికీ, వివేకం, సంస్కారం, విచక్షణాజ్ఞానం కలవాడు కాబట్టి చివరవరకు నిగ్రహంతో కన్పిస్తాడు. మానసికంగా జయంతి కంటే ఎన్నోరెట్లు అభివృద్ధి చెందినవాడు. కనుకనే, అనేక సమయాలలో నిగ్రహం కోల్పోయే పరిస్థితులలో కూడా మనస్సును అదుపులో పెట్టుకొని ప్రవర్తిస్తాడు.

ఇంక, జయంతి — మానసికంగా పరిపక్వత చెందని ఒక ముగ్ధ — తనకేమి కావాలో ఏది అక్కర లేదో తెలుసుకోలేని ఒక పసిపాప మనస్తత్వం ఈమెలో గోచరిస్తుంది. శేఖరంచే ఆకర్షింపబడినప్పటికీ, శేఖరం అంటే అభిమానం ఉన్నప్పటికీ, అన్ని విధాల తన శ్రేయస్సునే కోరే శేఖరాన్నుంచే దూరంగా పోవాలని కోరుకుంటుంది. కారణం తన శ్రేయోభిలాషులెవరో, తెలుసుకునేటంత విచక్షణాజ్ఞానం, ఆమెలో లేదు కనుక. అందుచేతనే ప్రకాశం వంటి తేనెపూసినకత్తి మాటల్ని నమ్మి శేఖరానికి దూరంగా పారిపోవాలని ప్రయత్నిస్తుంది.

మిగిలిన పాత్రలు కూడా కథాగమనానికి ఎంతో చక్కగా ఉపకరించాయి. అసలు జయంతి మానసికంగా పరిపక్వం చెందటానికి ఈ పాత్రలే సహకరిస్తాయి.

ఇటువంటి విభిన్న మనస్తత్వాలు కల పాత్రలతో చిత్రీకరింపబడ్డ ఈ 'సెక్రటరీ' నవల మన అభు

వికా ఆంధ్ర నవలా ప్రపంచంలో ఒక మణిపూసగా ప్రకాశిస్తుంది. ఇటువంటి చక్కటి నవలను మనకు సమర్పించిన శ్రీమతి సులోచనారాణి గారికి నా హృదయపూర్వక అభినందనలు.

జె. నరసింహారావు,
నర్సాపురం.

సెక్రటరీ నవల చాలా బాగుంది. ఓ! మార్వెలెస్, సూపర్బ్! రచయిత్రికి అంత మంచి నవలను వ్రాసినందుకు నా అభినందనలు

లతాదేవి, గుడివాడ.

సర్వాంగసుందరంగా వెలువడిన జూలై నెల "జ్యోతి" నన్నెంతో ఆనందపరచింది నిజంగా అన్ని ఆర్టికల్సు నమపాళ్ళతో మేళవింపబడిన సంచికలలో ఇది ఒకటి, అయిదు కథలూ ఆణిముత్యాలు. రచయితలకు నా ధన్యవాదాలు. జోకులు బ్రహ్మాండంగా ఉన్నాయి. ఈ సంచిక చదివిన తర్వాత మా ఏజెంటుకి ఇంకో రూపాయి ఇవ్వాబుద్దేసింది

మరంగంటి లీలానంద
కృష్ణమాచార్యులు, బందరు.

నేను మీ పాఠకురాలిగా చేరబోయేముందు కొత్త సీరియల్ "మార్గదర్శి" మార్గదర్శక మయిందనడం అతిశయోక్తికాదు. ఈ సీరియల్ చాలా చక్కగావుంది.

లక్ష్మీగోపాల్, తాడేపల్లిగూడెం

ప్రతినెలా కడుపుబ్బ నవ్వించే జ్యోతి కార్టూన్లంటే నాకెంతో యిష్టం. ఈ నెల జ్యోతిలో "సయొనారా" కథ చాల బాగుంది. అది వ్రాసిన వివేకానందమూర్తిగారికి, ప్రచురించిన మీకు అభినందనలు.

ధనలక్ష్మి, హైదరాబాద్.



రాజకీయ వాతావరణం

వాయువేగంతో పరుగెడుతున్న పందెపు గుఱ్ఱం చటుక్కున ఆగి, తనవీపుమీద 'జాకీ' లేదన్న సంగతి గుర్తొచ్చి, వెనక్కితిరిగి చూసిందిట ...

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారికి సోషలిజం అంటే యేమిటో తన కింతవరకు అర్ధంకాలేదన్న విషయం మొన్న గిద్దలూరు రాజకీయ మహాసభల్లో వుపన్యాసం చెబుతుంటే గుర్తుకొచ్చింది.

మరి పద్దెనిమిది నెలలకల్లా దేశం యావత్తూ ఎన్నికల సంగ్రామానికి కోలాహలంగా ఆయత్తమవుతుంది.

సోషలిజం అంటే యేమిటో, కాపిటలిజం అంటే యేమిటో, అసలు 'ఇజం'లో 'నిజం' యెంతో ఈ సందేహాలు, శ్రీ తిమ్మారెడ్డిగారికి మల్లేనే అనేకమంది కాంగ్రెస్ వాదులకు అనేకచోట్ల వుత్పన్నమవుతూ వుంటాయి.

ఇజానిజాలు యేమైనా కాంగ్రెస్ మాత్రం తాపీగా గద్దెమీద రాజ్యం చెలాయిస్తోంది.

గాంధీగారి 'రామరాజ్యం' నెహ్రూగారి 'శ్రేయోరాజ్యం', ఆవడిలో 'సోషలిస్టిక్ పాటర్న్'— భువనేశ్వర్‌లో మరో కొత్త అంశ...

'ఏ ఇజంఅయితేనేం, మీకెందుకు మీరేమన్నా మంత్రాలు చదువుకుంటూరా యేం?

మీకొక్కావల్సిన వుద్యోగాలు, పదవులు, హోదాలు, కార్లు గట్రా అన్నీ పుష్కలంగా దొరుకుతాయి. గెల్చే పార్టీ మాది, గెల్చేవాడు మావాడు. మా వెంబడి తిరగండి అంతా మేం చూస్తాంగా...'

— సంపూర్ణ యాత్రా స్పెషల్ టిక్కెట్టు కొనుక్కుని తీర్థాల సేవకు బయలుదేరినట్లు. కాంగ్రెస్‌ను వెంట బెట్టుకుంటే అంతహాయి, సుఖము వుందికాబట్టి చాలామంది ప్రజలు



నాయకులు, వినాయకులు కూడా అదే త్రోవ త్రొక్కుతున్నారు—

రాబోయేవి నాలుగవ సాధారణ యెన్నికలు. ఈసారి అసాధారణంగానే జరుగుతాయి.

కాంగ్రెస్ గాదికోసం టిక్కట్ల వేట ఇప్పటినుంచే ప్రారంభమైంది.

ప్రతి నాయకుడు ఒక పద్మవ్యూహం పన్నుకుంటున్నాడు.

తాలూకా సరిహద్దు నుంచి రాష్ట్రాలు దాటి ఢిల్లీలో పాగా వేసేవరకు సాగిపోయే వ్యూహ పన్నాగం ఇది.

ఈ తతంగానికి నాందీ ప్రస్తావన ఈ నెల 24న బెంగుళూరు ఎ. ఐ. సి. సీ. లో ప్రారంభ మవుతుంది.

అంతేకాదు, కాంగ్రెస్‌పార్టీకి రాబోయే రథ సారథి యెవరు అనేది కూడా అక్కడే నిర్ణయం కావచ్చు.

కామరాజీయం

రాబోయే నవంబరులో కాంగ్రెస్ గద్దెనుంచి పాతాయన దిగి కొత్త వ్యక్తి కూర్చోవాలి. కాంగ్రెస్ అధ్యక్షుడుగా కామరాజ్ నాడారే వుండాలా లేక మరొకరు వుండాలా అనేది ప్రస్తుత ప్రశ్న.

కొత్తగా వచ్చే అధ్యక్షుడి హయాంలో కాంగ్రెస్‌వారు ఎన్నికలను యెదుర్కోవలసి వుంటుంది కాబట్టి, కొత్త అధ్యక్షుని యెన్నిక చాలా జాగ్రత్తగా దూరదృష్టితో జరగవలసి వుంటుంది. అంతేకాకుండా ఎన్నికల్లో నిలబడే కాంగ్రెస్ అభ్యర్థులకు టిక్కెట్లు పంచటం, మిగిలిన హంగులు పంచటం వగైరా వగైరా విషయాలుకూడా కొత్త అధ్యక్షుడే చేస్తాడు. అందుకనే కొత్త అధ్యక్షుడు 'మనవాడు' అవాలికాబట్టి, ఆ 'మనవాడి' కోసం వెతుకులాట రాబోతున్న ఎ. ఐ. సి. సి. లో బెంగుళూరులో ముమ్మరంగా సాగుతుంది.

మరోవిషయం ఏమిటంటే నెహ్రూగారు లేకుండా దేశంలో జరగబోయే మొదటి ఎన్నికలు రాబోయేవి. వివిధ మార్గాల్లో తలకొక విధంగా సూత్రాలు లాగుతూంటే ఉప నాయకులను కేవలం తన వ్యక్తిత్వంతో ఒక బాటను నడవగల సమర్థుడు దేశంలో ఈనాడు లేడు.

వ్యక్తిత్వం గొప్పగా లేకపోయినా, చతురతతో సూక్ష్మంలో మోక్షం చూపించగల వ్యక్తిఅయినా సరే, అదనుకుఅందివస్తే, దేశపాలనా బాధ్యతను నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఒడుదుడుకులు లేకుండా ముందుకు సాగిపోవటానికి అవకాశం లభిస్తుంది. కామరాజ్ నాడార్‌నే రెండవ మాటు కాంగ్రెస్ అధ్యక్షుని చెయ్యాలని గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇందుకు వ్యతిరేకించటానికి కూడా గట్టిగానే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలా ప్రయత్నం చేసేవారు, కాంగ్రెస్ అధ్యక్షుడుగా కామరాజ్ రెండవమారు యెన్నికవ

టానికి వీలు లేకుండా గతంలో కాంగ్రెస్ ఆమోదించిన ఒక తీర్మానాన్నికూడా వుదహరిస్తున్నారు. ఇది నెహ్రూగారు ప్రతిపాదించిన తీర్మానం. ఏ వ్యక్తి వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ గద్దెను ఆక్రమించుకోరాదు.

ప్రస్తుతం దేశంవున్న పరిస్థితుల్లో శ్రీ కామరాజ్ లాంటి వ్యక్తి కాంగ్రెస్‌కు అధ్యక్షుడుగా వుండటం సబబు. కాబట్టి అందుకు వీలుగా పాత తీర్మానాన్ని సవరించాలనే ప్రయత్నం బెంగుళూరులో జరుగుతుంది. కామరాజ్‌ను వ్యతిరేకించే వారు ముందుగా ఈ సవరణను వ్యతిరేకిస్తారు. శ్రీ మొరార్జీ, శ్రీ జగజీవన్‌రాంలు ఇందుకు సమాయత్త పడుతున్నారు.

ఏది యెలా జరుగుతున్నా, శ్రీ కామరాజ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, శ్రీ లాల్‌బహదూర్ ప్రధానిగాను జంటగా రాజ్యం చెలాయించే అవకాశాలె యెక్కువగా కనిపిస్తున్నాయి.

గోవా సమస్య

దయ్యూ, డామన్ గుజరాత్‌లో విలీనం అవుతాయి, ఇబ్బందిలేదు. కాని గోవా మాటేమిటి? అనేది సమస్య

ఈ సమస్యమీద ఇంతవరకు శ్రీ లాల్‌బహదూర్ ప్రభుత్వం మూడు రకాల నిర్ణయాలు తీసుకుంది. ఎప్పటికప్పుడు అవి తుదినిర్ణయాలే అనుకుంటూ, అంతలోనే మార్చేసి మరో నిర్ణయం కొత్తగా తీసుకోవటంజరుగుతోంది.


గోవా సమస్య ఇప్పుడు చిలికి చిలికి గాలివానకు దారితీస్తోంది. ప్రధానిశాస్త్రి మాత్రం యే విధంగా తప్పటడుగు వేసినా దేశ ఐక్యతకే గొడ్డలిపెట్టు సంప్రాప్తమవుతుంది.

గోవా భవితవ్యం నిర్ణయించుకోవలసింది ఆ ప్రాంతపు ప్రజలే అనేది అందరూ ఒప్పుకుంటున్న విషయమే. కాని ఆ ప్రజల నిర్ణయం యెలా తెలుసుకోవాలి, ఎప్పుడు తెలునుకోవాలి, తెలుసుకున్నామనేందుకు గీటురాయి యేమిటి అనే విషయాలు ప్రస్తావనకు వచ్చినప్పుడే ఇబ్బందులు తబ్బిబ్బులు ప్రత్యక్షమవుతున్నాయి.

గోవావిషయం ఇప్పట్లో ఆలోచించవద్దు, పదేళ్ళవరకు వాయిదా వేద్దాం అని నెహ్రూగారు నిర్ణయించుకున్నారు. కాని ఇంతలోనే గోవాలో ఎన్నికలు జరగటం, గోవాను మహారాష్ట్రతో కలపాలనేది ప్రధానాంశంగా యెన్నికల్లో పోరాడిన మహారాష్ట్ర గోమంతక్ పార్టీవారు గెలవటం జరిగింది. దాని నాయకులు శ్రీ బందోడ్కర్ గోవా ముఖ్యమంత్రి అయారు. గోవాను మహారాష్ట్రలో విలీనం చెయ్యాలని గోవా శాసనసభ తీర్మానించింది.

మరి ఇప్పుడు యేం చెయ్యాలి?

గోవాలో మహారాష్ట్రులది మెజారిటీ. కాని కన్నడిగులు కూడా అక్కడ తగినంత బలంతోనే వున్నారు. గోవానుతీసుకువెళ్ళి మహారాష్ట్రతో



ప్రెసిడెంటు డా॥ రాధాక్రిష్ణన్ జులై 13న భద్రాచలంవద్ద గోదావరి నదిపై కొత్తగా నిర్మింపబడిన రోడ్డు వంతెనను ప్రారంభం చేసినప్పటి దృశ్యం.

కలవటానికి మైసూర్ ప్రభుత్వం ఒప్పుకోటల్లేదు.

గోవా సమస్యపట్ల నిర్ణయాన్ని నెహ్రూ అభిమతం అనుసరించి కొంతకాలం వాయిదా వెయ్యాలని శ్రీ యస్. కె. పాటిల్ వాదన. ఇందుకు శ్రీ లాల్ బహదూర్ ఆదిలో ఒప్పుకోవటం జరిగింది.

శ్రీ వై. బి. చవాన్ మాత్రం ఇలా వాయిదా వెయ్యటానికి సుతరామూ ఇష్టపడటల్లేదు. గోవా ముఖ్యమంత్రి వచ్చి ప్రధాని శాస్త్రితో భేటీ వేశారు. గోవా సమస్యను వెంటనే తేల్చి వెయ్యాలని పట్టుపట్టారు. సరే అన్నారు ప్రధాని శాస్త్రి. వెంటనే యెన్నికలు జరిపించి ప్రజల అభిమతం తెలుసుకుందాం అన్నారాయన.

ఇందుకు, వెంటనే మైసూర్ ప్రభుత్వం తన తీవ్ర నిరసనను తెలియజేసింది. కేంద్ర నిర్ణయాన్ని కర్ణాట

టానికి వీలు లేకుండా గతంలో కాంగ్రెస్ ఆమోదించిన ఒక తీర్మానాన్నికూడా వుదహరిస్తున్నారు. ఇది నెహ్రూగారు ప్రతిపాదించిన తీర్మానం. ఏ వ్యక్తి వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ గద్దెను ఆక్రమించుకోరాదు.

ప్రస్తుతం దేశంవున్న పరిస్థితుల్లో శ్రీ కామరాజ్ లాంటి వ్యక్తి కాంగ్రెస్‌కు అధ్యక్షుడుగా వుండటం సబబు కాబట్టి అందుకు వీలుగా పాత తీర్మానాన్ని సవరించాలనే ప్రయత్నం బెంగుళూరులో జరుగుతుంది. కామరాజ్‌ను వ్యతిరేకించేవారు ముందుగా ఈ సవరణను వ్యతిరేకిస్తారు. శ్రీ మొరార్జీ, శ్రీ జగజీవన్‌రాంలు ఇందుకు సమాయత్తపడుతున్నారు.

ఏది యెలా జరుగుతున్నా, శ్రీ కామరాజ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, శ్రీ లాల్‌బహదూర్ ప్రధానిగాను జంటగా రాజ్యం చేలాయించే అవకాశాలె యెక్కువగా కనిపిస్తున్నాయి.

గోవా సమస్య

దయ్యూ, డామన్ గుజరాత్‌లో విలీనం అవుతాయి, ఇబ్బందిలేదు. కాని గోవా మాటేమిటి? అనేది సమస్య

ఈ సమస్యమీద ఇంతవరకు శ్రీ లాల్‌బహదూర్ ప్రభుత్వం మూడు రకాల నిర్ణయాలు తీసుకుంది. ఎప్పటికప్పుడు అవి తుదినిర్ణయాలే అనుకుంటూ, అంతలోనే మార్చేసి మరో నిర్ణయం కొత్తగా తీసుకోవటంజరుగుతోంది.


గోవా సమస్య ఇప్పుడు చిలికి చిలికి గాలివానకు దారితీస్తోంది. ప్రధానిశాస్త్రి మాత్రం యే విధంగా తప్పటడుగు లేసినా దేశ ఐక్యతకే గొడ్డలిపెట్టు సంప్రాప్తమవుతుంది.

గోవా భవితవ్యం నిర్ణయించుకోవలసింది ఆ ప్రాంతపు ప్రజలే అనేది అందరూ ఒప్పుకుంటున్న విషయమే. కాని ఆ ప్రజల నిర్ణయం యెలా తెలుసుకోవాలి, ఎప్పుడు తెలుసుకోవాలి, తెలుసుకున్నామనేందుకు గీటురాయి యేమిటి అనే విషయాలు ప్రస్తావనకు వచ్చినప్పుడే ఇబ్బందులు తబ్బిబ్బులు ప్రత్యక్షమవుతున్నాయి.

గోవావిషయం ఇప్పట్లో ఆలోచించవద్దు, పదేళ్ళవరకు వాయిదా వేద్దాం అని నెహ్రూగారు నిర్ణయించుకున్నారు. కాని ఇంతలోనే గోవాలో ఎన్నికలు జరగటం, గోవాను మహారాష్ట్రంతో కలపాలనేది ప్రధానాంశంగా యెన్నికల్లో పోరాడిన మహారాష్ట్ర గోమంతక్ పార్టీవారు గెలవటం జరిగింది. దాని నాయకులు శ్రీ బందోడ్కర్ గోవా ముఖ్యమంత్రి అయారు. గోవాను మహారాష్ట్రలో విలీనం చెయ్యాలని గోవా శాసనసభ తీర్మానించింది.

మరి ఇప్పుడు యేం చెయ్యాలి?

గోవాలో మహారాష్ట్రులది మెజారిటీ. కాని కన్నడిగులు కూడా అక్కడ తగినంత బలంతోనే వున్నారు. గోవానుతీసుకువెళ్ళి మహారాష్ట్రతో



ప్రెసిడెంటు డా॥ రాధాక్రిష్ణన్ జులై 13 న భద్రాచలంవద్ద గోదావరి నదిపై కొత్తగా నిర్మింపబడిన రోడ్డు వంతెనను ప్రారంభం చేసినప్పటి దృశ్యం.

కలపటానికి మైసూర్ ప్రభుత్వం ఒప్పుకోటల్లేదు.

గోవా సమస్యపట్ల నిర్ణయాన్ని నెహ్రూ అభిమతం అనుసరించి కొంతకాలం వాయిదా వెయ్యాలని శ్రీ యస్. కె. పాటిల్ వాదన. ఇందుకు శ్రీ లాల్ బహదూర్ ఆదిలో ఒప్పుకోవటం జరిగింది.

శ్రీ వై. బి. చవాన్ మాత్రం ఇలా వాయిదా వెయ్యటానికి సుతరాము ఇష్టపడటల్లేదు. గోవా ముఖ్యమంత్రి వచ్చి ప్రధాని శాస్త్రితో భేటీ వేశారు. గోవా సమస్యను వెంటనే తేల్చి వెయ్యాలని పట్టుపట్టారు. సరే అన్నారు ప్రధాని శాస్త్రి. వెంటనే యెన్నికలు జరిపించి ప్రజల అభిమతం తెలుసుకుందాం అన్నారాయన.

ఇందుకు, వెంటనే మైసూర్ ప్రభుత్వం తన తీవ్ర నిరసనను తెలియజేసింది. కేంద్ర నిర్ణయాన్ని కర్ణాట

కులు అందరు మూకుమ్మడిగా వ్యతిరేకిస్తారని బెదిరించింది. ఇలాటి నిర్ణయం ప్రధాని తీసుకోవటం పొరపాటు, ఆ పొరపాటునే ఆయన కొనసాగించేందుకు నిశ్చయించుకుంటే, బెంగుళూరులో 24 వ తేదీ నుంచీ జరగబోయే ఎ. ఐ. సి. సి. సమావేశాలు జరగనియ్యమని డబాయించారు మైసూరువారు.

'ఇంత ఇదిగా మిమ్మల్ని కష్టపెట్టినందుకు నేను విచారిస్తున్నాను. గోవా విషయంలో మేమేమీ 'తుది' నిర్ణయం తీసుకోలేదు' అంటూ ప్రధాని శాస్త్రి శ్రీ నిజలింగప్పకు

ఉత్తరం రాశారు. తుది నిర్ణయం గురించి ఎ. ఐ. సి. సి. సమావేశాలకు బెంగుళూరు వచ్చినప్పుడు మాట్లాడుకుందాం అని హామీకూడా ఇచ్చారు.

ఇంత జరిగిన ఈ తతంగంలో గమనించ వలసిన ముఖ్యవిషయం యేమిటంటే - అడుగడుక్కీ ప్రధాని నిర్ణయంలో మార్పులు జరుగుతూ వుండటం. నిర్ణయాల లోపాలోపాల మాట అటుంచి, క్షణక్షణానికి అలా తామరాకుమీద నీటి బిందువులాగా గాలిపాటునుబట్టి చెదరిపోతూ వుండే మన సత్వాన్ని మనం గమనించాలి. నిర్ణయాలు తీసుకోవటంలో డోలాం దోళననే కనుక ప్రధాని శాస్త్రి ఇక ముందు కూడా ప్రదర్శిస్తే పరిస్థితులు తీవ్రపరిణామాలకు దారితీస్తాయి.

వ్యక్తులు ప్రయోగించే వత్తిడికి లొంగిపోతూ ఎప్పటిమాట అప్పుడు మాట్లాడటం సమరస భావాన్ని కొంత ప్రదర్శించినా, బలహీనతనే ఎక్కువగా చాటి చెబుతుంది.

మరో ముఖ్య విషయం—గోవా భవితవ్యాన్ని యెన్నికలు జరిపించటం ద్వారా తేల్చటానికి ప్రధాని శాస్త్రి ఒప్పుకున్నారు. ఈ నిర్ణయం యెటువంటి ప్రమాదాలకు దారి తీస్తుందో కాస్త పరిశీలిద్దాం.

ప్రాదేశిక భవితవ్యాన్ని నిర్ణయించటానికి యెన్నికలు ప్రమాణం గావటం అంటే, సాధారణ మెజారిటీ (సింపుల్ మెజారిటీ) ప్రకారం భవితవ్యం నిర్ణయించటం జరుగుతుంది. ఉదాహరణకు గోవాను మహారాష్ట్రలో విలీనం చెయ్యాలనే నిర్ణయానికి నూటికి 51 ఓట్లు వచ్చి, అందుకు వ్యతిరేకంగా మిగిలిన 49 ఓట్లు పడితే మైనారిటీవారి గతి యేమి కావాలి? అలాంటప్పుడు అసంతృప్త వర్గాలను మరింతగా రెచ్చగొట్టినట్లు అవదా?

గోవా సమస్యమీద తుదినిర్ణయాన్ని బెంగుళూరు ఏ. ఐ. సి. సి. సమావేశాల వరకైనా ప్రధాని వాయిదా వెయ్యటం నిజంగా అభినందనీయమైన విషయమే.

ఉక్కు ఫ్యాక్టరీ

దేశంలో ఐదవ భారీ ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలోనే నెలకొల్పటం అన్నివిధాలా సబబని ఆంగ్లో అమెరికన్ బృందం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుమీద ప్రభుత్వ నిర్ణయం మరి రెండు మూడు నెలలకు గాని జరగబోదని రూఢిగా తెలుస్తోంది. ఈ లోపల రాజకీయముగ్గులు ఎలా మారుతాయో, యెటువంటి సర్దుబాట్లు జరుగుతాయో, ఐదవ ఉక్కు కర్మాగారపు తుది ప్రమాణం యెంత వుంటుందో, అంతా ఆ ఈశ్వరుడికే యెరుక! ఉక్కు మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి, ప్రధాని శాస్త్రిగారికి కూడా ఈ క్షణంలో తెలియక పోవచ్చని నా నమ్మకం.

—అనంతం.

□□□

తెలిమల్లె నగవు


పి. గణపతిశాస్త్రి

విధిలీల లాశ్చర్య నిధు లోహో! యెచటనో
వింత పూదోట శుభవేళలో వికసించి,
వెలుగునగ లయ్యో నలివేణి! నీ కురులలో
విరు లేమి నోముల తపించి జనియించెనో!

సరికొత్త మేలి అత్తరుల నెత్తావితో
గరువాన తల లూచి హరివిల్లువలె మెరసె!
పరమ భాగ్యమ్ము తమ పరమయినదని యెంచి
మురిసి తెమ్మెరల నుప్పొంగి నర్తించినవి!

శిల వోలె తిరమైన చిర జీవితము కోరి,
పలువు రారాట పడి పలవింతు రేలకో!
ఇల మోయలేక విలపించు నంతేగాని
కలకాల మొక కాకివలె బ్రతికి ఫలమేమి?

కలికి రేయెండ నీ నెలవంక సిగజేరి,
క్షణకాల మయిన కలకల లాడు చిన్నారి
తెలిమల్లె నగవునై పులకింతు నేని యూ
తలి నందనమ్మునే తలదన్ని విరియులే!


ఏ సంగతికి అదే చెప్పుకోవాలి
ఐ లైక్ యూ బాబ్జీ!
నీకు నాన్నపుడు తెలోదోయ్! శుభ్రంగా
చెప్పదలుచుకున్నది కుండబద్దలుకొట్టి నట్టు చెప్పేస్తాను
మేనేజరు
ఈమధ్య మా మేనేజరు, నా సలహా లేందే ఏ పనీ చెయ్యటంలేదు ఇవాళ, జీతం తక్కువ తీసుకుంటావా - మరో చోట పనిచూసుకుంటావా బాబ్జీ అని అడిగాడు
ఓందమ్మో! కడుపునొప్పో బాబ్జీ!


వాడే మా పెద్దబ్బాయి
ఈ సినిమాలొచ్చి కుర్రకారుని చెడిపేస్తున్నాయిరా
చిప్పవదలకపోడంఅటుంచి బిల్లుపెట్టిన ప్లేటు కూడా కొట్టుకుపోయాడు....
అదా సంగతి - రాత్రి నిద్దర పట్టనేలేదూ - ఏవిటో ఏదో గుచ్చుకొంటోంది అనుకున్నా సుమండీ
పెద్దబడాయిగా అన్నిమార్లు అక్కర్లే పొద్దున్నే లేవగానే ఓమాటు సాష్టాంగ పడితే చాలన్నానా

జ్యోతి 1965 దీపావళి సంచిక

దీపావళి అక్టోబరు 24వ తేదీ "జ్యోతి" నవంబరు సంచిక దీపావళి సంచికగా

మామూలు సంచికలకు రెట్టింపు సైజులో, ఎక్కువ పేజీలతో, అందమైన ముఖ చిత్రంతో, వివిధ ప్రత్యేకాకర్షణలతో

అక్టోబరు 21 వ తేదీకే వెలువడుతుంది.

"జ్యోతి" దీపావళి సంచికకు తమ రచనలను సెప్టెంబరు 5 వ తేదీలోగా పంపవలసిందిగా రచయితలను కోరుతున్నాము.

రచయితలు తాము పంపే కథలు, గేయాలు, ఇంకా సాంఘిక, సారస్వతాది విషయాలపై ప్రత్యేక వ్యాసాలు మొదలైన వాటిపై "జ్యోతి — దీపావళి సంచికకు" అనే విస్పష్టంగా వ్రాయగోరుతున్నాము.

"జ్యోతి" దీపావళి సంచికను సర్వాంగ సుందరంగా అలంకరించడంలో రచయితలు సహకరించి పైన పేర్కొన తేదీ లోగానే రచనలు పంపగలరని ఆశిస్తున్నాము.

కలగూరగంప

ఆంధ్రప్రాంతం మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగంగా వుండే రోజుల్లో తెలుగువారికి తమిళులమీద ఒక విధమైన చులకన భావం, ఈర్ష్య, జుగుప్స, కొంచెం కోపం కూడా వుండేవి. ఎందుకో మనవారు కొంచెం ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుతో బాధపడేవారనుకుంటాను. బహుశా తమిళులు ప్రాంతీయాభిమానంతో తమకుతాము మేలు చేసుకోవడం, విద్య, పరిశ్రమలు మొదలైన అన్ని రంగాలలోను మనకంటె ముందంజ వేయడం, మనం వెనకబడిపోయి వుండడం ఇందుకు కారణమై వుండవచ్చు. ఏమైనా ఆంధ్రప్రాంతం వేరేరాష్ట్రంగా విడిపోయాక ఈ కాంప్లెక్సు పోయి, ఇప్పుడు తమిళులపట్ల సోదరభావం, గౌరవభావం కలగడం జరిగింది.

● ● ●

దాదాపు ఇదే విధమైన జుగుప్స, చులకనభావం ఇంగ్లీషువారికి స్కాటిష్ వారిమీద వుంది. ఇది ఇప్పటిదికాదు. కొన్నివందల యేళ్ళుగా వుంది. డాక్టర్ జాన్సన్‌లాంటి పండితుడు నిఘంటువులాంటి ప్రామాణిక గ్రంథం రాస్తూకూడా అందులో స్కాటిష్ ప్రజలమీద వ్యంగ్యంగా విసుర్లు విసిరి తన జుగుప్సను వెల్లడించాడు. ఈ జుగుప్సకు కారణాలేమైనా అనాటినుంచి స్కాటిష్ వారిపై ఇంగ్లీషులో ఎన్నివందల జోకులు బయల్దేరాయో చెప్పలేము. దాదాపు అవన్నీ ధన లోభంమీద జోకులే. నాకు తెలిసిన కొన్ని స్కాచ్ జోకులు ఈ క్రింద ఇస్తున్నాను.

● ● ●

"ఇంగ్లీషువాడికి, ఐరిష్‌వాడికి, స్కాటిష్‌వాడికి తేడా ఏమిటో తెలుసా ?"

"ఏమిటి ?"

'రైలు దిగి వెళ్ళేప్పుడు ఐరిష్‌వాడు తను ఏమన్నా మరిచిపోయాడో లేదో చూసుకోకుండా వెళ్ళిపోతాడు. ఇంగ్లీషువాడు తను ఏమన్నా మరిచిపోయాడో లేదో చూసుకుని మరీ వెడతాడు. స్కాటిష్‌వాడు ఎవరన్నా ఏమన్నా మరిచి పోయారో లేదో చూసుకుని వెడతాడు.'

● ● ●

స్కాచ్ వాడు, ఇంగ్లీషువాడు

ఆర్. సూర్యనారాయణ

బార్‌లో బీర్ తాగుతున్నార్ట. ఇంతలో ఒక దొంగ వచ్చి రివాల్వరు గురిపెట్టాడు. స్కాచ్‌వాడు గబుక్కున జేబులో వున్న డబ్బంతా తీసి ఇంగ్లీషు వాడి చేతిలో పెట్టి, 'ఇదుగో నోయ్. నీ దగ్గర మొన్న తీసుకున్న పదిపౌనులు. బాకీ చెల్లు' అన్నాడు.

● ● ●

'గ్లాస్గోలో మొన్న పెద్ద యాక్సిడెంట్ అయిందట.'

'అలాగా? ఏమైంది?'

'రెండు టాక్సీలు గుద్దుకున్నాయట. ఇరవైమంది స్కాచ్‌వాళ్ళు గాయపడ్డారు.

● ● ●

ఒక కుర్రాడు ఒక స్కాచ్‌వాణ్ణి అపుచేసి 'మీ పర్సు పోయిందా?' అని అడిగాడు.

స్కాచ్‌వాడు 'అవును పోయింది' అని జేబులు వెదుక్కుని 'నీకు దొరికిందా?' అన్నాడు.

'ఉహూ. ఊరికే అడిగాను. ఎంత మంది పర్సులు పోయాయో చూద్దామని. ఇవాళ మీతో కలిపి పదహారుగురికి పోయాయి.'

● ● ●

ఒక్క స్కాచ్‌వాడు షాపులోకి వెళ్ళి చేతిసంచి కొన్నాడు. షాపువాడు 'పేపర్లో కట్టి ఇవ్వనా?' అని అడిగాడు.

'వద్దు. సంచీలో కాయితం, దారం పడేసివ్వు.'

● ● ●

ఇంగ్లీషు స్నేహితుడితో స్కాటిష్‌వాడు:

'రేపాదివారం సాయంత్రం ఏంచేస్తున్నావోయ్.'

'ఏంలేదు.'

'సోమవారం.'

'ఉహూ. ఖాళీయే.'

'మంగళవారంనాడు?'

'ఇంకో స్నేహితుడు భోజనానికి పిలిచాడు.'

'అరెరె. మంగళవారం నిన్ను భోజనానికి పిలుద్దామనుకున్నానోయ్.'

● ● ●

ఒక స్కాటిష్‌వాడు తెల్లారి లేచి చూసేప్పటికి పెళ్ళాంకాస్తా గుండెఆగి చనిపోయివుంది. హడావిడిగా వంటమనిషిని పిలిచి 'ఒక కోడిగుడ్డుచాలు రెండోది వేయించకు' అని కేకేశాడు.

● ● ●

ఒక స్కాట్స్‌మన్ సినిమా కెళ్ళాడు. టికెట్ తీసుకున్నాక, కౌంటర్‌లో గుమాస్తా యిచ్చిన చిల్లర మళ్ళీ మళ్ళీ తిరిగ్గా లెక్క పెట్టుకుంటున్నాడు. వెనక పెద్ద క్యూ వుంది. గుమాస్తా చిరాగ్గా 'ఏమిటయ్యా, అన్నిసార్లు లెక్కెడతావ్? చిల్లర సరిగ్గా లేదా?' అన్నాడు.

'సరిగ్గానే వున్నట్టుంది. అందుకే లెక్కెడుతున్నా' అన్నాడు స్కాట్స్‌మన్.

● ● ●

ఐరిష్ జోకు

ఒకడు: 'అదేమిటోయ్, అవేం మేజోళ్ళు ఒకటి ఎర్రది, ఇంకోటి పచ్చది తొడుక్కున్నావేం?'

ఇంకోడు: 'అదేనోయ్, చిత్రంగా వుంది. ఇంటిదగ్గరా సరిగ్గా ఇల్లాంటి జతే ఇంకోటుంది.'

● ● ●

స్వీడిష్ జోకు

ఒక స్వీడిష్ పల్లెటూరివాడు పట్నం సంతలో గుర్రాన్ని బేరం చేస్తున్నాడు. బేరగాడు 'ఈ గుర్రం చాలా మంచిది. పదిమైళ్ళు ఏకటాకిన ఆగకుండా పరిగెత్తుతుంది.' అన్నాడు.

వద్దులే బాబూ. మా వూరిక్కడికి ఎనిమిదిమైళ్ళు. ఇక్కడి కొచ్చినప్పుడల్లా రెండేసి మైళ్ళు వెనక్కినడుచుకుంటూ రావాలి.'

● ● ●

ఇంగ్లీషు జోకులు

అయితే జోకుల్లో వన్‌వేట్రాఫిక్ లేదు. ఇంగ్లీషువాళ్ళమీద కూడా జోకులున్నాయి. ముఖ్యంగా అమెరికన్లు కల్పించినవి:

ఒక అమెరికన్: 'ఇంగ్లీషువాణ్ణి ముసలితనంలోకూడా కులాసాగా నవ్వుతూ వుండేట్టు చెయ్యాలంటే ఏంచెయ్యాలి?'

రెండో అమెరికన్: 'బాగా చిన్నప్పుడే జోకులు చెప్పాలి.'

అమెరికన్: 'ఒకడెవడో ఈజిప్టు వెడితే ఒక మ్యూజియంలో క్లియొపాత్రా చిన్నప్పటిదని ఒక పుర్రె, పెద్దప్పటిదని ఇంకో పుర్రె చూపించారట; ఈ జోకు తెలుసా?'

ఇంగ్లీషువాడు: 'తెలియదు చెప్పు.'

● ● ●

టెక్సాస్ జోకు

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం మీద జోకులన్నీ సైజుకి సంబంధించినవి. టెక్సాస్‌లో ఏది చూసినా పెద్ద సైజులో వుంటాయని మిగతా రాష్ట్రాలవారు జోక్ చేస్తూ వుంటారు. మనుషులు భారీగా వుంటారు; ఇళ్ళు పెద్దవి; పచ్చిక బీళ్ళు, నూనె గనులు పెద్దవి; డబ్బు మిలియనమీద సంపాయిస్తుంటారు. వీటిమీదే టెక్సాస్ జోకులన్నీ బయలుదేరాయి.

అలబామాలో ఒకడు పళ్ళ అంగడికివెళ్ళి డజను ద్రాక్షపళ్ళు ఇమ్మని అడిగాడు. అంగడివాడు తొమ్మిది పళ్ళు సంచీలో వేశాడు. 'నేను అడిగింది డజను పళ్ళు' అన్నాడు ఆసామీ.

అంగడివాడు 'నేను సరిగ్గానే వేశా. మాకు ఫ్లారిడా నుంచి, కాలిఫోర్నియా నుంచి రావలసిన పళ్ళు ఈసారింకా రాలేదు. ఇవి టెక్సాస్ పళ్ళు. టెక్సాస్‌లో డజనుకు తొమ్మిదే సరిపోతాయి' అని జవాబిచ్చాట్ట.

దక్షిణ అమెరికన్ జోకు

ఒక ఇంగ్లీషు జర్నలిస్టు దక్షిణ అమెరికాలో పర్యటిస్తూ ఒక చిన్న దేశానికి వెళ్ళాడు. అతను వెళ్ళిన రోజునే అక్కడ తిరుగుబాటు జరిగింది. జర్నలిస్టు ఒకణ్ణి పిలిచి "మీ దేశంలో చీటికిమాటికి తిరుగుబాట్లు జరుగుతాయేం?" అని అడిగాడు.

"ఏం లేదు. మాలో ప్రెసిడెంట్లు కావలసినవాళ్ళు ఇంకా చాలామంది న్నారు" అని సమాధానం వచ్చింది.

పోలిష్ జోకు

ఒక పోలిష్‌వాడి ఇల్లు పోలెండు. రష్యాలమధ్య సరిగ్గా సరిహద్దుమీద వుందిట. అది రష్యాలో వుందని రష్యావాళ్ళు, పోలెండులో వుందని పోలెండువాళ్ళు వాదించుకున్నారు. చివరికి ప్రపంచ న్యాయస్థానంవాళ్ళు అది పోలెండులో దేనని తీర్పు యిచ్చారు. గృహయజమాని చాలా సంతోషపడ్డాడు. ఎందుకంతసంతోషమని ఒకరడగ్గా 'రష్యాలో శీతాకాలాలు దుర్భరం. రష్యన్లు తప్ప ఇంకెవరూ ఆ చలికి తట్టుకోలేరు' అని సమాధానమిచ్చాడు.

□□□

కొత్త పువ్వు

సేల్సుమన్ ఒక్కొక్క రకంలో పదేసి చీరలు ముందు పడేస్తున్నాడు. అసలు అన్ని చీరలు చూస్తూంటే కళ్ళు జిగేల్‌మంటున్నాయి. ఏ చీర ఏరుకోవాలో అర్థం కావడంలేదు. ఒకదాని రంగు నచ్చితే మరొకదాని బార్డరు నచ్చదు. రెండూ నచ్చితే పమిటకొంగు నచ్చదు. ఏది నిర్ణయించుకోవాలో తెలియక తికమకపడి అన్నీ తిరగేస్తూంది యామిని.

"ఊ! త్వరగా నిర్ణయించుకో" అలస్యాన్ని భరించలేక అన్నాడు శైలేంద్ర. "ఏం చెయ్యను. ఒకటి నచ్చితే మరొకటి నచ్చదు." తిరిగి అన్నీ తిరగేస్తూ అంది యామిని.

ఇంతలో ఒక బోయ్ కొన్ని కొత్తరకం చీరలు ఎదుట పడేశాడు. ఆ చీరలలో పైనున్న చీర యామినిని ఎంతో ఆకర్షించింది. వెంటనే అది చూపి "ఆ చీర ప్యాక్ చేయండి" అంది.

"అదా! కొండను త్రవ్వి ఎలకను తీసినట్లు!"

"ఏం దానికేమి? చక్కని రంగు అందమైన బార్డరు!"

"వద్దు నాకేం నచ్చలేదు."

యామిని అతని వంక చిత్రంగా చూచి "నాకు నచ్చింది." అంది.

"నాకు నచ్చలేదని చెబుతున్నాను" కాస్త గట్టిగా అన్నాడు.

"కానీ కట్టుకునేదిమీరుకాదుగా" మరింత పట్టుదలగా అంది. అప్పటికే కొట్టులో అంతా విచిత్రంగా ఇటువైపు చూస్తున్నారు. శైలేంద్ర అది గమనించి తలవంచుకుని నెమ్మదిగా "చూడు యామినీ! ప్రత్యేకంగా చూస్తూంటే నాకూ ఆ రంగుఇష్టమే! కానీ అదినువ్వు కట్టుకుంటే నాకు నచ్చదు" అన్నాడు.

యామిని ఏదో అపూర్వ విషయం విన్నదానిలా "వ్వాట్! నేను కట్టుకునే చీర మీకు నచ్చాలా?" అంది

ఆమె. పెదవుల చివర ఒక విధమైన వెక్కిరింతతో కూడిన చిరునవ్వు మెరిసింది. శైలేంద్ర నిర్ఘాంత పోయాడు ఆ సమాధానానికి. ఆమె చిరునవ్వుకి షాపులో అందరి పెదవులూ వంపులు తిరిగాయి అది గమనించిన శైలేంద్ర ఇక మాట్లాడితే ఆమె హద్దులు మీరుతుందని అనవసరంగా పరువు పోతుందని గుర్తించి తలవంపులుగా 'నీ యిష్టం' ముభావంగా అని గబగబా బిల్లు చెల్లించి బయటకు నడిచాడు. యామిని విజయగర్వంతో నవ్వుతూ 'ప్యాక్ చేయండి' అంది.

● ● ●

గడియారం 12 గంటలు కొట్టి ఆగిపోయింది. కిటికీలోంచి చల్లని గాలి వీస్తోంది. యామిని ప్రశాంతంగా నిద్రపోతోంది. కానీ, శైలేంద్రకు కన్ను మూతపడటల్లేదు. అతని మనస్సంతా చికాకుగా వుంది. పదే పదే సాయంత్రం సంఘటనే గుర్తుకు వస్తోంది. అతని మనస్సులో అనేకాలోచనలు తిరుగుతున్నాయి. యామినికి తనపట్ల యెందుకంత నిర్లక్ష్యం? ఏ వొక్కనాడు తన నర్థం చేసుకోడానికి, తన ముచ్చట తీర్చడానికి యెందుకు ప్రయత్నించదు? ప్రతి విషయాన్ని పట్టుదలగా, పెడసరంగా తీసుకుంటుందే? దీనివల్ల తనెంత నొచ్చుకుంటోందీ గ్రహించదా, లేక గమనించే కావాలనే నిర్లక్ష్యమా? ఆమె కొరకు తనెన్ని అలవాట్లు మార్చుకున్నాడు! కానీ ఏ చిన్న విషయంలోనూ యామిని తన్ను సంతోషపెట్టదే?

అతనికి పెళ్ళయిన క్రొత్తలో జరిగిన చిన్న సంఘటన గుర్తుకు వచ్చింది. యామినికీ, చాలా రకాల కూరగాయలకీ బద్ధవైరం, ఆ సంగతి చాలా రోజులదాకా తనకు తెలియదు. ఒకనాడు భోజన సమయంలో సరదాకు తన కంచంలోని కూరను కొద్దిగా యామిని పళ్ళెంలో వేశాడు. వెంటనే తింటున్నదల్లా కోపంగా తలెత్తి, తను వారించేలోగానే చేయి కడిగేసుకుని లేచిపోయింది. తన మనస్సు చివుక్కుమంది, ఎంత ఇష్టం లేకపోయినా కనీసం తన సంతోషం కోసమన్నా తిన వచ్చునే! లేదా మంచిగా నచ్చచెప్పవచ్చు -కాని అంత నిర్లక్ష్యంగా లేచి పోవడమా? ఒక్కసారిగా పురుష సహజమైన అహంకారం మేల్కొంది భర్తగా దండించబోయాడు కానీ ఎటువంటి పశ్చాత్తాపమూ, వినయం లేని యామినినిచూచి అతని మనస్సు వికలమై పోయింది. మారు మాట్లాడక యివతలికి వచ్చేశాడు. అలాగే ... తర్వాత మరికొన్ని సంఘటనలు. కాని ప్రతిసారి యామినే విజయాన్ని సాధించేది ఆమెని నొప్పించడం ఇష్టంలేక కొంత, ఒక విధమైన నిరాశ నిస్పృహలతో కొంత తాను తలవంచేవాడు. ఇది వరకు సంఘటనలు తామిద్దరిమధ్యా జరిగినవి, కానీ ఈనాడు అంత

షాపులో పదిమందిముందు తన అభిప్రాయాన్ని, మాటను అంత తేలికగా తీసుకుంటుందని తానెన్నడూ వూహించలేదు. జరిగిన సంఘటనకు శైలేంద్ర చాలా తీవ్రంగా గాయపడ్డాడు. ఒక్కసారి బాధగా నిట్టూర్చి ప్రక్కకు తిరిగి చూచాడు ఏమీ ఎరగనట్లే యామిని నిద్రపోతోంది. కిటికీలోనుండి వాలుగా పడే చంద్రకిరణాలు ఆమె పచ్చని ముఖాన్ని మరింత ప్రకాశవంతం చేస్తున్నాయి. గాలికి విశాల ఫాలంమీద నల్లటి కురులు నాట్యం చేస్తున్నాయి. మూసివున్న విశాలమైన కనురెప్పలు, నిద్రలో ఏదో సుఖ స్వప్నాన్ని కని నవ్వుకుంటున్న పలుచని పెదవులు, ఎక్కడి కక్కడ అమరినట్లున్న శరీరపు సొరు, ఆమె నిద్రిస్తున్న తీరు... ఎవరో మహాశిల్పి చెక్కిన శిల్పంలా వుంది. తదేకంగా ఆమె వంక చూస్తున్న శైలేంద్ర చేతులు ఆవేశంతో వణికాయి. మరుక్షణం బాధగా నిట్టూర్చుతూ 'దైహికంగా యింత సౌందర్యాన్ని ప్రసాదించిన భగవంతుడు—ఆమె మనస్సునంతా సౌజన్యంతో నింపకూడదూ' అనుకున్నాడు.

2

ఆ సంఘటన జరిగిన రెండు దినాలకు, తిరిగి యింటిలో ఎప్పటి ప్రశాంతత నెలకొన్న తర్వాత ఒకనాటి సాయంత్రం సినిమాకు పోదాం తయారు కమ్మన్నాడు శైలేంద్ర. అతను తయారై హాల్లో కూర్చున్న ఐదు నిమిషాలకు యామిని బయటికి వచ్చింది. తలెత్తి చూచాడు ఆనాడు కొన్న చీర, దానికి మాచ్ అయ్యే జాకెట్టు ధరించింది.

మానుతున్న గాయాన్ని రేపుతున్నట్లయింది ఒక్క క్షణం ఆమెను నిశ్శబ్దంగా చూచి దెబ్బతిన్న అభిమానంతో 'నేనురాను' అనిపత్రికలో ముఖం దాచుకున్నాడు. యామిని కోపంతో మండిపడుతూ 'ఏం ఎందుచేత? నేనీ చీరకట్టుకున్నాననేగా! ఆడవాళ్ళ కంటె ఆకాశంలో ఎగిరే పక్షినయం. దాన్ని ఎవరూ శాసించరు, అంది గబగబా. శైలేంద్ర తలెత్తి 'నేను నిన్ను శాసించటం లేదు నాకు తల నొప్పిగా వుంది. రావాలని లేదు' అన్నాడు.

'అవును వుండదు. మొదట బయలేర దీసింది మీరే. ఇప్పుడు వద్దనేదీ మీరే మీరు రావలిసిందే' అంది పట్టుగా. శైలేంద్ర మౌనంగా వూరుకున్నాడు పది నిమిషాలు తర్వాత దగ్గరకెళ్ళి అనునయిస్తున్నట్టు 'నా కిష్టంలేని పనిచేసి యెందుకునన్ను నొప్పిస్తావు? వెళ్ళి చీర మార్చుకురా వెళ్దాం' అన్నాడు. 'ఇప్పుడు వెళ్ళక పోతే పోయిందేమీ లేదు. కానీ నేను మార్చను.' అని ఒక్క క్షణం వూరుకొని 'మీకు కోపంవస్తే నేను చెప్పలేనుకానీ మీరా సిమెంట్

"జ్వాల"

ఆమె. పెదవుల చివర ఒక విధమైన వెక్కిరింతతో కూడిన చిరునవ్వు మెరిసింది. శైలేంద్ర నిర్ఘాంత పోయాడు ఆ సమాధానానికి. ఆమె చిరునవ్వుకి షాపులో అందరి పెదవులూ వంపులు తిరిగాయి అది గమనించిన శైలేంద్ర ఇక మాట్లాడితే ఆమె హద్దులు మీరుతుందని అనవసరంగా పరువు పోతుందని గుర్తించి తలవంపులుగా 'నీ యిష్టం' ముభావంగా అని గబగబా బిల్లు చెల్లించి బయటకు నడిచాడు. యామిని విజయగర్వంతో నవ్వుతూ 'ప్యాక్ చేయండి' అంది.

● ● ●

గడియారం 12 గంటలు కొట్టి ఆగిపోయింది. కిటికీలోంచి చల్లని గాలి వీస్తోంది. యామిని ప్రశాంతంగా నిద్రపోతోంది. కానీ, శైలేంద్రకు కన్ను మూతపడటల్లేదు. అతని మనస్సంతా చికాకుగా వుంది. పదే పదే సాయంత్రం సంఘటనే గుర్తుకు వస్తోంది. అతని మనస్సులో అనేకాలోచనలు తిరుగుతున్నాయి. యామినికి తనపట్ల యెందుకంత నిర్లక్ష్యం? ఏ వొక్కనాడు తన నర్థం చేసుకోడానికి, తన ముచ్చట తీర్చడానికి యెందుకు ప్రయత్నించదు? ప్రతి విషయాన్ని పట్టుదలగా, పెడసరంగా తీసుకుంటుందే? దీనివల్ల తనెంత నొచ్చుకుంటోంది గ్రహించదా, లేక గమనించే కావాలనే నిర్లక్ష్యమా? ఆమె కొరకు తనెన్ని అలవాట్లు మార్చుకున్నాడు! కానీ ఏ చిన్న విషయంలోనూ యామిని తన్ను సంతోషపెట్టదే?

అతనికి పెళ్ళయిన క్రొత్తలో జరిగిన చిన్న సంఘటన గుర్తుకు వచ్చింది. యామినికి, చాలా రకాల కూరగాయలకి బద్ధవైరం, ఆ సంగతి చాలా రోజులదాకా తనకు తెలియదు. ఒకనాడు భోజన సమయంలో సరదాకు తన కంచంలోని కూరను కొద్దిగా యామిని పళ్ళెంలో వేశాడు. వెంటనే తింటున్నదల్లా కోపంగా తలెత్తి, తను వారించేలోగానే చేయి కడిగేసుకుని లేచిపోయింది. తన మనస్సు చివుక్కుమంది, ఎంత ఇష్టం లేకపోయినా కనీసం తన సంతోషం కోసమన్నా తిన వచ్చునే! లేదా మంచిగా నచ్చ చెప్పవచ్చు -కాని అంత నిర్లక్ష్యంగా లేచి పోవడమా? ఒక్క సారిగా పురుష సహజమైన అహంకారం మేల్కొంది భర్తగా దండించ బోయాడు కానీ ఎటువంటి పశ్చాత్తాపమూ, వినయం లేని యామినినిచూచి అతని మనస్సు వికలమై పోయింది. మారు మాట్లాడక యివతలికి వచ్చేశాడు. అలాగే ... తర్వాత మరి కొన్ని సంఘటనలు. కాని ప్రతిసారి యామినే విజయాన్ని సాధించేది ఆమెని నొప్పించడం ఇష్టంలేక కొంత, ఒక విధమైన నిరాశ నిస్పృహలతో కొంత తాను తలవంచేవాడు. ఇది వరకు సంఘటనలు తామిద్దరిమధ్యా జరిగినవి, కానీ ఈనాడు అంత షాపులో పదిమందిముందు తన అభిప్రాయాన్ని, మాటను అంత తేలికగా తీసుకుంటుందని తానెన్నడూ వూహించలేదు. జరిగిన సంఘటనకు శైలేంద్ర చాలా తీవ్రంగా గాయపడ్డాడు. ఒక్కసారి బాధగా నిట్టూర్చి ప్రక్కకు తిరిగి చూచాడు ఏమీ ఎరగనట్లే యామిని నిద్రపోతోంది. కిటికీలోనుండి వాలుగా పడే చంద్రకిరణాలు ఆమె పచ్చని ముఖాన్ని మరింత ప్రకాశవంతం చేస్తున్నాయి. గాలికి విశాల ఫాలంమీద నల్లటి కురులు నాట్యం చేస్తున్నాయి. మూసివున్న విశాలమైన కనురెప్పలు, నిద్రలో ఏదో సుఖ స్వప్నాన్ని కని నవ్వుకుంటున్న పలుచని పెదవులు, ఎక్కడి కక్కడ అమరినట్లున్న శరీరపు సౌరు, ఆమె నిద్రిస్తున్న తీరు... ఎవరో మహాశిల్పి చెక్కిన శిల్పంలా వుంది. తదేకంగా ఆమె వంక చూస్తున్న శైలేంద్ర చేతులు ఆవేశంతో వణికాయి. మరుక్షణం బాధగా నిట్టూర్చుతూ 'దైహికంగా యింత సౌందర్యాన్ని ప్రసాదించిన భగవంతుడు—ఆమె మనస్సునంతా సౌజన్యంతో నింపకూడదూ' అనుకున్నాడు.

2

ఆ సంఘటన జరిగిన రెండు దినాలకు, తిరిగి యింటిలో ఎప్పటి ప్రశాంతత నెలకొన్న తర్వాత ఒకనాటి సాయంత్రం సినిమాకు పోదాం తయారు కమ్మన్నాడు శైలేంద్ర. అతను తయారై హాల్లో కూర్చున్న ఐదు నిమిషాలకు యామిని బయటికి వచ్చింది. తలెత్తి చూచాడు ఆనాడు కొన్న చీర, దానికి మాచ్ అయ్యే జాకెట్టు ధరించింది.

మానుతున్న గాయాన్ని రేవుతున్నట్లయింది ఒక్క క్షణం ఆమెను నిశ్శబ్దంగా చూచి దెబ్బతిన్న అభిమానంతో 'నేనురాను' అనిపత్రికలో ముఖం దాచుకున్నాడు. యామిని కోపంతో మండిపడుతూ 'ఏం ఎందుచేత? నేనీ చీరకట్టుకున్నాననేగా! ఆడవాళ్ళ కంటూ ఆకాశంలో ఎగిరే పక్షినయం. దాన్ని ఎవరూ శాసించరు, అంది గబగబా. శైలేంద్ర తలెత్తి 'నేను నిన్ను శాసించటం లేదు నాకు తల నొప్పిగా వుంది. రావాలని లేదు' అన్నాడు.

'అవును వుండదు. మొదట బయలేర దీసింది మీరే. ఇప్పుడు వద్దనేదీ మీరే మీరు రావలిసిందే' అంది పట్టుగా. శైలేంద్ర మౌనంగా వూరుకున్నాడు పది నిమిషాలు తర్వాత దగ్గరకెళ్ళి అనునయిస్తున్నట్టు 'నాకిష్టంలేని పనిచేసి యెందుకునన్ను నొప్పిస్తావు? వెళ్ళి చీర మార్చుకురా వెళ్దాం' అన్నాడు. 'ఇప్పుడు వెళ్ళకపోతే పోయిందేమీ లేదు. కానీ నేను మార్చను.' అని ఒక్క క్షణం వూరుకొని 'మీకు కోపంవస్తే నేను చెప్పలేనుకానీ మీరాసిమెంట్

"జ్వాల"

కలర్ పౌంట్ వేసుకుంటే ఘోరంగా వుంటారు. నా కిష్టం లేదంటే అది వేసుకోడం మానేస్తారా' అంది సూటిగా. శైలేంద్ర మ్రాన్పడి పోయాడు. యామినిలో యెంత అహం, పెంకితనంవున్నా ఈవిధంగా అంటుందనివూహించలేదు. మౌనంగా గదిలోకి వెళ్ళిపోయాడు.

● ● ●

తెల్లవారి శైలేంద్ర నిద్ర లేచేటప్పటికి యామిని పెట్టి సర్దుతోంది. ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా, మాట్లాడకుండా బాత్‌రూమ్ కేసి నడిచాడు.

అతనికి కాఫీ అందిస్తూ 'నేను మా వాళ్ళింటి కెళ్లుతున్నాను' అంది ఎటో చూస్తూ. శైలేంద్ర తలెత్తి నిశితంగా ఆమెను చూచాడు. 'అది నీ మారని నిర్ణయమా' అన్నాడు. 'అవును' అంది యామిని. 'అలాంటప్పుడు నా అనుమతి అనవసరం' అన్నాడు. యామిని ఒక్క క్షణం అట్లాగే నుంచుని లోపలకు వెళ్ళిపోయింది.

శైలేంద్ర బాధగా నుదురు నిమురుకున్నాడు. ఈ సంగ్రామానికి అంతం యెక్కడో అతనికి అర్థం కాలేదు. నిజానికి శైలేంద్రకు యామిని అంటే విపరీతమైన అనురాగం. ఆమె కొరకు తనకి అమిత యిష్టమైనవీ, ఆమె కెంత మాత్రం యిష్టంలేని అలవాట్లను మార్చుకున్నాడు సాధారణంగా ఎంతో లోతుకు వెళ్తేగాని ఆమెను నొప్పించడు. తర్వాత లేచి గదిలోకి వెళ్లాడు. యామిని యథాప్రకారం సర్దుతూంది. నిమ్మకగా వెళ్ళి ఆమె భుజంమీద చెయ్యివేసి 'చూడు యామినీ! చిన్న, చిన్న విషయాలవల్ల బ్రతుకులోని మాధుర్యాన్ని చెడగొట్టుకో కూడదు. చిన్న చిన్న పొరబాట్లు భార్య భర్త లిరువురిలోనూ సమానమే. సర్దుకునే ఓర్పుండటం యెంతైనా అవసరం. చదువుకున్న దానివి నీ కింతకన్న నే చెప్పగలిగే దేమీ లేదు.' బాధగా అని వెళ్ళిపోయాడు. స్నానానంతరం అతను తిరిగి వచ్చేటప్పటికి యామిని యథాప్రకారం సర్దుతూనే వుంది. శైలేంద్ర యేమీ మాట్లాడలేక బాధగా నిట్టూర్చి ఆఫీసు కెళ్ళి పోయాడు

ఆ సాయంత్రం 'అనివార్య కారణాల' వల్ల తాను స్వయంగా యామినిని రైలెక్కించలేక పోయాడు. ఆ సంఘటన యామినిలోని అభిమానాన్ని మరింత ప్రజ్వరిల్ల జేసింది. అనుకున్న ప్రకారం యామిని బయల్దేరి వెళ్ళి పోయింది!

3

యామిని వెళ్ళిపోయిన ఓ ఇరవై రోజుల తర్వాత ఒకరోజు వాకిట్లో బండి ఆగిన చప్పుడు విని 'స్టౌ' ముందు నుండి లేచివచ్చాడు శైలేంద్ర. బండి లోంచి దిగుతున్న కుముదనిచూచి సంతోషంతో 'రా, కుముదా! వుత్తరమన్నా వ్రాయలేదేం? అంతా కులాసా?' అంటూ దారి తీశాడు. ఇంట్లోకి వచ్చిన తర్వాత 'వెళ్ళికాళ్ళు కడుక్కురా కాఫీ త్రాగుదువుగాని' అని



ఆమెని పంపి స్టౌమీద గిన్నె దించి పాలు పెట్టాడు. బాత్‌రూం లోంచి తిరిగి వచ్చిన కుముద ఆశ్చర్యంగా 'ఆ దేమిటి అన్నయ్యా! వదినేది కనపడట్లేదే?' అంటూ తాను స్వయంగా వెళ్ళి కాఫీ కలపసాగింది.

శైలేంద్ర ముభావంగా "పుట్టింటికెళ్ళింది" అని నిస్సత్తువగా కుర్చీలో కూర్చున్నాడు. "అదేమిటి అన్నయ్యా అలా వున్నావు" అంటూ కాఫీ అందివ్వబోయింది. "నాకు వద్దమ్మా నాల్గు రోజుల్నుండి జ్వరం వస్తోంది. ఈ రోజు పథ్యం తీసుకుందామని ప్రయత్నిస్తున్నాను." ఆ మాటతో కుముద ముఖం ముడుచుకుపోయింది. "అలా వున్నపుడు వదిన్ని వెంటనే రమ్మని వైర్ యివ్వలేకపోయావా?" అంది. "ఆ! ఎందుకనవసరంగా కంగారు పెట్టటం?— నీ పరీక్ష లయ్యాయా" అని మాట మార్చేశాడు. కుముద సమాధానాలు చెబుతున్నా మనసులో నొచ్చుకుంది.

● ● ●

రెండు రోజుల తర్వాత ఆనాటి సాయంత్రం ఆఫీస్ నుంచి వచ్చి కాళ్ళు చేతులు కడుకుని టవల్‌తో తుడుచుకుంటూ వచ్చేటప్పటికి కుముద హాలులో వాజులో వాడిపోయిన పూలను తీసి కొత్తరకం కాగితం పూలు సర్దుతోంది.

"ఎక్కడకొన్నావు కుమూ! చాలా బాగున్నాయి" అన్నాడు.

"నేనే తయారు చేశానన్నయ్యా. బాగున్నాయా!" అంది సంతృప్తిగా. శైలేంద్ర ఆ మాటలు వినలేదు. అతని మనస్సెక్కడో వుంది. ఏదో ఆలోచనతో "వీటికీ, యామినికీ తేడా యేమిటి?" అనుకున్నాడు బాధగా. కాని అప్రయత్నంగా అతని వేదన బయటకు వచ్చింది. పూలుసరిగా సర్దుతున్న కుముద పిడుగుదెబ్బతిన్నదానిలా "ఏమిటన్నయ్యా ఆమాట?" అంది. శైలేంద్ర విరక్తిగా నవ్వి "భగవంతుడు మంచుబిందువులోని స్వచ్ఛతను, పువ్వులోని మకరందాన్ని, కోయిలపాటలోని తీయదనాన్ని కలిపి స్త్రీగా సృజించాడని విన్నాను. ఆ స్వచ్ఛతలో ఎదటివారి మలినాన్ని కడిగి వేస్తుందని ఆ తీయదనంతో గృహంలో తేనెవాగులు ప్రవహింపజేస్తుందని, ఆ మధురిమతో మనసారా ఆదరిస్తుందని చదివాను. కానీ కథలకీ, వాస్తవానికి చాలా దూరముంటుందిగా!" ఏమి మాట్లాడుతున్నాడో తెలియకుండానే అనేశాడు. కుముద బాధపడింది. అన్నయ్య వేదన తీరటమెట్లా? చివరకు "పొరబాటన్నయ్యా! వదిన్ని నీవు సరిగా అర్థం చేసుకోలేదేమో!" అంది.

"లేదు కుమూ! అనుక్షణం అర్థం చేసుకోవాలనే ఆరాట పడ్డాను. తన తప్పుల్ని మృదువుగా మందలించాను. నిండు హృదయంతో ఆరాధించాను. కానీ ఆ అహంకారం ముందు, నిర్లక్ష్యం ముందు అన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ఇక జీవితంలో ఆమె దగ్గరనుంచి నేనేం పొందగలనో, ఆమె కేమి యివ్వగలనో అర్థం చేసుకోలేక పోతున్నాను." అతని కంట్లో సన్నని నీటితెర కదలాడటం కుముద చూచింది. ఏమీ అనలేక దిగులుగా చూస్తూ వుండిపోయింది. క్షణం తర్వాత శైలేంద్ర తెప్పరిల్లి "ఆ టిఫిన్ తీసుకురా" అన్నాడు. కుముద భారంగా లోపలకు వెళ్ళింది.

4

ఆ రాత్రి పడుకుందన్న మాటే గాని కుముదకు నిద్రపట్టలేదు. అన్నయ్య దాంపత్య జీవితం విచ్ఛిన్నమైందా? అన్నయ్య సుఖ స్వప్నం కరిగిపోయిందా! దీనికి కారణం ఎవరు? కేవలం వదినేనా బాధ్యురాలు? లేక అన్నయ్యదా తప్పు? అన్నయ్య ఆదరాన్ని, అనురాగాన్ని వదిన యెందుకు గుర్తించటం లేదు? సాధారణంగా ఎక్కడో కానీ కనపడని సుగుణాలకు నిలయం అన్నయ్య! అటువంటి వ్యక్తి విశాల హృదయాన్ని ఎందుకు మన్నించదు? చీటికి, మాటికి యెందుకు నొప్పిస్తుంది? స్త్రీ తన జీవితంలో కోరుకునేది, కలలుకనేది భర్త ఆదరానురాగాలేకదా! అందరికీ సామాన్యంగా లభ్యంకాని ఈ అదృష్టాన్ని వదిన యెందుకు కాలదన్నుకుంటోంది. లేక అన్నయ్యనుండిమరేదయినా వాంఛిస్తోందా? కాంక్షించినా తీర్చలేనివాడు కాదే!

ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయిన కుముద లేచి తలుపుతీసి వరండాలో కొచ్చింది. వరండాలో నుండి శైలేంద్ర పడగ్గది కన్పిస్తోంది. ఏం చేస్తున్నాడో చూద్దామని కిటికీ వారగా నిలబడింది. గదిలో 'లైట్' లేదు. టేబిల్ పైనున్న యామిని ఫొటోపై వెన్నెల కిరణాలు జాలువారుతున్నాయి. ఆ ఫొటోముందు నలిగిన నాలుగు సన్న జాజులున్నాయి. శైలేంద్ర వాలుకుర్చీలో కూర్చుని ఆ ఫొటోవంక తదేకంగా చూస్తున్నాడు. అతని కన్నుల్లో బాధ స్పష్టమవుతూనే వుంది. కుముద గిలగిలా కొట్టుకుంది. అలికిడికి యిటువైపు తిరిగిన శైలేంద్రకు వరండాలో కుముద కన్పించింది ఒక్క క్షణం తెల్లబోయినా, వెంటనే బయటకువచ్చి "చీకట్లో ఒక్క దానవూ ఏం చేస్తున్నావు కుమునా!" అన్నాడు.

కుముద తడబడి "గాలిలేదన్నయ్యా, అందుకని" అబద్ధం! కాని అనాలోచితంగా అనేసింది. శైలేంద్ర వింతగా నవ్వి "ఒకరి జీవితాల గూర్చి ఒకరు ఆలోచించి చెయ్యగలిగేదేమీ లేదు కుమూ. మనస్సు పాడవటం తప్ప. ఎవరి బ్రతుకుల్ని వారే చక్కదిద్దుకోలేక నాశనం చేసుకుంటున్నపుడు ఒకరు చెయ్యగలిగిందేమీ లేదు. పోయి పడుకో" అన్నాడు బాధగా. కుముద కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఆపుకోలేక "లేదు. లేదు. వదిన్ని క్షమించన్నయ్యా. వదిన తన తప్పు తాను తప్పక తెలుసుకుంటుంది. నిన్ను సుఖ పెడుతుంది" అంది.

"శిలను యెంత కరిగించినా అమృతం బయటు పడదు. తీగలు లేని వీణను యెంత పలికించినా సరిగమలు పలుకవు కాగితం పువ్వు యెంత ప్రయత్నించినా పరిమళించదు. స్త్రీ సహజమైన లాలిత్యం

కరువైనపుడు ఒకరు కోరేది, వారు ఇవ్వదగ్గదీ ఏమీ వుండదు. అనవసరంగా మనస్సు పాడు చేసుకోకు. పోయి పడుకో!' అన్నాడు శైలేంద్ర.

కుముద బాధగా వెనక్కి తిరిగి వెళ్ళిపోతూ 'లాభంలేదు. అన్నయ్య మనస్సు విరిగిపోయింది' అనుకుంది.

పోతున్న కుముదను చూచి 'స్త్రీలోని క్షమా గుణానికీ, ఔదార్యానికి ప్రతినిధియైన ఈమె కుమల్లే నేనందర్నీ యెందుకు సృజించవు భగవాన్!' అనుకున్నాడు శైలేంద్ర.

5

గుమ్మంలో అడుగుబెట్టిన ఆడబిడ్డను చూచి అన్నయ్య యెంత ఆశ్చర్యపడ్డాడో వదినగారూ అంతే. కానీ యామినికి కుముదరాక చాలా ఆనందాన్ని కలిగించింది. అత్తవారింట్లో శైలేంద్ర తరువాత చనువున్నది కుముద దగ్గరే. ఆదరంగా 'రా కుముదా' అని ఆప్యాయంగా ఆహ్వానించింది. అన్నయ్యలోని మార్పు వదినలోనూ కన్పిస్తుందని ఆశించిన కుముద నిరుత్సాహపడ్డది.

ఆ రాత్రి భోజనానంతరం వదినా మరదళ్ళు చల్లగాలికికూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఏమిటో యాంత్రికంగాసాగిపోతున్న రోజుల్లో కుముదరాక ఎంతో రిలీఫ్ ఇచ్చింది యామినికి. ఉత్సాహంగా ఎన్నో కబుర్లు చెప్పుకు పోతోంది. కుముద వదిన ప్రవర్తనకి ఆశ్చర్యపోతోంది. మానసికంగా బాధపడుతోంది.

తాను అన్నయ్య దగ్గర నుండి వచ్చానని చెప్పినా కూడా ఒక్క మాట భర్తగూర్చి కనీసం ఆరోగ్యం గూర్చి అడక్కపోవడం తన కేమన్నా కబురు చెప్పాడా అని కుతూహలం చూపక పోవడం కుముదకు చాలా విచారాన్ని కలిగించింది వదిన వాక్ప్రవాహానికి ఆనకట్ట వేస్తూ 'ఆ! నేను వెళ్ళేటప్పటికి అన్నయ్య నాల్గు లంఘనాలు. ఆ రోజే నార్మల్‌కి వచ్చిందట. పాపం తనే చెయ్యి కాల్చుకుంటున్నాడు' అంది, ఆమె దృష్టిని ఆ వైపు కేంద్రీకరింప చేయాలని. ఆ వార్త యామినిమీద ఎటువంటి ప్రభావాన్ని కలిగించలేకపోయింది. కానీ 'తానే చెయ్యి కాల్చుకుంటున్నా'డన్నపుడు మాత్రం ఒక్క క్షణం గిలగిల లాడింది మనస్సు. కాని సర్దుకుని 'అలాగా! సరేగాని ఆ మధ్య పత్రికలో పడ్డ 'స్వర్గసీమ' సీరియల్ చదివావా! పాత్ర పోషణ బాగుంది కదూ' కుముద హృదయంపై బలమైన సమ్మెట దెబ్బ తగిలినట్లయింది. ఆ తర్వాత ఆమెకు మాట్లాడబుద్ధి వేయలేదు. యామిని మాటలు ఒక్కటి కూడా చెవి కెక్కటల్లేదు. కొంతసేపు గడిచిం తర్వాత 'ఇక పడుకో కుమూ. వస్తాను' అంది యామిని.

కుముద భారంగా లోపలకు నడిచింది. వెన్నెలలో సన్న జాజులు పచ్చటి ఆకులమధ్య మెరుస్తున్నాయి. కిటికీలోంచి గాలి వాటి సువాసనలు మోసుకొస్తూంది. ప్రక్కమీద వాలిపోయిన ఒక్క క్షణం తర్వాత 'ఈ సన్నజాజులకన్న సున్నితమైన అన్నయ్య మనస్సు నెందుకు నొప్పిస్తావు వదినా!' అంటూ బరువుగా కళ్ళు వాల్చింది.

వారంరోజులు గడిచాయి. ఈ వారం రోజుల్లోనూ ఎన్ని సంభాషణలు దొర్లినా తాను చెప్ప దలచుకున్నది చెప్పలేక పోయిందికుముద. ఏమని చెబుతుంది? తానా అవివాహిత. భర్తని సేవించమని, ప్రేమించమని అతని మనస్సు నొప్పించకని చెప్పటమా? అది సబబుగా వుంటుందా, వదిన నొచ్చుకుంటుందేమో లేక కోపబుచ్చుకుని తన్ను చిన్నబుచ్చుతుందేమో? అసలు తానెందుకు వచ్చింది ఇక్కడికి? అన్నయ్య ఆవేదనను చూడలేక, ఏదో చేయాలని వెర్రి తపనతో ఆవేగంతో వచ్చింది. కానీ అది అంత సులభమా? ఎన్నో సార్లు ఏమిటో చెప్పాలని ప్రయత్నించి చెప్పలేక పోయింది.

కుముద రోజులు భారంగా గడుస్తున్నాయి. కుముద మానసిక వేదనకి తోడు యామిని ఉత్సాహం, భర్తని గూర్చి ఎటువంటి ఆలోచన పట్టించుకోక పోవడం మరింత బాధిస్తున్నాయి. ఏమైనా తానిక వుండకూడ దనుకుంది. అయినా తన సెలవులు కూడా అయిపోవచ్చాయి. మర రెండు రోజుల తర్వాత ప్రయాణం కట్టింది. వెళ్ళే రోజున కూడా ఎదో చెప్పాలని మనసులో ఏదో ఆరాటం. ఆడబిడ్డను రైలెక్కించటానికి స్టేషన్‌కి వచ్చింది యామిని. రైలు బయల్దేరుతున్న వేళలో ఏం చెప్పాలో అర్థంకాక, తన ఆవేశాన్ని అణచుకోలేక వదినగారిచెయ్యి మృదువుగా నొక్కుతూ 'అన్నయ్య దేముడిలాంటివాడు. అతని మనస్సు నొప్పించకు వదినా' అంటూ బావురుమంది... యామిని తెల్లబోయి తలెత్తింది. కుముద కళ్ళనిండా నీళ్ళున్నాయి!

6

పదిహేను రోజులు గడిచాయి దీపావళి దగ్గరకు వచ్చింది. ఆ పండు


గకు యిద్దరల్లుళ్ళనూ ఆహ్వానించా లనుకున్నాడు యామిని తండ్రి. ఆయన రెండవ అల్లుడు సుందర్ దక్షిణాదిన ఇంజనీర్.

ఇందిర పెళ్ళయి నాల్గు మాసా లయిందేమో! పెళ్ళయిన పది రోజులకే భర్తతో వెళ్ళిపోయింది. తిరిగి యింతవరకు పుట్టింటికి రాలేదు. చెల్లెలు వస్తోందన్న ఆనందంతో బాటు అది యింతకాలం పుట్టింటికి రాకుండా ఎలా వుందా అన్న ఆశ్చర్యం కూడా తలెత్తింది. ఆ ప్రశ్నే తల్లిని వేసింది

'ఏమోనమ్మా! ఎపుడు వ్రాసినా నే వస్తే వారికి యిబ్బంది, తిండీ అదీ కుదరదు, రాననే సమాధానం. అయినా పెళ్ళయ్యే దాకనే కానీ కట్టుమని పది రోజులుండలేరే ఆడపిల్లలు' అంది. యామినికి నవ్వు వచ్చింది. తను పెళ్ళయిన సంవత్సరంలో ఆరు మాసాలు ఇక్కడే గడిపింది. ఇప్పటికీ రెండునెల్లకోసారి గాలి యిటు మళ్లుతూనే వుంటుంది. చిన్నగా నవ్వుకుంది. మామగారు వ్రాసిన జాబుకు మర్యాదకి భంగం లేకుండా 'తనకు సెలవు లేదనీ, వీలుంటే వస్తాననీ, యేమీ అనకోవద్దని' వ్రాశాడు శైలేంద్ర. తండ్రి యిచ్చిన వుత్తరం చూచి యామిని భగ్గుమంది. 'సెలవు లేక కాదు! పట్టుదల. మగవాడిననే ధీమా. హు! నేనూ చూస్తాను. ఎంత కాలం కొనసాగిస్తారో' అనుకుంది తనలో.

పండుగ రెండురోజు లుందనగా సుందరం, ఇందిర దిగారు. పరుగున వీధిలోకి వెళ్ళిన యామిని చెల్లెల్ని చూచి నివ్వెరబోయింది. ముదురు ఆకుపచ్చరంగు చీరె, తల నిండా పువ్వులు, ముక్కుకి ముక్కుపుడక పదహారణాల పల్లెపడుచులా దిగింది. 'అదేమిటక్కా! అలా నిలబడిపోయావు' అంటూ ఇందిరే ముందు పలుకరించింది. 'ఓహో! వదినగారు ముందే వచ్చారే! అన్నగారేరీ!' అంటూ సుందరం నవ్వుతూ లోపలికి వచ్చాడు. అతడు చాలా సరదా పురుషుడు. ఎప్పుడూ చిలిపి నవ్వులు నవ్వుతూ చలాకీగా మాట్లాడుతుంటాడు. శైలేంద్రలో కన్పించే గాంభీర్యం, నిదానం యితనిలో మచ్చుకైనా కనిపించవు. యామిని సమాధానం చెప్పటంలో తడబడింది. ఆమెలో నివ్వెరపాటు తగ్గలేదింకా. ఇందిర యామినికంటె ఒక్క ఛాయ తక్కువ. యామినిలోని ఆకర్షణ, అందం ఇందిరలో లేవనే చెప్పాలి. కానీ చిరునవ్వు ఆమె పెదవుల నెప్పుడూ వీడదు.

ఆ మధ్యాహ్నం అక్కా చెల్లెళ్ళిద్దరూ తీరికగా కూర్చున్నపుడు 'నీవు చాలా మారిపోయావిందిరా! ఎప్పుడైనా యింత ముదురు రంగులు కట్టేదానివా! ముక్కుకా పుడకేమిటి అమ్మమ్మలా!' అంది యామిని చిరుకోపంతో. ఇందిర ఫక్కుమని నవ్వింది. 'అవునక్కా! ఒకొకపుడు నన్ను చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. కానీ ఏం చెయ్యమంటావు చెప్పు. ఆయన



కదేమో ఆ ముదురురంగులే యిష్టం. నాకు నచ్చవండీ అన్నా 'నా కంటికి నచ్చినప్పుడు యితరుల ప్రమేయ మెందుకు' అంటారు. ఆయనకిష్టం లేని పనిచేసి ఆయన్ని నొప్పించట మెందుకు చెప్పు! అందుకే అలవాటు పడిపోయాను. ఇక ముక్కు పుడకంటావా. అదీ ఆయన అభిరుచే! అది పెట్టుకుంటే బృందావనిలో రాధలాగుంటానట. ఆయన కంత ఆనందం చేకూర్చే పని యెందుకు మానేయాలి. వాళ్ళ సంతోషంమనకు

మాత్రం ఆనందదాయకంకాదా' అని తలెత్తి అక్క ముఖంలోకి చూచింది. యామిని కళ్ళల్లో జీవంలేదు. తన చెల్లెలేనా యిలా మాట్లాడుతోంది. బి.ఎ. క్లాసులో పాస్ అయిన ఇందిర ఒక పురుషుడి భావాలకు, కోరికలకు 'గంగిరెద్దు'లా తలాడిస్తోంది. యామినిలో ఒక భావం ఛీత్కారం చేసింది కొన్ని క్షణాల తర్వాత 'పూ, నీ కార్యక్రమమేమిటి? ఎలా పొద్దు పోతుంది. ఏదైనా క్లబ్‌లో గాని చేరావా!' అంది. 'పనిలేనప్పుడే కాలక్షేపంకూడా వుండదు. నిజానికి నాకు చాలా చక్కగా గడుస్తోంది.

'ఈ స్వల్పమయిన జీవితకాలం వృధాగా పోనివ్వకు. చేయదలచుకొన్న సత్కార్యం యిప్పుడే చేసేయి' మన్నాడో కవి. కల్పించుకోవాలిగాని యెన్నిపనుల్లూ, ఎన్ని అభిరుచులుంటాయో చెప్పక్కా!

మధ్యాహ్నం పూట కొద్దిసేపు మనోవికాసానికి లైబ్రరీ బుక్స్ చదువుతా! ఇక క్లబ్ అంటావా నాకటువంటి వాటిపట్ల అంత శ్రద్ధలేదు. తీరా వెళ్ళితే జరిగేవి 'ఈ చీర యెంతకొన్నారు? ఆ ముడి యెల్లా చుట్టారు' యివేగా కబురు. ఇటువంటి పోసుకోలు కబుర్లంటే నాకసహ్యం. సాయంత్రం అలిసిపోయి ఆయన ఇంటికి వచ్చేవేళకి ఆప్యాయంగా గుక్కెడు కాఫీ అయినా యివ్వకుండా ఏం బావుకుందామని అక్కడకు పోవడం?' యామినికి ఇందిర ఒక్కొక్క మాట ఒక్కొక్క వింత విషయంగా వుంది. ఈమె తన చెల్లెలు ఇందిరేనా? ఆమె స్వయంగా యిలా మారిందా? లేక అతను మార్చాడా? ఏ మహా మంత్రశక్తిచేత అతను ఇందిర హృదయంలో మరే విషయానికి ప్రాధాన్యం లేకుండా చేసి తనవైపు ఆకట్టుకో గలిగాడు? యామిని ఆలోచనలు సాగుతూనే వున్నాయి. ఇంతలో సుందరం గదిలోంచి చిన్న దగ్గు వినిపించింది. అది విన్పించిన నిమిషం తర్వాత ఇందిర 'ఇపుడే వస్తా నక్కా' అంటూ వెళ్ళింది. ఆ వెళ్ళడం వెళ్ళడం మళ్ళీ రాలేదు. గదిలో నుండి మాటలు, నవ్వులూ విన్పిస్తున్నాయి. చూచి చూచి విసుగెత్తి యామిని క్రిందకు వెళ్ళింది.

ఆ తరువాత రెండురోజులూ కూడ ఇందిర యామినితో ఎక్కువసేపు గడపలేక పోయింది. ఎప్పుడూ భర్తతోనే ముచ్చటలాడ్తూ కూర్చునేది. అబ్బ. అన్ని మాటలేముంటాయో? యామినికి విసుగూ, కోపం వచ్చేవి. తెల్లవారి లేచిన దగ్గరనుండి అతని వెన్నంటి అతని అవసరాలన్నీ తీరిస్తే కాని యివతలకి వచ్చేదిగాదు. యామిని కివన్నీ చిత్రంగానూ, కొంత పరిహాసంగానూ, మరికొంత ఏదో తెలియని బాధగానూ తోచాయి. ఆమెకి చాలాకాలానికి కల్సుకున్న చెల్లెలుతో ఏవో విషయాలు మాట్లాడాలనే, సరదాగా గడపాలని కోర్కె. కాని ఇందిరకి ఆ నిన్నాళ్ళకి పుట్టింటికి వచ్చానన్న

ధ్యాసేలేదు. ఎంతసేపు అతనిసేవా - అతనితో ముచ్చట్లు! యామినికి తమ పెళ్ళి క్రొత్తలో జరిగిన సంఘటన గుర్తుకువచ్చింది. అప్పటికి వివాహమై నెలరోజులు దాటిందేమో! ఏదో శెలవులకి శైలేంద్ర వచ్చాడు. సాధారణంగా ఏవో కబుర్లు చెబుతూ గది దాటనిచ్చేవాడు కాదు. తనకు విసుగనిపించినా మర్యాదకు కూర్చునేది. ఆ రోజు మధ్యాహ్నం ఎవరో స్నేహితురాలొచ్చిందని తెలిసి గంపెడు సంతోషంతో ఏదో బందిఖానా వదలినట్లు భావిస్తూ లేచి వెళ్ళింది కాని పట్టుమని పది నిమిషాలైనా గడవకముందే ఇందిర వచ్చి 'బావ పిలుస్తున్నా' డంది. స్నేహితురాలు కొంటెనవ్వుతో 'నే వెళ్తాలే యామినీ. పాపం మీ శ్రీవారికి బాధగా వున్నట్లుంది?' అంటూ లేచింది. తనకి చాలా కోపం, అసహ్యం కలిగాయి. 'అక్కర్లేదు. ఇపుడే వస్తాను కూర్చో. రాక రాక వచ్చావు' అని పైకి వెళ్ళి కొద్దిగా కోపంతో 'ఏమిటిది ఎవరో వచ్చారని తెలిసి కూడా' అంది. 'మాట్లాడావుగా. ఇక చాల్లే లేక పోతే ఇందిర మాట్లాడుతుందిలే' 'ఆమె నా కొరకు వచ్చింది.' 'మరి నేనెవరికోస మొచ్చా ననుకుంటున్నావు?' కొంటెగా నవ్వుతూ ప్రశ్నించాడు. 'మీ రెవరికోస మొచ్చినా మీతో మాట్లాడేందుకు చాలామంది వున్నారు. కాసేపు ఇందిరతోనో, అన్నయ్యతోనో మాట్లాడుతూ వుండండి' అంది విసవిసా నడిచిపోతూ. ఆ తర్వాత అతని ముఖం కొంత కళావిహీనం కావటం గమనించి కూడా తాను కలుగచేసుకోలేదు. ఆ సంఘటనొక్కసారి కళ్ళముందు మెదిలింది. ఏమిటో ఆలోచనలు ముసురుకొనే వేళ ఇందిర వచ్చి 'పదక్కా! ముగ్గురం కల్సి కాసేపు పేకాడదాం' అంది. కొండంత ఆనందంగా లేచిన యామినికి కాస్సేపు ఆడిన తర్వాత వాళ్ళిద్దరి మధ్య ఒంటరిగా తానేదో వెలితిగా తోచింది. 'మీరు ఆడుకోండి. నిద్ర వస్తోంది నాకు' అని లేచి వెళ్ళిపోయింది.

ఆ రాత్రిసుందరం సినిమాప్రోగ్రాం వేశాడు. యామిని సంతోషంతో బయల్దేరింది. ముగ్గురూవుత్సాహంగా

● ఒక పెద్దమనిషి దాదాపు తనంత పొడుగున్న గోడ గడియారాన్ని రిపేరు చేయించడానికి షాపుకు తీసుకెడుతూ బజారులో ఎదురుగా వస్తున్న ఇంకో పెద్దమనిషికి ఢీ కొట్టాడు. రెండో ఆయన కిందపడిలేచి కోపంగా 'అంత పెద్ద గడియారం పట్టుకుని తిరక్కపోతే శుభ్రంగా రిస్టువాచీ పెట్టుకో గూడదుటయ్యా!' అన్నాడు.

బయల్దేరారు. సినిమా చూస్తున్నంతసేపూ ఇందిర, సుందరంల మాటలకు మితంలేదు క్షణానికోమాటు నవ్వుకోడం, వెంటనే గుసగుసలు. అసలు తనున్న సంగతి మరిచిపోయినట్లుంది. ఏదో ఆనందం వెతుక్కుంటూ వచ్చిన యామినికి అదిమరింత దూరమైంది. తాను మర్చిపోవాలనుకున్నదేదో తన హృదయాన్ని తట్టి లేపుతోంది. జీవితంలో మొట్టమొదటిసారిగా యామిని నిస్పృహ, వేదన, ఒంటరితనం అనుభవించింది.

7

ఇందిర, సుందరంల చిరునవ్వుల మతాబాల వెలుగుతో, యామిని హృదయాంతరంలో భావసంఘర్షణపు టపాకాయ చిటపటతో దీపావళి గడిచి పోయింది. పండుగెళ్ళిన మరునాడు భర్త వెంట తానూ బయల్దేరింది ఇందిర. యామినికది మరింత ఆశ్చర్యజనకమూ, బాధాకరమూ అయింది. "ఆదేమిటి. రాక రాక వచ్చావు. ఒక్క పదిరోజులుండిపో" అన్నది తల్లి.

"నీకు తెలియదమ్మా. నేను లేకపోతే చాలా ఇబ్బంది పడ్తారు ఆరోగ్యం పాడవుతుంది. నన్ను వెళ్ళనీ" అంది ఇందిర. తల్లి మరి మాట్లాడలేదు! యామిని ముభావంగా వూరుకుంది. కానీ మనస్సులో ఒకసారి "అన్నయ్య జ్వరం పడ్డాడు. తానే చెయ్యి కాల్చుకుంటున్నాడు" అన్న కుముద మాటలు మెదిలాయి. మనస్సుని ఎవరో పట్టి నలిపినట్లయింది. ఇందిర సూట్‌కేస్ సర్దుతూ "ఆదేమిటక్కా అలా వున్నావు. ఈసారి సంక్రాంతికి వస్తాగా. నీవూ తప్పక రా. కానీ ఈసారి బావని బయల్దేరతీయాలి" అంది. యామిని ఒక్క క్షణం ఆగి "మనం కల్సుకుని చాలా కాలమయింది. అమ్మ బ్రతిమాలుతోంది కూడా. ఒక్క నాల్గురోజులుండ కూడదూ" అంది. ఇందిర చిన్నగా నవ్వుతూ "నీకు తెలియదక్కా. ఆయనకి దగ్గర కూర్చుని పసిపిల్లాడికి తినిపించినట్లు తినిపించాలి. ఆ ఒక్క విషయమే కాదు చివరికి బట్టలు కూడా ఇవి వేసుకోండి అని తీసిస్తేగాని జరుగదు. అయినా నీకు తెలియనిదేముంది కనుక. అసలు సంగతి ఆయన నన్ను విడిచి ఒక్క క్షణం కూడా వుండలేరు." అంది చివరి మాటలకు కొద్దిగా సిగ్గుపడుతూ. అంతటితో ఆగక "నీ ప్రయాణమెప్పుడు!" అంది. యామిని కఠినంగా "నే నిప్పుడప్పుడే వెళ్ళదల్చుకోలేదు. అయినా అతనికి నువ్వింత బానిస వవుతావనుకోలేదు." అంది అక్కడినుండి లేస్తూ. ఇందిర అక్క మాటలకు నిర్ఘాంతపోయి చటుక్కున పెట్టె సర్దటమాపి దగ్గరకొచ్చి కాస్త గంభీరంగా "ఆదేమిటక్కా! జీవితంలో ఒకరి మాటను ఒకరు వినటం, భర్త కోర్కెను పాటించడం, భార్య సలహాను ఆచరించడం యివి బానిసతనమనుకుంటే బ్రతుకే ఒక పెద్ద

పదతి, వ్యాపారం క్రింద తయారవుతుంది అని ఒక్కక్షణమాగి "నాకంటె పెద్దదానివి. చెప్పవలసినదాన్ని కాదు. కానీ ఒక్కటిమాత్రం నిజం! భార్యాభర్తలలో వుండవలసింది ఆత్మీయతాజ్ఞానం, ఒకరినొకరు అర్థంచేసుకోగల హృదయ సంస్కారం. అంతేగానీ హెచ్చు తగ్గులు కాదక్కా" అంది గంభీరంగా. అప్పటికే యామిని గదిగుమ్మం దాటుతోంది.

ఇందిర బండెక్కబోయే ముందు యామిని దగ్గరకొచ్చి ఎప్పటి చిరునవ్వుతో "ఇందాకటి మాటలకు కోపగించుకున్నావా అక్కా. ఏమైనా హద్దుమీరితే క్షమించు. కానీ అమ్మ చెప్పింది. నీవు వచ్చి అప్పుడే నెలదాటుతోందని. త్వరలో వెళ్ళిపో. పాపం బావ ఒక్కడూ ఏం కష్టపడుతున్నాడో!" తిరిగి ఈ చివరి మాటతో యామినిలో స్వాతిశయం, అభిమానం తలెత్తాయి. విసురుగా "అలా ఒకరిపై ఒకరు బెంగపెట్టుకుని విడిచి వుండలేనంత స్థితికి మేమింకా రాలేదు" అంది. ఇందిర మాట్లాడక వెళ్ళిపోయింది. కాని యామినికి తన మాటలు తనకే వికృతంగా తోచాయి. భర్త తన్ను వదిలి వుండలేడని చెబుతున్నపుడు ఆమె మాటలలో యెంతటి విజయగర్వం! పరోక్షంగా తమ మధ్యగల అగాధాల్ని చెబుతున్నపుడు తనలో కన్పించినదెంత హీనభావం!


8

రోజులు గడుస్తున్నాయి. యామినిలో ఇదివరకటి వుత్సాహం లేదు. అనుక్షణం ఇందిర మాటలు, వారిద్దరి దాంపత్య సౌఖ్యమే గుర్తుకు వస్తున్నాయి. కానీ తన పట్టుదల, అణుమాత్రం సడలలేదు. దానికిదీటుగా శైలేంద్ర ఎటువంటి వుత్తరాలూ వ్రాయక పోవటం అగ్నికి ఆజ్యం పోసినట్లు ఆమెలోని అభిమానాగ్నిని రేపుతోంది. కానీ తనలోని రోషం, అభిమానం తననెంత పతనావస్థకు తీసుకెళ్ళుతున్నాయో ఆమె గమనించటల్లేదు. దానికి తగ్గట్లు అల్లుడి దగ్గరనుండి ఎటువంటి జాబులు లేకపోవడం, కూతురు ముభావంచూచి తలితండ్రులు విసిరే అనుమానపు మాటలు, చూడ్కులు మరీ బాధాకరంగా వున్నాయి. తల్లి మధ్యమధ్య వినీ విన్పించకుండా "ఏమిటో ఎవరి తత్వం వాళ్ళది. మొగుణ్ణి వదిలి రమ్మంటే ప్రాణం పోతుందంటుంది. అది. వెళ్తానన్న మాటేరాదు దీని దగ్గరనుండి" అని గొణుక్కుంటుంది. ఒకనాడు తలిదండ్రులు వేసిన ప్రశ్నకి మిన్నంటిన కోపంతోనూ, రోషంతోనూ, అభిమానంతోనూ "నే నిక్కడుండడం కష్టంగావుంటే చెప్పండి పోతాను. అంతేకానీ నన్ను రెచ్చగొట్టద్దు. నా జీవితం ఎట్లా నడుపుకోవాలో నాకు తెలుసు" అంది.

కూతురి పట్టుదల, గుణం తెలిసిన తల్లి తండ్రి మళ్ళీ మాట్లాడలేదు. కానీ వారి హృదయాల్లోనూ ఏమవుతుందో అన్న శంక. కానీ మధ్య మధ్య శైలేంద్రదగ్గరనుండిమామగారికి వచ్చే వుత్తరాలు కొంత వుపశాంతి నిస్తున్నాయి.

ఎంత సరిపెట్టుకున్నా యామినిలో ఏదో వెలితి, దిగులు ఆరంభమయ్యాయి. 'లేదు. నాకేం లోటు? నేను చాలా తృప్తిగా వున్నాను, మగవాడి దురహంకారానికి బలి కావటానికి నేను పశువును కాదు' అనుకుని తృప్తి పడేది. కానీ వెంటనే ఏదో నిరాశ ఆవరించేది. దానికితోడు అప్పుడప్పుడు తన గత దాంపత్య జీవితంలోని మధుర స్మృతులు గుర్తుకువచ్చి చక్కిలిగింతలు పెట్టేవి. శైలేంద్ర గాంభీర్యం, అప్పుడప్పుడు తను విసిరే కొంటె మాటలూ, ఎటువంటి సంఘటననైనా నిదానంగా యోచించి క్షమించడం, అతని ఔదార్యమూ, విశాల దృక్పథం, తన యెదురుగా నిలిచి 'నువ్వు తప్పు చెయ్యటల్లేదా' అని ప్రశ్నిస్తున్నట్లుండేది. ఉన్నట్లుండి ఒకప్పుడు 'అన్నయ్య దేముడు. అతని మనస్సు నొప్పించకన్న' కుముద పలుకులు గుర్తుకు వచ్చేవి. 'దాంపత్య జీవితానికి కావలిసింది ఆత్మీయతాజ్ఞాన మక్కా' అని ఇందిర బోధ చేస్తున్నట్లుండేది. ఏదో తెలియని అసంతృప్తి మనస్సంతా వ్యాపించింది. అప్పుడప్పుడు నిద్రాణమై అప్పుడే మేల్కొంటున్న అంతర్వాణి 'నే తప్పు చేశానేమో' అని ఆమెచే ఆలోచింప చేసేది. కాని మరుక్షణమే నరసరాల్లో జీర్ణించుకుపోయినఅహం, దురభిమానం 'లేదు నీ తప్పేంలేదు' అని కుతర్కం చేసేవి. ఈ విధమైన ద్వంద్వ భావాలమధ్య కొన్నాళ్ళు గడిచాయి. కానీ యామిని ఎటువంటి నిర్ణయం తీసుకోలేక పోయింది. అసంతృప్తి పారద్రోలలేక పోయింది కూడా.

ఆ రాత్రి మామూలుగా భోజనం చేసి పడుకుంది చాలాసేపటి వరకు ఆలోచనలతో విసుగెత్తి చివరకు నిద్ర కుపక్రమించింది. ఒకటి – రెండు మూడు– నాలుగు. ఉలిక్కిపడి లేచింది యామిని. మంచంమీద తిన్నగా పడుకున్నతాను బోర్లబొక్కగా పడుకుని వెక్కివెక్కి ఏడుస్తూంది. ఇది నిజమేనా? అయితే తాను కన్నది కలకాదు. తన హృదయం నిజంగానే స్పందించిందన్నమాట. లేచి టైమ్ చూసింది. నాలుగున్నర. అంటే తెల్లవారుఝామున వచ్చినకలలు నిజమవుతాయంటారు. ఐతే యిది...? యామిని మరో మారు హృదయ పూర్వకంగా యేడ్చింది. అంతవరకూ నిద్రాణమైవున్న స్త్రీత్వం, ప్రేమ, హృదయం ఒక్కసారిగా మేల్కొన్నాయి. గతంలోకి దృష్టి సారించింది. తన ప్రవర్తన కళ్ళకు కట్టినట్లుగుపిస్తోంది. ఇందిర ... తన చెల్లెలు ... భర్త ఆశయాలకీ, అభిరుచులకీ అనుగుణంగా మారిపోయింది, భర్త కోర్కె తీర్చటమే పరమావధిగా యెంచుకుని జీవితం



లోని సుఖాన్ని, శాంతిని అనుభవిస్తోంది. తాను భర్త అనురాగ పూరితమైన అధికారాన్ని బానిసతనంగా యెంచుకుని ఆనందాన్ని శాంతిని దూరం చేసుకుంటోంది. ఒక్కరోజు తన చేత్తో అన్నం పెట్టక పోతే ఆరోగ్యం పాడవుతుందని ఆందోళన చెందింది ఇందిర. భర్త జబ్బుచేసి పథ్యంచేసే దిక్కు లేక పోతే తన హృదయం కదలలేక పోయింది. తనకి నప్పవని తెలిసినా అలంకరణలో తన అభిరుచి మార్చుకుంది. నిండు కోర్టులో అందరి ముందూ అతని మాటను నిరసనగా తోసేసింది తను. ఇలా ... యిలా ఎన్నో సంఘటనలు, అనుభవాలు యామినిని మొదలంటా కదిల్చి వేస్తున్నాయి. తా నెన్నడూ అతని నర్థం చేసుకోడానికి ప్రయత్నించలేదు. అతనికోర్కె తీర్చటానికి యిష్టపళ్ళేదు. బాధ, పశ్చాత్తాపం, వేదన ఒక విధమయిన భయం యామినిని నిలువనివ్వ లేదు. అలా అలా యోచిస్తూ ఏడుస్తూ అలసిపోయిన యామిని తెలతెల వారుతుండగా తిరిగి నిద్రపోయింది కానీ ఈ నిద్ర నిశ్చింతతో పోయినదికాదు. అవ్యక్తమయిన పరిస్థితిలో పోయినది.

ఆమె హృదయంలో మారుమూల నిలిసిడలు లేకపోలేదు. ఇంకా ఏ మూలో పట్టుదల, అభిమానం తలెత్తుతూండక పోలేదు. తనంతతాను వెళ్తే శైలేంద్ర లోకువచేసి తన్ను మరింత చులకన చేస్తాడేమోనన్న ఆలోచన లేకపోలేదు. అతను పిలవకుండా వుత్తరమైనా వ్రాయకుండా వెళ్ళటమా అన్న పట్టుదల సడలలేదు.

9

అలా వెర్రినిద్రపోయిఏడుగంటలు దాటిం తర్వాత లేచింది యామిని. బరువుగాగదిలోంచిబయటికొచ్చింది. ఆమె కళ్ళు బరువుగా, నీరసంగా, అలసటగావున్నాయి. ఆమెముఖంలో ఎన్నో అర్థంకాని విడీవిడని భావాలున్నాయి. ముఖం కడుక్కుని హాలులో కొచ్చేసరికి తండ్రి క్రితం రోజు వచ్చిన టపాలు చూచుకుంటున్నాడు కూతుర్ని చూడగానే ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా 'ఇదిగో నమ్మా నీకు లెటర్ వచ్చింది' అని అందించాడు. యామిని సాశ్చర్యంగా అందుకుని చూచింది. ఆమె కళ్ళల్లో వెయ్యి జ్యోత్స్నలు వెలిగాయి. ఒక్కసారిగా ఎక్కడలేని సత్తువా వచ్చింది. ఒక్క పరుగున గదిలోకి పోయి విప్పటం మొదలుపెట్టింది. అకస్మాత్తుగా ఆమె ఆనంద ప్రవంతి ఆగిపోయింది. ఏదో తెలియని భయంతోటి, అవ్యక్తమయిన ఆందోళనతోటి మనస్సు వెనుకాడింది. చివరికి తెగువ చేసుకుని విప్పింది. సుదీర్ఘమయిన లేఖ అది. ఆశ — నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతూ అది చదవటం మొదలు పెట్టింది యామిని.

"ఉత్తరం చూచి ఆశ్చర్య పడుతున్నావో, ఆనందిస్తున్నావో, కోపగించుకుంటున్నావో, ఎటువంటి అనుభూతిపొందుతున్నావోవూహించలేను. అయినా నేనుచెప్పదలచుకున్న నాలుగు ముక్కలు ఈ విధంగానైనా చెప్పదలచుకున్నాను.

చిన్న చిన్న చినుకులే గాలివాన అయినట్లు, చిన్న విషయాలకి జీవితాలు నాశనం కావటం నాకిష్టం లేదు. ఇప్పటికే మనయిరువురి గురించి రభసలుచెలరేగుతుండవచ్చు. కానీ అవి సర్దివేయగల ఓర్పు, నేర్పు మన యిరువురికీ వుండాలి. మహా ప్రవాహంలో గులకరాళ్ళకున్న విలువ చాలా తక్కువ. అలాగే అర్థం చేసుకోవడంలో కలిగే అపార్థాలవల్ల జీవన స్రవంతికి ఎటువంటి ఆటంకం రాకూడదని నా భావన. ఆవేశం, అభిమానం, అతిశయం, ఆలోచన వినాశనానికి హేతువు. అలాగే అనురాగం వినాశకారి.

ఉద్రేకంలో మనంచేసే కొన్ని పనులకు తర్వాత పశ్చాత్తాపపడినా ఫలితం శూన్యం. అద్దం విరగకుండా వుండాలేగాని విరిగాక అతకటం అసాధ్యం. కొందరి హృదయాలు అద్దంకంటె సున్నితమైనవి.

బ్రతుకులో బంధాలు మనం వూహించినంత తేలికగా విప్పగలిగే ముళ్ళయినట్లయితే—బహుశః ప్రపంచంలో మానవుడికీ—పశు పక్ష్యాదులకీ తేడా లేకుండా పోయేదేమో. కానీ కనపడని మమతా, అనురాగం మనిషిని క్షమాభూషితుని చేస్తున్నాయి.

వైవాహిక బంధంలో ఒకరి మాటను మరొకరు మన్నించటమే కాని సతన మనుకుంటే ఎన్ని వివాహాలు విజయవంత మవుతాయో ఆలోచించి చూడు. ఒకరి భావాలు మరొకరు పంచుకోలేని నాడు తోడు-నీడ అనే పదానికి సార్థకం వుండదనుకుంటాను. ఆ బంధమే నిరర్థకం. విశాల హృదయంతో తరచి చూడు. సత్యం నీ కంటికే కన్పిస్తుంది.

నేను తిరిగి జ్వరంపడ్డాను. ఇంకా కోలుకోలేదు. ఈ వుత్తరాన్నే ఆహ్వానంగా భావించి త్వరలో వస్తావనుకుంటాను.

కానీ యామినీ! ఒక్క విషయం ఎన్నడూ మరిచిపోకు. ఆత్మగౌరవం అనేది ప్రతి వ్యక్తి హృదయాంతరాలలో కనిపించకుండా వెలిగే నివ్వురవ్వ లాంటిది. అది అనుక్షణం ప్రజ్వలిస్తూనే వుంటుంది. నా అంతట నేనే వుత్తరం వ్రాశానని నన్నొక చేతగానివానిగా భావించిమరింత చులకనగా ప్రవర్తించకు. నాలోని వ్యక్తిత్వపు విలువల నర్థం చేసుకోడానికి యత్నించు. ఇంతకన్నచెప్పదగ్గ దేమీ లేదు. నీ నిర్ణయం పైనే నీ జీవిత వసంతంకూడాఆధారపడి వుంటుంది.

— నీ శైలేంద్ర."

ఉత్తరం చదివిన యామిని కళ్ళనుండి నీళ్ళు జలజలరాలాయి. ఆమె హృదయంలో ఇప్పుడేనిలిసిడలూ లేవు. వర్షానంతరం కనిపించే వినీలాకాశంలా ప్రసన్నంగా, ప్రశాంతంగా వుంది. పరుగున తండ్రి దగ్గరకువెళ్ళి 'నాన్నా! ఈరోజు ప్రయాణానికి ఏర్పాట్లుచెయ్యి.' అంది నిశ్చలంగా. తండ్రి ఆశ్చర్యంగా తలెత్తి 'అదేమిటమ్మా అంతతొందర. ఉన్నన్నాళ్ళు వుండి తీరా అమావాస్య పూటనా ప్రయాణం!' అన్నాడు. యామిని మృదువుగా నవ్వుతూ 'నా హృదయాంతరాలలోని అమావాస్య చీకట్లు చెదిరిపోయాయి. ఇక అమావాస్య నష్టం చేస్తుంది' అంది నిబ్బరంగా.

□□□



మార్గదర్శి

[గత సంచిక తరువాయి]

6

మెడికల్ కాలేజి విద్యార్థి సంఘానికి వేణు కార్యదర్శి. పద్మ ఉపకార్యదర్శిని. కాలేజీ వార్షికోత్సవం జరిపే బాధ్యత వీళ్ళమీద పడింది. తరచు వేణు, పద్మ సమావేశమై చెయ్యవల్సిన ఏర్పాట్లు చర్చిస్తూ వుంటారు.

ఈనాటి సామాజిక జీవితంలో డాక్టర్ల ప్రత్యేకస్థానాన్ని, బాధ్యతని, వృత్తిధర్మాన్ని ఉద్బోధిస్తూ కవి 'మార్గదర్శి' అనే చక్కని నాటిక రాశాడు. అందులో ప్రధానపాత్రలు వేణు, పద్మ వెయ్యడానికి ఒప్పుకున్నారు. లక్ష్మీపురంలో డాక్టర్ శ్రీదేవి చేస్తున్న వైద్యసేవ చూసిన తర్వాత కలిగిన భావచైతన్యం కవి 'మార్గదర్శి' నాటకం రాయడానికి దారి తీసింది. అందులోని కథానాయిక డాక్టర్ శ్రీదేవిని గుర్తుకు తెస్తుంది. కథానాయకుడు కొత్తగా ప్రాక్టీస్ పెట్టడానికి ఉద్యుక్తుడవుతున్న యువకుడు. మొదట్లో లక్షలకొద్దీ డబ్బు సంపాదించి, ట్వీడ్ సూట్లు వేసుకుంటూ, పెద్ద కార్లో తిరుగుతూ, పార్టీలు, క్లబ్బులూ, గౌరవాలూ, సన్మానాలు అందుకుంటూ, సమాజంలో పెద్ద పలుకుబడివున్న వ్యక్తిగా తయారవడానికి కావల్సిన స్వార్థంతో కూడుకున్న దృఢ సంకల్పంతో వుంటాడు. దానికి అనుగుణంగా దయాదాక్షిణ్యాలు లేకుండా స్వార్థంతో వీలయినంత డబ్బు సంపాదించడం ప్రారంభిస్తాడు. అవూళ్ళోనే కథా నాయిక పేరుపడ్డ డాక్టర్. శక్తి వంచన లేకుండా బీద సాదలకు వీలయితే వుచితంగానూ, లేకపోతే న్యాయసమ్మతంగాను వైద్యం చేస్తూ, తన వృత్తి ధర్మాన్ని నిలబెట్టుకుంటూ కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తుంది. కష్టజీవి నిరాడంబర జీవిగానూ వుండిపోతుంది. రాను రాను కథానాయకుడి దగ్గరనుంచి రోగులు

సీరియల్

ఈ మెడ్గిరకి రావడం మొదలెట్టగానే అతని ప్రాక్టీస్ దెబ్బ తింటుంది. ఆమెపై కక్ష సాధించడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తాడు. వాటన్నిటినీ ధైర్య స్థైర్యాలతో ఎదుర్కొంటుంది. రాను రాను అతని ప్రాక్టీస్ బాగా తగ్గిపోతుంది. ఆమె ప్రాక్టీస్ విపరీతంగా పెరగడంతో, మరో సహాయ వైద్యుడు కావాలని పత్రికల్లో ప్రకటిస్తుంది. ఆమె పేరు ప్రతిష్ఠలూ, ప్రాక్టీసు పడగొట్టే సంకల్పంతో, పశ్చాత్తాపం నటించి, ఆమె హాస్పటల్‌లోనే సహాయ వైద్యుడుగా చేరతాడు. ఆమె సంఘసేవా తత్పరత, త్యాగశీలం అతనిలో హృదయ పరిణామం కలిగిస్తాయి తర్వాత యిద్దరూ పెళ్ళాడి కలిసి సంఘసేవ చేస్తారు. ఇదే కవి రాసిన 'మార్గదర్శి' నాటికలో కథ.

ఈ నాటిక ప్రదర్శన సందర్భంలో వేణూ పద్మ తరచుగా కలుసుకోవడం, ఈ యిద్దరిలోనూ ఎవరింట్లోనో ఒకరింట్లో రిహార్సల్స్ వేసుకోవడం జరుగుతూవుంది. మధ్యమధ్య లలిత కూడా రిహార్సల్స్ చూడ్డానికి వచ్చేది. ఆవేశ పూరితమైన కొన్ని సన్నివేశాలలో వాళ్ళ నటన చాలా సహజంగా కనబడటం చూసి, లలిత మనస్సులో అవ్యక్తమయిన సందేహం, అసూయ కలిగేవి. చాలా జీవితానుభవం వున్నవ్యక్తి లలిత. తను ఏదో తియ్యని కలలుకంటూ ఆత్మ వంచన చేసుకుంటున్నట్టు అనుకునేది. తన జీవితం తను ఊహించేటంత సుఖప్రదంగా వుండటం తన వంటి అనాథకు దుర్లభం అనే నిర్ణయాని కొచ్చేది, సకాలంలోనే మేల్కొవాలన్న సంకల్పంతో, తన ప్రవర్తనలో మార్పు తెలియనీయకుండా సహజమైన బంధుప్రేమన్ని ప్రదర్శిస్తూ ఆ యింట్లో మసలుకోవడం మొదలెట్టింది.

7

పరీక్షలు దగ్గర పడ్డాయి. వేణు తన దృష్టిని వినోద విహారాల మీద నుంచి చదువుమీదకి మళ్ళించేడు. పరీక్షల్లో రఘు వేణూ యింటికివచ్చి కలసి చదువుకోవడం కాలేజీలో చేరినప్పట్నుంచీ అలవాటు. నిజానికి వేణు సాంగత్యంవల్ల, సహకారంవల్ల తను పరీక్షలు ప్యాసవుతున్నానని రఘు నమ్మకం. మొదటి నుంచి వేణు అంటే రఘుకి ఒక విధమయిన గురుభక్తి వుంది. వేణు వరస తప్పకుండా ప్రతీ యేడూ క్లాస్‌లో ఫస్టు రావడం, ఈ నాలుగేళ్ళనుంచీ జరిగింది. అందుచేత యీ యేడు ఆఖరి సంవత్సర మవడంచేత మరింత పట్టుపట్టి చదివి 'జాన్‌సన్ గోల్డ్ మెడల్' సంపాదించాలని దృఢ సంకల్పంతో వున్నాడు. ఆ రోజు చదువు ప్రారంభించ దలుచుకుని రఘు కోసం ఎదురు చూస్తున్నాడు.

అరుబయట డాబామీద బల్ల, రెండు కుర్చీలు, రెండు మంచాలూ, రఘూకి తనకి అమర్చేడు. కుర్చీమీద కూర్చుని టేబుల్‌లైట్ వెలుగులో

పుస్తకం తిరగెయ్యడం మొదలెట్టేప్పటికి లలిత ఫ్లాస్క్‌లో టీ పట్టుకుని వచ్చి టేబుల్ మీద పెట్టింది.

'అయితే బావా, ఇవ్వాళనుంది దీక్షగా చదివేస్తావన్నమాట.'

'చూస్తావుగా'

'నవమిపూట ముహూర్తమేమిటి బావా! రేపు దశమి. బుధవారం. రేపు మొదలెట్టు. నా మాట విను. నీ యిష్టం. నేపోతున్నాను గుడ్ నైట్.'

'లలితా, మాట'

'మాట లేదు. పాటా లేదు. టైమయింది. తొమ్మిది గంటల లోగా హాస్టల్ కెళ్ళకపోతే అందరికీ సంజాయిషీ యిచ్చుకోలేక చావాలి'

'నేను చదువు మొదలెట్టే సందర్భంలో నువ్వో ప్రారంభ గీతం పాడాలి.'

'ఇక్కడ ప్రారంభ గీతాలు పాడుతూ కూర్చుంటే అక్కడ, వెళ్ళగానే మా మేట్రన్ మంగళహారతి పాడుతుంది.'

'చూడు ఈ చల్లని వెన్నెట్లో నీలాంటి చక్కని కన్నెపిల్ల తియ్యని పాటతో చదువు ప్రారంభించానంటే'

'నువ్వు ప్యాసయినట్టే... గుడ్ నైట్.'

'సరే అయితే నీ యిష్టం. వెడితే వెళ్ళు.'

లలిత మేడమెట్లు వరకూ వచ్చి, మనస్కరించక, వెనక్కి వెళ్ళి రహస్యంగా వేణూ పడకకుర్చీ వెనకాల నిలబడి పాట ప్రారంభించింది. 'అందీ అందని పందుతో - ఎందుకు నాకీ కన్నులవిందూ' అంటూ చంద్రుణ్ణి ఉద్దేశించి పాడింది. లలిత భావోద్రేకాలు వేణుకి అర్థమయ్యాయి. పాట అవగానే చేతులు వెనక్కి చాపి లలిత చెయ్యి అందుకుని ముందరకు లాగేడు.

'అంత అందరాని పండుకోసం ఆశించావా లలితా?'

'కోరికలకి కళ్ళెం వుంటుందా!'

'ప్రయత్నిస్తే సాధించలేని కోరికలుండవు.'

'ఎందుకుండవు. ఇప్పుడు నా కా చందమామ కావాలంటే వస్తుందా?'

'నిజంగా కావాలా!'

'ఆ. కావాలి.'

'ఇప్పుడు ఆ చందమామే దిగివచ్చి యిలానే చెవి పట్టుకు మెలేశాడనుకో' అంటూ అంతపనే చేశాడు.

'వదలిపెట్టు బావా!'

'ఆ చంద్రుణ్ణే నేననుకో. నే విడిచి పెట్టను. ఏం చేస్తావ్.'

'ముందర చెవి విడిచి పెట్టమని ప్రార్థిస్తా'

బి. వి. రమణారావు

'పీల్లేదంటాడనుకో'

'లాగి లెంపకాయ కొడతా.'

'ఆఁ... ఆ భయంతోటే దిగి రాలేదనుకుంటా. అదీకాక అంత మంది చక్కని చుక్కలమధ్య వుండే చందమామనే నువ్వుకూడా ప్రేమిస్తే ఒంటరిగావున్న నాబతుకేంకావాలి?'

'నీకు నేనే కావాలా! ఈవూరు నేను రాకపోతే అప్పుడుకూడా నేనే కావాల్సి వచ్చేదాన్నా!'

'ఇంకా నయం. నే పుట్టకపోతే నువ్వేం చేద్దువని అడిగేవుకావు. చూడు నిజం చెప్పమంటావా.'

'ఒద్దు. అందరు మొగాళ్లూ చెప్పేదే నువ్వు చెబుతావు.'

'నీకు చాలా అనుభవం వున్నట్లుందే.'

'ఆహా! బోలెడుంది. నూటికి తొంభయిమంది రోగులు నన్ను కాస్త కూస్త ప్రేమిస్తూనేవుంటారు. అలాంటప్పుడు వాళ్ళేమంటారో వాళ్ళకే తెలియదు. ఆ మాటలు నమ్మడం నాకింకా చేతకాలేదు. దానికేంగాని నే వెళ్ళొస్తా.'

'మళ్ళీ ఎప్పుడొస్తావు' అంటూ వేణు, చెవి వదిలేశాడు.

'నాలుగురోజులు పోయాకవస్తా'

'సరే వెళ్ళు. అందీ అందని పండుతో ఎందుకు నాకీ కన్నులవిందు.'

కింద గంగమ్మగారు రామాయణం చదువుతూ వుంటే మాదన్న వింటున్నాడు. మేడమీద నుంచి లలిత పాడుతున్న పాట వినపడటంతో యిద్దరూ వినసాగారు. అదే సమయంలో రఘూ కూడా వచ్చేడు. దూరంగా గంగమ్మగారి మాటలు అతని చెవిని పడ్డాయి.

'చూడు మాదన్నా. రోజు లెలా మారిపోయాయో! లలిత తల్లి చిన్నప్పుడు వేణూని మా అల్లుడు, మా అల్లుడు అంటూ విడిచి పెట్టేది కాదు. పాపం అర్ధాయుష్షుగానే చచ్చిపోయింది...'

'ఏం మాదన్నా! పురాణం వింటున్నావా, లలితమ్మగారి పాట వింటున్నావా' అంటూ ప్రవేశించాడు రఘు.

'రా, రఘు. ఏం. ఇంతాలస్యం చేశావు. తొమ్మి దవ్వొస్తూంది.'

'పోనిద్దురూ. ఈలోగా వాళ్ళిద్దరూ పాఠాలు వల్లిస్తున్నారుగా.'

'అసలు నీ మనస్సూ, వేణూ మనస్సూ ఒకటే ... ఒక విషయం జాగ్రత్తగా ఆలోచించి చెప్పు. వేణూ లలితలకి పెళ్ళి చేస్తే...'

'ఇంతకీ అదా విషయం! కాబోయే కథకి మేడమీదిప్పుడే పుపోద్ఘాతం జరిగి పోతుంటేనే.'

'అమ్మగారూ, రామాయణం ముందరెట్టుకుని అంత చల్లనిమాట మీ నోటంట వస్తూంటే ... ఇంకా అనుమాన మెందుకమ్మా' అన్నాడు మాదన్న ఆవిడ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.

'అయితే రఘూ నాకు తెలియక అడుగుతాను. మనింట్లో వుంటూ లలిత నర్సు వుద్యోగం చేసుకోగూడదూ?'

'అలావీల్లేదు. హాస్టల్లో వుండి తీరాలి. పెళ్ళయితే భర్తతో వుండటాని కంగీకరిస్తారు. అంచేత లలిత మీ యింట్లోనే వుండాలంటే త్వరగా వేణూకిచ్చి పెళ్ళిచెయ్యండి' సలహా యిచ్చేడు రఘు.

'పెళ్ళయితే వుండనిస్తారు కదా' అన్నాడు మాదన్న అమాయకంగా.

'భేషుగ్గా. అయితే ముహూర్తం పెట్టించేద్దామా' అంటూ లేచి నిలబడ్డాడు రఘు.

'చాల్లే. ముందర చదువు పూర్తవనీ. పెళ్ళి మాట దేవుడెరుగును కాని ముందర చదువుకోండి. ఇన్నాళ్ళూ ఆటలూ, పాటలూ, నాటకాలూ అంటూ కాలం గడిపేరు. ఇంక పుస్తకాల దుమ్ము దులపండి.'

'ఇంక చూసుకోండి. చదువు మొదలెట్టామంటే ...'

'ఆఁ, ఊరుకోవయ్యా. నీ చదువు నాకు తెల్దా ఏటి. రైలింజన్లాగ గుప్పుమంటూ సిగరెట్టుమీద సిగరెట్టు కాల్చడంతోటే సరిపోయె. ఇక బుర్రలోకి చదువే ఎక్కుద్దా, పొగే ఎక్కుద్దా. చదువు అంటే వేణు బాబుగారిదే చదువు. పుస్తకం పట్టుకుంటే భళ్ళున తెల్లారి పోవాల్సిందే' అన్నాడు మాదన్న నవ్వుతూ. రఘూ వినీ విననట్లుగా అక్కణ్ణుంచి లోపలికి జారుకున్నాడు.

'నీ అభిమానం కొద్దీ అలా గంటావు కాని, నిజానికి రఘూ మూలాన్నే వేణూ తెల్లవార్లూ మేలుకు చదువుతాడు' అంది గంగమ్మగారు.

'నాకు తెల్దా ఏటమ్మగోరూ. ఆ రిద్దరూ రామలచ్మనుల్లాంటివారు. రఘూబాబుతో చనువుకొద్దీ పరాచిక మాడానంతే'

8

ఓరోజు వేణు ఉదయం తొందరగా కాలకృత్యాలు తీర్చుకుని ముస్తాబై లలిత తెచ్చే కాఫీ టిఫిన్ కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు.

● ఒక పత్రికా విలేకరి రాజకీయ నాయకునితో : 'మీరు ఉపన్యాసా లిస్తుంటే ముందు వరసలో వాళ్ళు మాటిమాటికి వాచీ కేసి చూడ్డం మీకు చిరాగ్గా వుంటుందా?'

రాజకీయ నాయకుడు : 'ఉహూ, ఉండదు. వాచీ చెవి దగ్గర పెట్టుకుంటే మాత్రం చిరాకు పుడుతుంది.'

ఆరోజు లలిత అక్కడే వుంది. కిటికీ లోంచి కిందకు చూస్తే లలిత పువ్వులు కోస్తూ కనబడింది. తల్లి తులసి చెట్టుకు ప్రదక్షిణం చేస్తూ వుంది వేణూ చడీ చప్పుడు చెయ్యకుండా కిందకి దిగి వంటింట్లో తన కోసం ట్రేలో పేర్చిన కాఫీ ఫలహారాలు పూర్తిచేసి, చప్పుడు చెయ్యకుండా బయటు కొచ్చేసి 'అమ్మా నే వెడుతున్నా' అంటూ గుమ్మందాటేడు.

లలిత పరిగెత్తుకు వంటింట్లో కెళ్ళి గుడ్డ కప్పివున్న ట్రే అలాగే బయటకి తీసుగొచ్చి వెళ్ళిపోతున్న వేణూని కేకేసుంది. వెనక్కి చూడకుండా వెళ్ళిపోయేడు వేణూ. ట్రే చేత్తో పట్టుకుని లలితా, అప్పుడే లోపలి కొచ్చిన గంగమ్మగారూ నిర్ఘాంత పోయేరు. అప్రయత్నంగా లలిత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. గంగమ్మగారు అది గమనించి 'అదేమిటే! వెర్రిపిల్లా! వాడేం చంటిపిల్లాడా, ఏ హోటల్‌కో పోయి తాగుతాడు. అయినా ఇంత పొద్దున్నే బయటకెళ్ళే రాచకార్య ముంటే ముందరే చెప్పలేక పోయేడూ. పోన్లే మరేం ఫర్వా లేదు లోపలపెట్టు' అంది వేణూ ప్రవర్తనకు నొచ్చుకుంటూ.

కళ్ళు తుడుచుకుని ట్రే వంటింట్లో పెడుతూండగా, అక్కడ కాఫీ తాగుతూ మరిచిపోయిన వేణూ స్టెత స్కోపు కనబడింది. అనుమానంగా ట్రే మీదున్న గుడ్డ తీసి చూస్తే, ఖాళీగా వున్నాయి కప్పూ, ప్లేటూ. జరిగింది గ్రహించి యిద్దరూ నవ్వు కుంటూండగా, వేణు తిరిగివచ్చి గబ గబ మేడ మెట్లెక్కేడు. లలిత మరో కాఫీ పట్టుకుని స్టెతస్కోప్ మెళ్లో తగిలించుకుని మేడమీద కెళ్ళింది. లలిత రాక గమనించనట్టు నటిస్తూ వెనక్కి తిరక్కుండా స్టెతస్కోప్ కోసం వెతుకుతుంటాడు.

'బావా ఇదిగో కాఫీ.'

'నా కక్కర్లేదు.'

'బావగారేదో వెతుక్కుంటున్నట్టున్నారు'

'మీ కనవసరం'

'మీరీ కాఫీ తాగితే నేనది వెతికి పెడతాను.'

వేణుకి వంటింట్లో పడేసిన సంగతి జ్ఞాపకమొచ్చి చటుక్కున వెనక్కి తిరిగేడు. గోడనున్న వేణు ఫొటో స్టెతస్కోప్‌తో పరీక్షచేస్తూ 'అబ్బా గుండెలెంత వేగంగా కొట్టుకుంటున్నాయి. ఇవంతా కోపం షాక్ అనుకుంటాను' అంది లలిత. వేణూ స్టెతస్కోప్‌ని లలిత చెవుల్నుంచి తప్పించి మెడకి తగిలించి గట్టిగా పట్టుకున్నాడు.

'ఊఁ... ఇదెందుకు ముట్టుకున్నావు'

'పిల్లి దొంగతనంగా కాఫీ తాగేసి దీన్నక్కడ పారేసి పోయింది.'

'అయితే ఎలక పొద్దున్నుంచీ కనబడ లేదేం?'

'పిల్లి పట్టుకుంటుందేమోనని.'

'అయితే యిప్పుడు తప్పించుకోగలదా.'

'బావా నీ కెందుకింత పంతం!'

'నువ్వు పొద్దున్నుంచీ కనబడక పోతే నా కర్థమయింది— నే నిన్ను ఎంత ప్రేమిస్తున్నానో!'

'అయితే ఈ అలవాటు నువ్వు తొందరగా తప్పించుకోవాలి.'

'ఏం?'

'అలవాటయితే ప్రమాదం. నే నెప్పుడూ యిక్కడే వుంటాను కనక నా? ఈ వూళ్ళో వున్నాను కనక యింత తరచు యిక్కడ కొస్తున్నాను. రేవు నాకు మరో వూరు బదిలీ అయితే.'

'నిన్నిక్కణ్ణుంచి కదలకుండా చేస్తాను.'

'ఎలా చేస్తావు!'

'అమ్మా! ఓసారి యిలారా' అంటూ కేకేశాడు.

'అత్తయ్యెందుకు!'

'నన్ను పెళ్ళాడమని అమ్మచేత నీకు నచ్చ చెప్పిస్తాను.'

'బావా! నీ అదరాభిమానాలకి కృతజ్ఞురాలిని, కాని నాకా అర్హత లేదు. ఈనాటి సమాజంలో నీవంటి వాడికి. పెళ్ళివల్ల డబ్బూ, గౌరవం, పలుకుబడి... యిన్ని వస్తాయి. నా లాంటి దాన్ని పెళ్ళాడితే... ...'

'దరిద్రం, అగౌరవం, దురదృష్టం వస్తాయి. అవునా, నాకవే కావాలి. అయినా యిలా నా కళ్ళల్లోకి మాడు. నువ్వనుకున్నంత దురాశ, స్వార్థం నా కళ్ళల్లో కనబడు తున్నాయా?'

'నీ కళ్ళల్లో దాని మొహం కనబడుతుంది'... అంటూ వేణు కేకవిని పైకొచ్చినగంగమ్మగారంది విసుగ్గా.

'ఆఁ ... ఆఁ ... అదే అంటున్నాను. లలిత నమ్మటం లేదు. అందుకే నిన్ను పిలిచాను. అంత దూరాన్నుంచి మా అమ్మకి కనబడ్డది. ఇంత దగ్గరగా వున్నా నీకు కనబడలేదు. నీకు దృష్టి దోష ముండి వుంటుంది.'

'ఇందాకా నే అలస్యమైందని బిందులు తొక్కిన వాడివి... యింకా నీకు టైం అవలేదూ?' అంది గంగమ్మగారు.

'అబ్బే. కళ్ళ గురించి ఏదో ప్రశ్న వేస్తే, కళ్ళు ఎలా పరీక్ష చెయ్యాలో చెబుతున్నాను' అంటూ వేణు కిందకి జారేడు.

9

పద్మ తన యింట్లో తను చదువు కునేందుకు ప్రత్యేకంగా వున్న గది నవీన పద్ధతిలో అలంకరించింది. ఒక వైపు పియానో, మరో వైపు చదువు కొనే బల్లా వుంది. ఎదురుగా సోఫాలు, సోఫాల పక్కనే అంచులు వున్న చిన్న చిన్న బల్లలున్నాయి. పై అరలో వినోదానికి చదువుకునే పుస్తకాలూ, కింద అరలో తను తీసిన ఫొటోల ఆల్బమ్‌లూ వున్నాయి. తను కూర్చోడానికో రివాల్వింగ్ ఛైర్, పక్కనే బుక్ షెల్ఫ్ వున్నాయి. బుక్ షెల్ఫ్ మీద రకరకాల ఫ్రేముల్లో తను తీసిన కొన్ని ఫొటోలున్నాయి.

ఆ రోజు లలితా, లిల్లీలు సోఫా మీద కూర్చుని ఫొటో ఆల్బమ్ తిరగేస్తూ వుండగా, పద్మ పియానో మెట్లు మీటుతూ మాట్లాడుతోంది.

'చదువుకునే గదిలో ఈ పియానో ఎందుకూ? నీ చదువుకు అడ్డం కాదా?' అని అడిగింది లలిత.

'చదువుకుంటూ మధ్య మధ్య పియానో వాయిస్తూ చదివింది జ్ఞాపకం తెచ్చుకుంటూ వుంటాను. పియానో ఎదురుకుండా కనబడకపోతే ఏమీ తోచదు,' అంది పద్మ.

'వేణు ఎప్పుడయినా వచ్చి యీ ఫొటోలన్నీ చూశాడా.'

'లేదు. హాల్లో ఫొటోలు చూశాడు చాలదూ!

'ఏం! ఏమన్నాడు.'

'వేణువి ఎక్స్‌రే కళ్ళు. ఆ ఫొటోల్లో చూసింది మా వంశీయులు డబ్బుకోసం ప్రజల్ని వేటాడటం. ఆ డబ్బుతో వ్యర్థ జీవితాలు గడపటం.'

'మరి నువ్వేమన్నావు!'

'కాదని ఎలా అంటాను. జమిందారీలు అమలులో వున్న రోజుల్లో, వాళ్ళు సోమరి జీవితం గడిపేవారు. దివాన్లు మిగతా పరివారం అధికారం చెలాయించి ప్రజల్ని కొల్లగొట్టుకు తినేవారు. ఆ అపకీర్తంతా జమిందార్ల నెత్తిన రుద్దేవారు.'

అంతవరకూ మౌనంగా ఫొటో ఆల్బమ్ చూసుకుంటూ కూర్చున్న లిల్లీ 'పోయిన జమిందారీ ఎలాగా పోయింది కాని, ఇక బుద్ధిగా చదువు. నేను హాస్టల్‌కి పోవాలి. లలితకేం, ఎంత సేపయినా కూర్చుంటుంది. చదువులూ, పరీక్షలూ బాధ లేదు' అంటూ లేవబోయింది.

'కూర్చోవే అంత తొందరేమిటి! ఆరింటికే పోయి చదువు మొదలెడతావా ఏమిటి!'

'నీకేం జమిందారు బిడ్డవు. ప్యాసవక పోయినా ఫర్వాలేదు. అయితే పద్మా, ఈ యేటితో పరీక్షలయిపోతాయి. ఇక నీ వాచ్చేయేడు పెళ్ళన్నమాట.'

'ఎవరికేవ్!'

'ఎవరి పెళ్ళో అయితే నిన్నెందుకడుగుతాను. నీ పెళ్ళిమాటే?'

'ఇంతకీ ఆ ప్రశ్నెందుకొచ్చింది!'



'అఁ... ఏం లేదు. ఫొటోలో వేణుకి పెళ్ళి కళొచ్చిందిలే.'

'నాన్‌సెన్స్. మీ అందరి దగ్గరా వున్న ఫొటోయే నా దగ్గరా వుంది.'

'బాగుందేవ్. మందిరంలో వున్న ఫొటో కళ మిగతా వాటికెలా వస్తుంది.'

'వేణూ మీ అందరికీ ఎంత అప్తుడో నాకూ అంతే.'

'పేరు వేణుగోపాల్రావ్ కాని, గోపాలకృష్ణుడు కాదు కదా. పదహారువేల మందిని పెళ్ళాడడానికి! ఏమంటావ్ లలితా?'

లలిత పుస్తకం చాటునుంచి ఈ సంభాషణ వింటూ వుంది. తన సందేహం నిజమయినందుకు పర్యవసానం గురించి ఆలోచనలో పడింది. నిజానికి వేణూ పద్మలు వివాహ మాడటం కంటె కోరతగ్గ ఆనందమేముంది! తన జీవితంలో పెళ్ళి ఒక సమస్యగా ఎప్పుడూ భావించలేదు. పెళ్ళనేది దైవికం అని లలిత వుద్దేశం. పద్మని పెళ్ళాడితే వేణూకి ఉజ్వలమైన భవిష్యత్తు వుంది. పద్మ కూడా చాలా మంచి మనస్సు కలది. బహుశా పద్మ మనస్సు వేణుకి తెలిసి వుండదు. తనకు వేణు అందరాని పండనుకున్నట్లే వేణు పద్మని భావించి వుంటాడు. ఈ సంభాషణలో కొంతవరకూ పద్మ మనస్సు బయటపడగలదన్న కుతూహలంతో శ్రద్ధగా వుంది. ఇంతలోనే లిల్లీ తనని ఉద్దే

శించి అడిగిన మాటలు విని, తన ఆలోచనలలోంచి బయటపడి 'అవును పద్మా లిల్లీ అన్నట్టు వేణు చివరకు ఒక్కర్తినే పెళ్ళాడుతాడు. అందరికంటే రూపవతివి, శ్రీమంతురాలివి. అంచేత మే మందరం మీరిద్దరూ పెళ్ళాడతారనుకోడంలో ఆశ్చర్య మేముంది.' అంది లలిత చిరునవ్వు తెచ్చుకుంటూ.

'మీరిద్దరూ నన్ను పట్టించారే!'

'పోనీ చెప్పడానికేమే! అందరికీ తెలిసున్న విషయమే. కాలేజిలో అందరూ అనుకుంటున్నదే. ముఖ్యంగా లేడీస్ హాస్టల్లో!'

'మీరందరూ అనుకుంటున్నట్టు నాకింత వరకూ తెలీదు.'

'ఆదేమిటేవ్. అంత మాత్రం కళ్ళు లేవనుకున్నావా. ఈ రెండు మూడు సంవత్సరాల్నుంచీ మీ స్నేహానురాగాలూ, పార్టీలూ, ఫొటోలూ, పిక్‌నిక్‌లూ, మీరిద్దరూ 'మార్గదర్శి'లో హీరో హీరోయిన్‌లు వేస్తున్నారంటే, అది మీ జీవిత నాటకానికే ఓ రిహార్సల్ అనుకుంటున్నాం. ఇంతకీ వేణూ అంతటి తెలివైనవాడూ, యోగ్యుడూ, సాధారణంగా అరుదు. ఇంతకంటే మంచి పెళ్ళికొడుకు నీకు దొరకడు. పోనీ నీకేమైనా అభ్యంతరమా?' అని అడిగింది లిల్లీ.

నిజానికి కాలేజీలో అందరూ అనుకుంటున్నారు అని లిల్లీ అన్న మాట ఏదో వంకపెట్టి అజ్ఞాతంగా, తన అభిప్రాయం బైట పెట్టడానికే. తను పద్మతో ఈ విషయం మాట్లాడడానికి ప్రత్యేక కారణం వుంది. వేణు సాహసించి పద్మని పెళ్ళాడకానవడు. అతను స్వాభిమాని. ఐశ్వర్యంచూసి పద్మని ప్రేమించాడనుకున్నా అనుకోవచ్చు. పద్మ మనస్తత్వం చాలా విచిత్రమయినది. పదిమందితోనూ కలిసి మెలసి ఎప్పుడూ సంతోషంగా వుండడమేగాని, తన స్వవిషయాలు కాని, సమస్యలుకాని ఇతరులతో చర్చించదు. కనుక పద్మనోటివెంటే ఈ విషయంలో 'ఊ' అనిపించగలిగితే ఈ సంగతి లలిత ద్వారా వేణూకి తెలుస్తుందని లిల్లీ ఉద్దేశ్యం. అయితే వేణూ లలితల ప్రేమానురాగాలు లిల్లీకి తెలియవు. పద్మ కూడా ఎరగదు. రఘు గుట్టయిన మనిషి. అంచేత అతని ద్వారా బయటికొచ్చే అవకాశం లేదు.

లిల్లీవేసిన సూటయిన ప్రశ్నకి చిరునవ్వుకంటే పద్మ దగ్గర్నుంచి సమాధానం రాలేదు తను జోక్యం చేసుకుంటూ లలిత కూడా రెట్టించి అడిగింది.

'నా కభ్యంతరం లేకపోతే చాలా?'

'పోనీ మీ నాన్నగారికా?'

'ఆయన అభ్యంతర పెడతారనుకోను!'

'మరి వేణుకా!'

'ఎందుకుండకూడదూ!'

ఆ మాటతో లిల్లీ పొంగిపోయింది. వేణూకి మహోపకారం చేస్తున్నానన్న ఆవేశంలో అంది. 'వేణు మనస్సు నీకంటే తెలుసున్న వాళ్ళెవరూ లేరు. మీ యిద్దరికి పెళ్ళయితే వేణూని మీ నాన్నగారు అమాంతంగా కారాపధానికి ఎత్తేస్తారు. మీ యిద్దరూ ఏ విదేశాలకో పోయి చదువుకోవచ్చు. దానితో వేణూ ప్రతిభా విశేషాలన్నీ పైకి వస్తాయి. ఇంక పద్మా వేణుల ఆదర్శ దాంపత్యం, వైద్యప్రజ్ఞా ధురంధరత్వం, అద్భుతమైన ప్రజాసేవాతత్పరతా వూరూరా, వాడవాడలా, విదేశాల్లోకూడా వ్యాపించి, పత్రికల్లో మీపేర్లూ, ఫొటోలూ పడుతూ వుంటే, ప్రజలూ, ప్రభుత్వం కూడా మీకు బ్రహ్మరథం పట్టేస్తారు. ఏమంటావు లలితా?'

'కాదంటే మాత్రం యిలాంటివి ఆగుతాయా!' అంది లలిత.

'ఏమిటిలా మీరిద్దరూ నా పెళ్ళి గురించి యింత ఉక్కిరి బిక్కిరయి పోతున్నారూ!' అంది పద్మ.

'మరి పెళ్ళెప్పుడంటే. ఈ యక్ష ప్రశ్నలెందుకే!'

'నిజంగా నా పెళ్ళి విషయం ఎప్పుడూ ఆలోచించలేదు.'

'సరే నే పోతానుగాని. ఎందుకి మునుగులో గుద్దులాట, ఓసారి వేణూతోమాట్లాడి శుభలేఖలు వేయించెయ్యి. శుభస్య శీఘ్రం.'


'ఎంతమాట! అలాగే!'

లిల్లీని గుమ్మం వరకూ సాగనంపడానికి లలిత వెళ్ళింది. పద్మ ఇంకా పరధ్యానంగా పియానో మెట్లు మీటుతూ లలితా లిల్లీల మాలను గురించి ఆలోచిస్తూంది. నిజానికి వేణూ అంటే భక్తి గౌరవాలతో వుంది కానీ, వైవాహిక సంబంధాన్ని గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. ఈ ప్రసక్తి పద్మని కలవర పెట్టింది. లలిత తిరిగి వచ్చి, పద్మ ఆలోచనలో వుండటం చూసి 'ఏమి టాలోచిస్తున్నావు పద్మా' అని అడిగింది.

'మీ రిద్దరూ అన్న మాటలను గురించే ఆలోచిస్తున్నాను. ఇన్నాళ్ళూ ఏదో అవ్యక్తమైన అనురాగంతో వేణూని ఆరాధించాను. కాని వేణూ హృదయం అగాధం. అతనివన్నీ వింత ఆదర్శాలు. వైద్యం వ్యాపారం కాదంటాడు. పల్లెటూళ్ళంటాడు. ప్రజాసేవంటాడు. అతనిచుట్టూ ఆదర్శాలతో గోడలు కట్టుకుని, అతని ప్రపంచంలో నే అతనుంటాడు. స్వార్థంలేని మనిషి. అసలు తన పెళ్ళి విషయం ఎప్పుడైనా ఆలోచించేడనికూడా తోచదు.'

'వేణూ యిష్టపడితే నువ్వు పెళ్ళాడ్డానికి మీ ఆర్థిక అంతస్థుల మధ్య వున్న తేడాలు అడ్డురావని నీకు నమ్మకముందా? ఈ విషయం మీ నాన్నగారితో సంప్రతించడం అవసరమేమో ఆలోచించేవా?'

'అలాంటి అడ్డాలేమీ లేవు. నాకు తెలుసున్నంత వరకూ నా పెళ్ళికి



మా నాన్నగారింకా తొందర పడటం లేదు. ఆయన మనస్సులో ఏముందో నాకు తెలియదు. అయినా ఆయన నా కోరిక తప్పకుండా మన్నిస్తారు. నిజానికి వేణు నన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తే అతని కోసం నేనెంతటి త్యాగమైనా చేస్తాను. అతని ఆదర్శాల్లోనే నా ఆనందాన్ని వెతుకుతాను.

'అదృష్టవంతురాలివి పద్మా. ఇదే నీ మనోనిశ్చయమైతే, వేణూ కొక ఉజ్వల భవిష్యత్తును నిర్మించిన కీర్తి నీకు దక్కుతుంది మీ దాంపత్యాన్ని భగవంతుడుకూడా ఆశీర్వదిస్తాడు.'

పద్మ నిశ్శబ్దంగా పియానో మెట్లు మీటుతూ వుంది. మనస్సులో చెలరేగే భావోద్రేకాలు పద్మ చిరునవ్వులో కనబడుతున్నాయి. లలిత పద్మ మొహంలోకి పరిశీలనగాచూసి తృప్తి పడింది.

10

లలిత రెండు నెలలు శలవు పెట్టింది. స్నేహితురాలి పెళ్ళికి వెళ్ళి అక్కడ నుంచి, పాత స్నేహితులందర్నీ చూసి వస్తానని అందరికి చెప్పింది. లలిత వుద్దేశం ఏమిటంటే రెండు నెలల శలవు అనంతరం సాధారణంగా ఇక్కడనుంచి బదిలీ అయిపోతుంది. ఈలోగా తను యిక్కడ లేకపోతే పద్మ, వేణూల పద్మ పెళ్ళి సంప్రతింపులు జరగొచ్చు. వేణు స్వార్థత్యాగం లలితకు తెలియనిది కాదు. తను యిక్కడే వుండటం తటస్థిస్తే, వేణు మనస్సు ఎలా వుంటుందో. ఏమయినా మళ్ళీ విశాఖపట్నం రాకుండా వుండటానికే నిశ్చయించుకుంది. ఈ నిర్ణయం ఎవరితోటి చెప్పలేదు. రేపు వూరు విడిచి వెడుతుందనగా వేణూ యింటికొచ్చింది. రాత్రి ఎనిమిది గంటలయింది. డాబామీద వేణూ చదువుకుంటున్నాడు. ఆ ప్రశాంత వాతావరణంలో వేణూ దీక్షగా చదువుతుంటే అనురాగ తన్మయత్వంతో కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గుమ్మంలోనే నిలబడి పోయింది. ఈ మధురానుభూతికికూడా తను నోచుకోలేదన్న చైతన్యం కలగ్గానే నిట్టూర్చి వేణూని పల్కరించింది.

'గుడీవినింగ్ డాక్టర్.'

'హలో నర్స్ గుడీవినింగ్.'

'చాలా ఏకాగ్ర చిత్తంతో చదివేస్తున్నట్టున్నావు!'

'నువ్వొస్తే ఎలాగా చదువు సాగదని గబగబ చదివేస్తున్నాను. ఇంతలోకే మునిగి పోయినట్టు నువ్వు వూడి పడ్డావు.'

'నీకో మంచి శుభవార్త చెబుదామని వచ్చాను.'

'ఏమిటుది? ఇప్పుడు తక్షణం నన్ను పెళ్ళాడేస్తావా!'

'నేను రేపట్నుంచి రెండు నెలలు శలవుపెట్టి...'

'చంపేశావు! నాకు పరీక్ష రోజులూ.'

"ఊరెడుతున్నాను."

"నిజంగానా లలితా ?"

"నన్ను బయల్దేరి రమ్మని ఓ స్నేహితురాలి దగ్గర్నుంచి వుత్తర మొకటొచ్చింది. ప్రతీ యేడూ మే మిద్దరం శలవు పెట్టి మా స్నేహితు లిదర్నీ చూసొస్తూ వుంటాం."

"వెరిగుడ్. వెళ్ళిరా ! ఈ పరీక్ష రోజుల్లో నువ్విక్కడుండటం కూడా నా వొంటికి మంచిదికాదు. అమ్మతో చెప్పావా ?

"నీ ఆజ్ఞకూడా తీసుకెళ్ళమంది.

"ఇందులో నా ఆజ్ఞా నా సలహా ఏముంది ! నన్ను ఆపడానికింకా నా కధికారం రాలేదు. నా పరీక్షలయి పోయేలోగా తిరిగొచ్చెయ్యి. తర్వాత నీతో బోలెడు పనుంది."

"మరయితే నే వెళ్లొస్తాను. ఈ లోగా వుత్తరాలుకూడా రాయ దల్చుకోలేదు. నీకు సమాధానం రాయడానికి కూడా తీరుబడి వుండదు కనుక. సరే యింక బుద్ధిగా చదువుకో... గుడ్‌లక్.

11

లలిత ప్రయాణాని కొక గమ్య స్థానం లేదు. తన భవిష్యత్తును గురించి ఇంకా ఏమీ ఆలోచించ లేదు. ప్రస్తుతం తన మనశ్శాంతి కోసం ఓ స్నేహితురాలి దగ్గరకు ప్రయాణ మయింది. రైల్లో మూడో తరగతి పెట్లో కూర్చుంది. అది ఆడవాళ్ళపెట్టె. జన సమ్మర్దంతో రద్దీగా వున్నా తను కూర్చున్న సీటుమీదా, ఎదురుగుండా వున్న సీటుమీదా పక్కలు పరచుకుని యిద్దరు యువతులు పడుకున్నారు. ఓ మూలనుంచి మూలుగు ఆరంభ మయింది. ఆ యువతు లిద్దరూ విసుక్కోవడం మొదలెట్టారు.

"మళ్ళీ మొదలెట్టింది మూలుగు."

"ఏదో మూల పడుండక ఈ కడుపుతో వూరేగడ మేమిటి చెప్పు !"

"ఇక్కడే కానొప్పిస్తే ఏంచేస్తుం దే"


ఇంతలోనే ఆ మూలుగు వినబడుతున్న మూలనుంచే ఐదారు సంవత్సరాల కుర్రాడు ఏడుపు మొదలెట్టేడు.

'సరే యింక నేం ! ఆ కుర్రవెధవ కూడా ఏడుపు మొదలెట్టేడు. ఈ రాత్రి మనం నిద్రపోయినట్టే."

"ఎంతదూరం వస్తారో."

"రైలెంత దూరం వెడితే అంత దూరం వస్తారు. చూడు ఆ కింద ఎలాపడి దొర్లుతున్నదో. వాళ్ళకేం టిక్కెట్లు బాధలేదుకదా !"

రహస్యంగా మాట్లాడుకుంటున్న ఈమాటలు లలిత వింది. బాధలో వున్నవాళ్ళకి సాధ్యమయినంత పరిచర్య చేయడమే ఉద్యోగ ధర్మమయిన లలితకి ఆ మాటలు వింటుంటే చాలా అసహ్యమేసింది. లేచి రెండోవరస సీటు కింద దొర్లుతూ మూలుగుతున్న స్త్రీ దగ్గర కెళ్ళింది. నిండు గర్భవతి.



పక్కనున్న కుర్రాడు భయపడి ఏడుస్తున్నాడు. లలిత కుర్రాణ్ణి చేర దీసి ఆమెను ఆదరంగా పలకరించింది.

"లక్ష్మీపురం వెళ్ళాలి తల్లీ. ఇడిగో టిక్కట్లు. రెక్కాడితేగాని డొక్కాడని దరిద్రురాల్ని. బయల్దేరడం ఆలస్య మయింది. ఆ భగవంతుడి దయెలాగుందో !" అంది ఆమె లేని ఓపిక తెచ్చుకుని.

"పాపం ! శ్రీదేవిగారి ఆస్పత్రికి కాబోసు !" అంది అక్కడున్న మరో ప్రయాణీకురాలు.

తన హేండ్ బేగ్‌లోంచి ఓ మాత్ర తీసి ఆవిడ కిచ్చి మంచి నీళ్ళు తాగించి, ఆమె బుజం తట్టి "నీకేం భయం లేదు. ఇంకో మూడుగంటల ప్రయాణం. నేను నీ కూడా వచ్చి ఆస్పత్రిలో చేర్పిస్తాను. ధైర్యంగా వుండు" అనేటప్పటికి ఆ స్త్రీ కన్నీళ్ళతో లలిత పాదాలు చేత్తో స్పృశించబోయింది. లలిత ఆ కుర్రాణ్ణి తీసుకుని తను ఆక్రమించుకున్న సీటులో కూర్చోబెట్టి తను నిలబడింది. ఆ యిద్దరు యువతులూ యిదంతా చూసి చిన్నబుచ్చుకుని పక్కలు ముడుచుకుని లలితకి కూడా చోటిచ్చారు.

"మీ రిద్దరే వస్తున్నారెంబాబూ... మొగాళ్ళెవరూ కూడా రావటం

లేదూ ?' అడిగింది లలిత కుర్రాణ్ణి బుజ్జగిస్తూ.

'లేదు. మొన్న దీపావళి ముందర మా నాన్న చచ్చిపోయేడు.' అన్నాడు కుర్రాడు చక్రాల్లా కళ్లు తిప్పుతూ.

లలిత పక్కన కూర్చున్న యువతి బుట్టలోంచి తీసి రెండరటి పళ్ళు కుర్రాడి చేతిలో పెట్టింది. ఆతృతగా తినడం మొదలెట్టాడు. లలిత అడిగింది.

'మీ నాన్న ఏం చేసేవాడు.'

'మా నాన్న పెద్ద టైలర్. టిప్ టాప్ టైలరింగ్ కంపెనీ మా నాన్నదే. మా వీధిలో యిం జనీరు గారికి కూడా చొక్కాలూ పంట్లాంలూ మా నాన్నే కుట్టేవాడు' అన్నాడు అరటిపళ్ళతో రెట్టించిన సంతోషంతో. లలిత ప్రేమతో కుర్రాడి తల నిమిరింది.

కాస్సేపటికి కుర్రాడు తూగుతూ వుండటం చూసి పక్కనున్న ఆవిడ తన పక్క మీద పడుకోమంది. కుర్రాడు పడుకోగానే లలిత చెయ్యి పట్టుకుని 'క్షమించండి. ఇందాకా తెలివి తక్కువగా ఏదో వాగాము' అంది.

'తప్పు మనది కాదమ్మా. సమాజానిది. దిక్కులేని దౌర్భాగ్యుల్ని చూసి జాలిపడటానికి బదులు అసహ్యించుకోడం నేర్పింది. కుష్టు రోగుల్ని చూసినా, ముష్టివాళ్ళను చూసినా అసహ్యించుకుంటాం. దానికి కారణం కుష్టురోగమన్నా, దరిద్రమన్నా మనకి భయం' అంది లలిత.

'మీకెంత జీవితానుభవం వుంది కనకనే యిలాంటి ఆపదలో వాళ్ళకి ఉపకారం చెయ్యడానికి సాహసించారు.'

'నేను చేసిందేమీ లేదు. ఇది నా విధి. చిన్నప్పుడే నా తల్లితండ్రులు పోయారు. అప్పట్నుంచి ఈ లోకమే నన్నాదరించింది.'

'సహాయం చెయ్యకలిగీ కూడా అహంభావంతోటీ అజ్ఞానంతోటీ సహాయం చెయ్యని మాకు బాగా బుద్ధి చెప్పారు. ఈ పది రూపాయలు కుర్రాడి చేతులో వుంచండి. ఏ విధంగానైనా యీ డబ్బు వాళ్ళకి ఉపయోగపడితే కొంతవరకూనైనా భగవంతుడు మమ్మల్ని క్షమిస్తాడు.'

లక్ష్మీశ్వరపురం రోడ్ స్టేషన్‌కు లక్ష్మీశ్వరపురం పది మైళ్ళు. లలిత, తల్లీ కొడుకుని తీసుకుని కూలీ చేత సామాన్లు పట్టించుకు స్టేషన్ బయటకొచ్చేటప్పటికి రాత్రి ఒంటిగంటయింది. రాత్రి బస్ సర్వీసు లేదనీ, అవసరమైతే గుర్రబ్బండిమీద వెళ్ళాలి, లేకపోతే స్టేషన్‌లో పడుకుని ఉదయం బస్‌లో వెళ్ళాలని అక్కడి వాళ్ళు చెప్పారు. ఉదయం వరకూ ఆ మెని స్టేషన్‌లో వుంచడం అపాయం అని గ్రహించింది లలిత. ప్రమాదమయినా సరే గుర్రబ్బండి మీద రాత్రికి రాత్రి తీసుకెళ్ళడానికే

నిశ్చయించుకుంది. ఒట్కా వాళ్ళతో బేరమాడుతుంది.

జట్కా స్టాండ్ ఎదురుగా ఒక ప్లిమత్ కారు ఆగి వుంది. డ్రైవరు ఎవరి కోసమో నిరీక్షిస్తూ వున్నాడు. రైలు వెళ్ళిపోడానికి కూత కూసింది. డ్రైవరు ఇంక తిరిగి వెళ్ళిపోడానికి నిశ్చయించుకుని, ఇంతలోకే లలితను చూసి, కారు అక్కడకు తీసుగొచ్చి ఆపి 'ఎందాకా వెళ్ళాలి' అని అడిగేడు లలితని.

లలితకి ప్రాణం లేచివచ్చింది. లక్ష్మీశ్వరపురం అర్జెంటుగా వెళ్ళాలని, తీసుకెడితే కావల్సిన డబ్బిస్తానని బతిమాలింది. 'డబ్బుకేం లెండి. ఎక్కండి. నేనటే వెడుతున్నా, అక్కడే దించేస్తాను.' అని తలుపు తీశాడు. తల్లీ పిల్లాడు వెనక సీట్లో ఎక్కారు. లలిత ముందు సీట్లో కూర్చుంది. కారు వూరి పొలిమేర దాటిన తర్వాత డ్రైవర్ కూని దీర్ఘాలుతీస్తూ, వెకిలి చూపులు చూస్తూ, లలితమీద చెయ్యి వెయ్యడానికి ప్రయత్నిస్తూంటే, లలిత యిది గమనించనట్టుగా, దూరంగా జరిగి ఓర్పుతో వూరుకుంది. కారు రెండు మూడు మైళ్ళు వెళ్ళిన తర్వాత ఒక నిర్మానుష్యమైన ప్రదేశంలో ఆపేశాడు. కారెందుకాగిపోయిందని లలిత అడిగింది. 'ఛీ ...ఛీ ... ఎదవ కారు. ఎప్పుడూ ఏదో ఓ ట్రబులే! ఇంజను హీటెక్కిపోయింది కొంచెం చల్లారగానే వెడదాం' అంటూ లలిత వైపు జరిగి చెయ్యి పట్టుకున్నాడు. లలిత అనుమానం బలపడింది. వెనకాల మూలుగు కూడా ఎక్కువయింది. డ్రైవర్ చెయ్యి వదిలించి 'చూడు మిష్టర్. ఇంతవరకూ మాట దక్కించేవ్. వెనకాలావిడ ప్రసవించడానికి సిద్ధంగా వుంది. కొన్ని నిమిషాల్లో పురుడు రావచ్చు. త్వరగా తీసుకెళ్ళకపోతే యీ కారే ఆవిడ పురిటిల్లు' అంటూ తలుపు తీసి వెనక సీట్లోకి వెళ్ళే ప్రయత్నంలో వుంది.

'ఈ కార్లోనా! ముందర నా నౌకరీ ఊడుద్ది. ఎదవ ముండ పురిటికెడుతుందని నాకేం తెలుసు. అదేదో రోగమనుకున్నాను. సరే దిగండి. అళ్ళనికూడా దింపెయ్యండి. ఇలా అడ్డపడి నడిచి పోయారంటే ఓ అర మైలు దూరంలో పద్మాపురం ఊళ్ళో సత్రం వుంది. దిగండి, దిగండి. పెద్ద దొరసానుల్లా కారెక్కారు.'

'శ్రీదేవిగారి హాస్పటల్‌కి తీసుకెడతానని మాటయిచ్చేవు. మాట దక్కించి నీకెంత డబ్బుకావాలో చెప్పు. ముందరే యిస్తాను.'

'డబ్బా గిబ్బా జాన్తానయ్ యిక్కడ డబ్బిస్తావ్. అక్కడికెళ్ళేక నలుగురితో చెప్పి చెప్పుదెబ్బలు తినిపిస్తావ్. లేకపోతే కాస్సేపిక్కడే ఆగండి. తిరుగు జట్కాలోస్తాయ్.'

'ఇదుగో మిష్టర్ ... నామాట విను కారు స్టార్ట్ చెయ్యి. నువ్వు కబుర్లు చెప్పినంత సేపు పట్టదు. మమ్మల్ని తీసుకెళ్ళడానికి. నా బొందిలో ప్రాణం వుండగా యీ

నడిరోడ్డుమీద వాళ్ళని కారు దిగనివ్వను. వెర్రివెర్రి వేషాలేసి ఆలస్యం చేశావా, యీ కార్లోనే ఆవిడకి పురుడు వచ్చేస్తుంది" అని బెదిరించింది.

అదేదో నేనూ చూస్తానంటూ దిగి కారు వెనక తలుపుతీసి కుర్రాణ్ణి జబ్బట్టుకులాగి దింపేసేడు. దూరంగా జట్కాబండి వస్తున్న శబ్దం విని మరింత కంగారుగా సామాన్లన్ని బయటు పారెయ్యడం మొదలెట్టాడు. లలిత కారు స్విచ్ తాళం చెవులు లాగేసి "యిప్పు డెక్కడి కెడతావో వెళ్ళు. ఆ కనబడే జట్కాబండి రానీ. నీ సంగతి కనుక్కుంటా" నంటూ బలంకొద్దీ రోడ్డంట పరిగెట్టడం మొదలెట్టింది. ఆ సామాన్లు అలాగే వదలేసి డ్రైవర్ గత్యంతరం లేక లలితని వెంబడించాడు. డ్రైవర్కి పట్టుపడగానే చేతులో వున్న తాళం గుత్తి గిరవాటెట్టేసింది. డ్రైవర్ లలితని లెంపమీద కొట్టి "కొని తెచ్చుకున్నాను యదవ తద్దినం" అంటూ తాళం వెతుక్కుంటూ వున్నాడు. ఎంతకీ కనబడ లేదు చీకట్లో.

ఈలోగా జట్కాకూడా అక్కడి కొచ్చి ఆగింది. అందులోవున్న యువకుడు బేటరీ లైట్ చేత్తోపట్టుకునే "దాసూ" అని కేకేసేటప్పటికి డ్రైవర్ గజగజ వణకిపోతూ "బాబుగారూ మీరా! రైలెళ్ళేవరకూ చూచి తమరు రారనుకుని బయల్దేరొచ్చేశాను" అన్నాడు చేతులు జోడించుకుని.

"అంచేత నాకారు టాక్సీ కింద తిప్పుతావా? రాస్కెల్! రైల్లోంచి కాస్త ఆలస్యంగా దిగడంవల్ల నీ దుర్మార్గం బయటపడింది. ఇప్పుడిక్కడేం చేస్తున్నావ్!"

"ఈ మహాతల్లి నచ్చితాళం గిరాటెట్టేసిందండి. వెతుకుతున్నాను."

"గిరవాటెట్టడమేమిటి! నాన్ సెన్స్! మీ రెవరు. ఏమిటీ ఏంతా" అంటూ లలితకేసి తిరిగాడు.

"క్షమించండి. పారేసింది నా పెట్టె తాళం చెవులు కారు స్విచ్కీ నా దగ్గరే వుంది. ఈ దుర్మార్గుడి కథ దార్లో చెబుతాను. ముందర దయుంచి శ్రీదేవి హాస్పటల్కి చేర్చండి. వెనక సీట్లో డెలివరీకి సిద్ధంగా ఓ పేషెంటు వుంది" అంది లలిత.

"అరెరె! కారెక్కండి. ఇప్పుడే వస్తా". నంటూ డ్రైవర్ చొక్కా కాలర్ పట్టుకుని ఫెడీ ఫెడీ మని రెండు లెంపకాయలు కొట్టి బండి వాడితో "ఈ వెధవని బండెక్కనివ్వకు, యింటికి నడిచి రానీ" అనేసి కారుకేసి పరిగెత్తేడు.

"డాక్టర్ శ్రీదేవి నడుపుతున్న కాశీనాధ్ వైద్య సదనం చేరేటప్పటికి రాత్రి రెండు గంటలయింది. కార్లోంచి దిగిన యువకుణ్ణి చూసి హాస్పటల్ పరిచారికలు దణ్ణాలు పెడుతూ వినయ విధేయతలతో నిలబడ్డారు. పేషెంట్ని లోపల చేర్చమని చెప్పి తను డాక్టర్ శ్రీదేవిని తీసుకురావడానికి వెళ్ళేడు.

ఆవరణలోనే శ్రీదేవి బంగళా కూడా వుంది. లలిత అవిణ్ణి సురక్షితంగా లోపల ప్రవేశపెట్టి వరండాలో కొచ్చేటప్పటికి, అతను శ్రీదేవిని, వెంటపెట్టుకు వచ్చాడు. మరేం భయపడొద్దని ధైర్యంచెప్పి శ్రీదేవి లోపలికెళ్ళింది.

'ఆ పరిస్థితిలో మీరు చూపెట్టిన ధైర్యం, సమయస్ఫూర్తి తలచుకుంటే మిమ్మెల్నెలా అభినందించాలో తెలియటం లేదు' అన్నాడా యువకుడు. అతని వయస్సు ముప్ఫయ్యేళ్లుంటాయి. అతని మాటల్లో ప్రతిధ్వనించే విద్యా, సంస్కారం అతని రూపానికి మరింత వన్నెతెచ్చాయి.

'ఆ పరిస్థితులే ఆ మొండి ధైర్యాన్నిచ్చే యనుకుంటాను.'

'మా డ్రైవర్‌వల్ల మీకు కలిగిన అవమానానికి వాడి తరఫున క్షమార్పణ చెప్పుగుంటున్నాను.'

'సమయానికి మీ రొచ్చి రక్షించారు. నా ధన్యవాదాలు. మీ మేలెన్నటికి మరిచిపోను' అంటూ కృతజ్ఞత తెలియ చేసింది లలిత.

అతను వెళ్ళిపోగానే పెట్టితాళం బద్దలుకొట్టి, తన నర్స్ యూనిఫారం వేసుకుని శ్రీదేవికి ఎదురయ్యింది.

'ఏమిటీ నువ్వు నర్సువా?' అంది ఆశ్చర్యంగా శ్రీదేవి.

'అవును డాక్టర్. వైజాగ్‌లో పని చేస్తున్నాను. శలవుమీద వున్నాను.'

'మరి మీ అమ్మని యింతదూరం తీసుకొచ్చేవేళ అందులోనూ ఇంత ఆలస్యంగా. అక్కడే చేర్పించలేక పోయావా.'

'క్షమించండి. ఆవిడ మా తల్లి కాదు. రైల్లో నిస్సహాయంగా వెడుతూవుంటే పరిస్థితని చూసి, కూడా తీసుగొచ్చేను. అంతకంటె వాళ్ళను నేనెరగను.'

'చాలా మంచిపని చేశావమ్మా. నిజంగా 'ఎడిత్ కేవల్'ని జ్ఞాపకం తెచ్చేవు. నీలాంటి అసిస్టెంట్ నాకు దొరికితే నాకృషి సార్థకమౌతుంది' అంటూ లలితని శ్రీదేవి అభినందించింది.

'నే చేసిం దేమీలేదు. ఆయన సమయానికి వచ్చి మా మాన ప్రాణాలు రక్షించేరు.'

'ఆయన ఎవరో కాదు. డాక్టర్ గిరిధర్ కుమార్. మా వూరి జమీందారుగా రబ్బాయి. ఈ హాస్పటల్ ధర్మకర్తల్లో ఒకరు. మొన్ననే ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చాడు. అతని మాత్రం చెయ్యడంలో ఆశ్చర్యంలేదు.'

12

పరీక్షలు దగ్గరకి రావడంచేత మెడికల్ కాలేజీ విద్యార్థులందరూ చదువుల్లో పడ్డారు. కాలేజీలో కొత్త ప్రొఫెసర్‌నినియమించినసందర్భంలో అతనికి స్వాగత మివ్వడానికి విద్యార్థి సంఘం సంకల్పించింది. ఆ కార్యభారం వేణూ పద్మలమీద పడింది.



ఈ కార్యక్రమం చర్చించటానికి వేణూ, రఘూ, పద్మయింటికివచ్చారు.

'అకొచ్చే ప్రొఫెసర్ ఎలాంటివాడో, ఎప్పుడు దిగుతాడో, ఎక్కడ దిగుతాడో ఏమీ తెలియకుండా ఈ అహ్వానమేమిటి?' అని అడిగింది పద్మ.

'నిన్న ప్రిన్సిపాల్ దగ్గర్నుంచి కబురొచ్చింది మూడురోజుల క్రితం డాక్టర్ గిరిధర్ కుమార్ ని ప్రొఫెసర్‌గా వేసినట్టు గవర్నమెంట్ ఆర్డర్సు వచ్చేయిట. ఈ మధ్య కాలేజీకి వెళ్ళలేదు కనక యీ సంగతింకా మనకి తెలీలేదు. రేపు పేపర్లో ఎలాగా పడుతుంది.'

'ఏమంటాడు ప్రిన్సిపాల్.'

'రేపు వుదయం జాయినింగ్ రిపోర్టిస్తానని వైరిచ్చాడుట. అంచేత పొద్దున్న కాలేజీకి వచ్చి అయన్ని కలుసుకుని సాయంత్రం విద్యార్థి సంఘం తరఫున ఆహ్వాన సన్మానం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నాడు.'

'ప్రొఫెసర్‌కి సన్మానం గురించి ప్రిన్సిపాల్ కలగజేసుకోవడమేమిటి?'

'అసలు రహస్య మేమిటంటే అతనంటే ప్రిన్సిపాల్‌కి చాలా యిష్టంట. విద్యార్థులతో పరిచయం చేసుకోవాలని ఆయన అన్నాట్ట. ఈయన ఏర్పాటు చెయ్యమని సలహా యిచ్చేడు.

'సరే అయితే ఏం చేద్దామంటావు.'

"సాయంత్రం మీటింగూ, చిన్న అల్పాహార విందు. మీటింగ్ సంగతి నే చూసుకుంటాను. విందు సంగతి మన బకాసురుడు, రఘు చూసుకుంటాడు. నీకు కారుంది కనక అందర్నీ పిలవడం సంగతి నువ్వు చూడు."

ఇలా మాట్లాడుకుంటూ వుండగానే పోర్టికోలో కారాగింది. అందులోంచి ఓ యువకుడు టిప్‌టాప్‌గా దుస్తులు వేసుకుని, చేతులో కెమెరా, బైనాక్యులర్స్, థర్మోఫ్లాస్క్, వాటర్ బాటిల్ పటుకాలన్ని పట్టుకుని, దిగి శశిని పలకరించాడు. శశి గుమ్మంలో రెండు రాళ్ళు పేర్చి అడ్డంగా కర్రపెట్టి దాన్ని బంతితో పడగొట్టడానికి ప్రయత్నిస్తూ వుండగా ఆయన కారు రావడం దాని టైరు కర్రమీద కెక్కి కర్ర విరిగిపోడం జరిగాయి.

"అరెరె! నువ్విక్కడ ఆడుకుంటున్నావని తెలిస్తే కారు దూరంగా ఆపి వుందును" అన్నాడా ఆగంతకుడు నొచ్చుకుంటూ.

"మీకారిక్కడే ఆగుతుందని తెలిస్తే నేనే యివన్నీ దూరంగా పేర్చుకుందును" అంది శశి కరుగ్గా.

"చంద్రశేఖర్రావు గారింట్లో వున్నారా?"

"లేరండి."

"ఎప్పుడొస్తారు?"

"రేపు."

"ఊళ్ళో లేరన్నమాట."

"అన్నమాట."

"నువ్వు చంద్రశేఖర్రావుగారమ్మాయివేనా?"

"అవునండి. నాతో మీ కేమయినా పనుందా?"

"ప్రస్తుతం లేదు. ముందు ముందు వుండొచ్చు."

శశి మాటలు అప్పటికే శృతి మించేయని గ్రహించి పద్మ కలుగజేసుకుని అతన్ని లోపలి కాహ్వానించింది. వేణూ రఘూ లిద్దర్నీ పరిచయంచేసి "మీరు అపరిచితులు కాబట్టి రెట్టించవల్సివస్తూంది. నాన్నగారు రేపు వస్తారు. మీ రెటువంటి మొహమాటు పడకండి" అంది.

వెరీ స్వీట్ ఆఫ్ యు. చంద్రశేఖర్రావుగారికి యిద్దరు అందమైన కూతుళ్ళున్నారని విన్నాను కాని, చూసే అదృష్టం యీవాడే కలిగింది. ఇంతకూ మీ రందరూ మెడికోస్ అన్నమాట. మీకు పరీక్షలు దగ్గర కొస్తున్నా యనుకుంటాను. చాలా తీరుబడిగా కూర్చున్నారు. నా పేరు కుమార్. మీ నాన్నగారితో ఒక విషయంలో సలహా అడుగుదామని వచ్చాను. ఊఁ...మీ కాలేజీ విశేషాలు చెప్పండి" అంటూ గుక్క తిప్పుకోకుండా చిరపరిచితుడులాగా మాటల్లోకి దిగేడు.

శశి, ఆయన సామాన్లన్నీ అతిథుల కోసం ప్రత్యేకంగా వున్న గదిలో సర్దించి వరండామీద కొచ్చింది. నౌకరు స్నానానికి అన్నీ సిద్ధం చేసేనని చెప్పగానే అతను లేస్తూ నేను పది నిమిషాల్లో వచ్చేస్తాను. వెళ్ళిపోకండి. థేంక్స్ అంటూ లోపలికెళ్ళాడు.

హాలీవుడ్ స్టార్‌లాగ దిగేడే! అంది శశి.

"హాలీవుడ్ నుంచి కాకపోయినా కేంబ్రిడ్జినుంచో ఆక్స్‌ఫర్డ్ నుంచో వచ్చి వుంటాడు" అన్నాడు వేణు.

"ఈయనెవరో నాకు తెలీదు. ఈయనకీ నాన్నగారికీ వున్న పరిచయం అంతకంటే తెలీదు. మొహమాటు పడతాడేమో దయుంచి మీ రిద్దరుకూడా యిక్కడే ఈరాత్రి భోజనం చేద్దురుగాని, కాదనకండి, లోపలికెళ్ళి ఏర్పాటు చేస్తాను" అంటూ సమాధానం కోసమైనా ఎదురుచూడకుండా లోపలికెళ్ళింది పద్మ.

కుమార్ వయస్సు ముప్ఫయికి, ముప్ఫైఐదుకీ మధ్య నున్నాయి. అందమైన విగ్రహం. అతని వేషభాషల్లో పాశ్చాత్య నాగరికత ప్రతిబింబిస్తూంది. చదువూ, సంస్కారం వున్నట్టు అతని మాటలే చెబుతాయి. అతను వచ్చి గంటే అయినా వాళ్ళందరి అభిమానం చూరగొన్నాడు. రాజకీయాల దగ్గర్నుంచీ ప్రేమ వివాహాల వరకూ ఎన్నో అంశాలు సంభాషణలో దొర్లిపోయాయి అన్నింటిలోనూ ఖచ్చితమైన అభిప్రాయాలు యిచ్చి, వాటిని సహేతుకంగా సమర్థించుకోవడం మూలంగా అతనంటే గౌరవభావం ఏర్పడింది.

"మీరేం చేస్తున్నారో తెలుసుకోవచ్చా" అంటూ సవినయంగా వేణు అడిగేడు, భోజనాలయిన తర్వాత మళ్ళీ హాల్లో సోఫాల్లో కూర్చుంటూ.

"ఇంకా ఏమీ చెయ్యటం లేదు. విదేశాల్లో చదువు పూర్తిచేసుకు వచ్చాను. ఇంక ఏదైనా చెయ్యాలన్న సమస్యతోటే చంద్రశేఖర్రావుగారి సలహా కోసం వచ్చాను. అంచేత నేనేం చెయ్యదలచుకున్నానో కొద్ది రోజుల్లో మీకు చెబుతాను" అన్నాడతను నవ్వుతూ వేణూ పక్కనే కూర్చుంటూ.

"సరే పద్మా, మేం వెడతాం. రేపు సాయంత్రమే కాలేజ్‌లో కలుసుకుంటాం. పొద్దున్నే హాస్టల్సూ లాడ్జిలు చుట్టబెట్టి వీలయినంతమంది సాయంత్రం పోగడేలాగ చూడు" అన్నాడు వేణు.

"అసలు రేపు మీ కాలేజ్‌లో ఏమిటీ విశేషం?" అడిగాడు కుమార్.

"అఁ... ఏముందీ, మా ప్రాణాలకి రేపు కొత్త ప్రొఫెసర్ దిగుతున్నాడు ఆయనకిఆహ్వానం ఏర్పాటు చెయ్యాలట అది ప్రిన్సిపాల్ గారి సలహా. ఆ తద్దినం కాస్తా రేపు సాయంత్రం కాని పూర్తవదు. అంతవరకూ పరుగెత్తడం, గెంతు వెయ్యడం మాకు తప్పదు." అన్నాడు రఘు, ఆ రోజు చదువు పోయిందన్న ఉడుకుమోతుతనంతో.

వేణు చెప్పిన విషయాలన్నీ విని "ఇంతకీ మళ్ళీ రేపు రావటం లేదని టెలిగ్రాం కాని మీ ప్రిన్సిపాల్ కిచ్చాడేమో కనుక్కోండి. తీరా తద్దినానికన్నీ ఏర్పాట్లు చేసిన తర్వాత భోక్త లేకపోయినట్టవుతుంది." అని సలహా యిచ్చాడు

"సాయంత్రం మీటింగూ, చిన్న అల్పాహార విందు. మీటింగ్ సంగతి నే చూసుకుంటాను. విందు సంగతి మన బకాసురుడు, రఘు చూసుకుంటాడు. నీకు కారుంది కనక అందర్నీ పిలవడం సంగతి నువ్వు చూడు."

ఇలా మాట్లాడుకుంటూ వుండగానే పోర్టికోలో కారాగింది. అందులోంచి ఓ యువకుడు టిప్‌టాప్‌గా దుస్తులు వేసుకుని, చేతులో కెమెరా, బైనాక్యులర్స్, థర్మో ఫ్లాస్క్, వాటర్ బాటిల్ పటకాలన్నీ పట్టుకుని, దిగి శశిని పలకరించాడు. శశి గుమ్మంలో రెండు రాళ్ళు పేర్చి అడ్డంగా కర్ర పెట్టి దాన్ని బంతితో పడగొట్టడానికి ప్రయత్నిస్తూ వుండగా ఆయన కారు రావడం, దాని టైరు కర్రమీద ఎక్కి కర్ర విరిగిపోడం జరిగాయి.

"అరెరె! నువ్విక్కడ ఆడుకుంటున్నావని తెలిస్తే కారు దూరంగా ఆపివుందును" అన్నాడా ఆగంతకుడు నొచ్చుకుంటూ.

"మీకారిక్కడే ఆగుతుందని తెలిస్తే నేనే యివన్నీ దూరంగా పేర్చుకుందును" అంది శశి కరుగ్గా.

"చంద్రశేఖరరావు గారింట్లో వున్నారా?"

"లేరండి."

"ఎప్పుడొస్తారు?"

"రేపు."

"ఊళ్ళో లేరన్నమాట."

"అన్నమాట."

"నువ్వు చంద్రశేఖరరావుగారమ్మాయివేనా?"

"అవునండి. నాతో మీ కేమయినా పనుందా?"

"ప్రస్తుతం లేదు. ముందు ముందు వుండొచ్చు."

శశి మాటలు అప్పటికే శృతి మించేయని గ్రహించి పద్మ కలుగచేసుకుని అతన్ని లోపలి కాహ్వానించింది. వేణూ రఘూ లిద్దర్నీ పరిచయం చేసి "మీరు అపరిచితులు కాబట్టి రెట్టించవల్సివస్తూంది. నాన్నగారు రేపు వస్తారు. మీ రెటువంటి మొహమాటు పడకండి" అంది.

వెరీ స్వీట్ ఆఫ్ యు. చంద్రశేఖరరావుగారికి యిద్దరు అందమైన కూతుళ్ళున్నారని విన్నాను కాని, చూసే అదృష్టం యీవాళే కలిగింది. ఇంతకూ మీ రందరూ మెడికోస్ అన్నమాట. మీకు పరీక్షలు దగ్గర కొస్తున్నా యనుకుంటాను. చాలా తీరుబడిగా కూర్చున్నారు. నా పేరు కుమార్. మీ నాన్నగారితో ఒక విషయంలో సలహా అడుగుదామని వచ్చాను. ఊc...మీ కాలేజీ విశేషాలు చెప్పండి" అంటూ గుక్క తిప్పుకోకుండా చిరపరిచితుడులాగా మాటల్లోకి దిగేడు.

శశి, అయన సామాన్లన్నీ అతిథుల కోసం ప్రత్యేకంగా వున్న గదిలో సర్దించి వరండామీద కొచ్చింది. నౌకరు స్నానానికి అన్నీ సిద్ధం చేసేనని చెప్పగానే అతను లేస్తూ "నేను పది నిమిషాల్లో వచ్చేస్తాను. వెళ్ళిపోకండి. థేంక్స్" అంటూ లోపలికెళ్ళాడు.

"హాలీవుడ్ స్టార్‌లాగ దిగేడే!" అంది శశి.

"హాలీవుడ్ నుంచి కాకపోయినా కేంబ్రిడ్జినుంచో ఆక్స్‌ఫర్డ్ నుంచో వచ్చి వుంటాడు" అన్నాడు వేణు.

"ఈయనెవరో నాకు తెలీదు. ఈయనకీ నాన్నగారికీ వున్న పరిచయం అంతకంటే తెలీదు. మొహమాటు పడతాడేమో దయుంచి మీ రిద్దరుకూడా యిక్కడే ఈరాత్రి భోజనం చెద్దురుగాని, కాదనకండి. లోపలికెళ్ళి ఏర్పాటు చేస్తాను" అంటూ సమాధానం కోసమైనా ఎదురుచూడకుండా లోపలికెళ్ళింది పద్మ.

కుమార్ వయస్సు ముప్పయికీ, ముప్పైఐదుకీ మధ్యనున్నాయి. అందమైన విగ్రహం. అతని వేషభాషల్లో పాశ్చాత్య నాగరికత ప్రతిబింబిస్తూంది. చదువూ, సంస్కారం వున్నట్టు అతని మాటలే చెబుతాయి. అతను వచ్చి గంటే అయినా వాళ్ళందరి అభిమానం చూరగొన్నాడు. రాజకీయాల దగ్గర్నుంచీ ప్రేమ వివాహాల వరకూ ఎన్నో అంశాలు సంభాషణలో దొర్లిపోయాయి. అన్నింటిలోనూ ఖచ్చితమైన అభిప్రాయాలు యిచ్చి, వాటిని సహేతుకంగా సమర్థించుకోవడం మూలంగా అతనంటే గౌరవభావం ఏర్పడింది.

"మీరేం చేస్తున్నారో తెలుసుకోవచ్చా" అంటూ సవినయంగా వేణు అడిగేడు, భోజనాలయిన తర్వాత మళ్ళీ హాల్లో సోఫాల్లో కూర్చుంటూ.

"ఇంకా ఏమీ చెయ్యడం లేదు. విదేశాల్లో చదువు పూర్తిచేసుకు వచ్చాను. ఇంక ఏదైనా చెయ్యాలన్న సమస్యతోటే చంద్రశేఖరరావుగారి సలహా కోసం వచ్చాను. అంచేత నేనేం చెయ్యదలచుకున్నానో కొద్ది రోజుల్లో మీకు చెబుతాను" అన్నాడతను నవ్వుతూ వేణూ పక్కనే కూర్చుంటూ.

"సరే పద్మా, మేం వెడతాం. రేపు సాయంత్రమే కాలేజ్ లో కలుసుకుంటాం. పొద్దున్నే హాస్టల్సూ లాడ్జిలు చుట్టబెట్టి వీలయినంతమంది సాయంత్రం పోగడిలాగ చూడు" అన్నాడు వేణు.

"అసలు రేపు మీ కాలేజ్‌లో ఏమిటీ విశేషం?" అడిగాడు కుమార్.

"ఆc... ఏముందీ, మా ప్రాణాలకి రేపు కొత్త ప్రొఫెసర్ దిగుతున్నాడు ఆయనకిఆహ్వానం ఏర్పాటు చెయ్యాలట. అది ప్రిన్సిపాల్ గారి సలహా. ఆ తద్దినం కాస్తా రేపు సాయంత్రం కాని పూర్తవదు. అంత వరకూ పరుగెత్తడం, గొంతు వెయ్యడం మాకు తప్పదు." అన్నాడు రఘు, ఆ రోజు చదువు పోయిందన్న ఉడుకుమోతుతనంతో.

వేణు చెప్పిన విషయాలన్నీ విని "ఇంతకీ మళ్ళీ రేపు రావటం లేదని తెలిగ్రాం కాని మీ ప్రిన్సిపాల్ కిచ్చాడేమో కనుక్కోండి. తీరా తద్దినానికన్నీ ఏర్పాట్లు చేసిన తర్వాత భోక్త లేకపోయినట్టవుతుంది." అని సలహా యిచ్చాడు

కుమార్. ఆ సలహా అందరికీ నచ్చింది. అప్పుడే బయల్దేరి ప్రిన్సిపాల్ యింటికెళ్ళి రేపటి ప్రోగ్రాం సంగతి చర్చించడానికి నిశ్చయించుకుని అందరూ లేచారు. అక్కడ నుంచి రెండో ఆట సినిమాకి వెళ్ళడానికి, ఆ ఒక్కరాత్రి తన కోసం త్యాగం చెయ్యమని కుమార్ బతిమాలేడు. కాదనలేక అందరూ కలిసి అతని కార్లోనే బయలుదేరారు.

వేణూ, పద్మ ఘూల వెనక్కాల నిలబడి ప్రిన్సిపాల్ ఆనందరావుకి నమస్కరించేడు కుమార్. "హల్లో డాక్టర్ కుమార్! యింకా ఎవరో అనుకున్నాను. చూశావా. మావాళ్ళు దేవాంతకులు. వూళ్లో అడుగెట్టగానే పట్టుకున్నారు రేపొద్దున్న జాయినవడానికి ఆఫీసుకొచ్చాక పరిచయం చేద్దామని వీళ్ళని రమ్మన్నాను, అని ప్రిన్సిపాల్ కరస్పర్శ చేస్తూంటే వీళ్లు ముగ్గురూ నిర్ఘాంతపోయి ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు

"వాళ్ళు నన్ను వెతకక్కర్లేకుండానే వాళ్ళచేతుల్లో యిరుక్కున్నాను" అన్నాడు కుమార్.

"ఓ గాడ్! చంద్రశేఖర్రావుగారింట్లో దిగేవన్న మాట. అవును మరచేపోయాను. మీ నాన్నగారు ఆయనా ప్రాణస్నేహితులు. మీ నాన్నగారు బతికున్నప్పుడు వారానికోసారి లక్ష్మీపురం నుంచి ఇక్కడికొచ్చి చంద్రశేఖర్రావుగారితోనూ, నాతోనూ ఒక్క రోజయినా క్లబ్‌లో గడపకపోతే ఆయనకి తోచేదికాదు" అన్నాడాయన పూర్వపరిచయాల్ని గుర్తుచేస్తూ.

"మీ సలహా ననుసరించే యీ వుద్యోగాన్ని అంగీకరించాను. చంద్రశేఖరరావుగారి ఆశీర్వచనం కూడా తీసుకుందామని వెడితే ఆయనలేరు. అయినా నిర్మొహమాటంగా ఆ యింట్లోనే దిగాను."


"మొహమాటమెందుకూ! ఎలాగా ఆ యింట్లో వుండవల్సినవాడివే. అదే మీ నాన్నగారి ఆశయంకూడా" అంటూ భావయుక్తంగా పద్మకేసి చూసి నవ్వాడు.

తర్వాత మాటల సందర్భంలో ఆ శ్మనుంచి విదేశాలలో చదువుకుని ఈ మధ్యనే అతను తిరిగి వచ్చినట్టూ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌గా వున్నప్పుడు ఆంధ్ర మెడికల్ కాలేజీలో అతను పాత విద్యార్థి అని తెలిసింది.

అందరూ శలవు తీసుకుని లేస్తుండగా డాక్టర్ కుమార్ వీపుమీద ప్రేమతో చరుస్తూ "తంతే బూర్లె గంపలో పడ్డట్టు నీకిక్కడ తోచదేమోనని భయపడకుండా మంచి జట్టులో పడ్డావు" అంటూ అభినందించాడు ప్రిన్సిపాల్.

'బూర్లె గంపా గార్లెగంపో కాని వీళ్ళు ముగ్గురూ కలిసి రేపు నా తద్దినానికేర్పాట్లు చేస్తున్నారు" అన్నాడు కుమార్ ఛలోక్తిగా.

(సశేషం)



ఎర్ర చీర

విశాలాక్షి గుండెలు గుబగుబలాడాయి!! పంజాబ్ మెయిల్ నెప్పుడూ చూడకపోయినా, ఆ శబ్దాన్ని వినకపోయినా, ఆ సమయంలో ఆమె గుండెల చప్పుడలాగే వుందని ఎవరైనా భావిస్తారు! ఆమే అలాగే అనుకుంది.

అలా... వశంతప్పి కొట్టుకున్న గుండెలతో తన రూమ్‌లోకి వచ్చి తలుపు భళ్ళునవేసి, చేతిలో సగం నలిగిన కాగితాన్ని టేబిలుమీదికి విసిరి, గుండెలమీద చేతులు పెట్టుకుని రెండు నిమిషాలలాగే వుండిపోయింది విశాలాక్షి.

కాస్త భయం, గాభరా తగ్గాక

వెళ్ళి టేబిల్ మీద కాగితాన్ని చేతిలోకి తీసుకుని దానివంకచూసి "ఎంత ధైర్యం అతనికి?" అనుకొంది. మరీ ఆలస్యమై పోతుందని మనసు తొందర పెట్టడం ప్రారంభించాక, వణికేవణకని చేతుల్తో కాగితాన్ని విప్పింది విశాలాక్షి...

"చూడండి... చెయ్యకూడని పనులు చెయ్యడమంటే మనుషుల కిష్టం...

ఇలా ఓ అందమైన అమ్మాయికి వుత్తరంరాసి, ధైర్యంగా అందజేయడం తప్పని నాకు తెలుసు...

... ఐనా ఆలోచనల్ని ఆపుకోలేకా, మనసుని జయించలేకా రాస్తున్నాను...

గరల్స్ హాస్టల్లో చివరి రూమ్‌లో మీ రుంటున్నారుకదూ? మీరూమ్‌కి కుడిపక్కనున్న కిటికీలోంచి ఎదుర్గా చూస్తే ఒక తెల్లని మేడవుంది... ఆ మేడమీద గదివుంది... ఆ గదిలో నేనున్నాను... కొద్దికాలం క్రితం వరకూ, యూనివర్సిటీలో ఎమ్మే చదివాను... ఈ మధ్యనే ఎమ్మే సెకండ్ క్లాసులో ప్యాసయినట్టు యూనివర్సిటీ వాళ్ళు డిక్లేర్ చేశారు...

ఈ వూళ్ళో చాలాకాలం నించీ వుంటున్నా, ఈ గదికి నే నొచ్చి రెణ్ణెల్లే కావస్తుంది. ఆ వచ్చిన రోజునే మిమ్మల్ని మీ రూమ్ కిటికీలోంచి చూశాను. అంతకంటే... మీ రావేళ కట్టుకున్న ఎర్రచీరతో చూశాననడం బాగుంటుంది.

...ఎర్రని తెల్లిన్ చీరంటే నాకెంతో ఇష్టం. సంతోషమంత... ఆప్యాయమంత ఇష్టం... ఇంకా ఎక్కువ... చెప్పలేనంత ఇష్టం...! ఆవేళ మీకు తెలియకుండానే... అటూ ఇటూ కదలాడే ఎర్రచీరతో బాటు మిమ్మల్ని చూశాను... ప్రపంచాన్నీ, నన్నూ, అన్నిటినీ, అందర్నీ మర్చిపోయి, ఆలోచనల్నీ, అంతరంగాన్ని, పనుల్ని పక్కకు నెట్టేసి మరీ చూశాను...

ఎప్పుడూ ఎన్నడూ ఎరగని ఊహాతీతమైన భావాలు నన్నావేళ చుట్టుముట్టేయి...

ఎర్రని అందమైన దానిమ్మ గింజలమధ్య మల్లెపువ్వులు అమర్చినట్లున్న మీరు ఆ రోజే నా హృదయంమీద చెరగని ముద్ర వేశారు.

ఆ తరువాత... ఎప్పుడూ మీ కోసం, మీతోబాటు ఎర్రచీరకోసం వెతికిన కళ్ళు రెండు మూడు మార్లు మాత్రం సంతృప్తిని పొందాయి!

మిమ్మల్ని ప్రేమించానని, మీ రే రోజూ కలల్లో కొస్తున్నారనీ పిచ్చిపిచ్చిగా రాయడం నా కిష్టం లేదు... కాని ఎర్రచీర కట్టుకున్న మీ రంటే మాత్రం నాకు... ప్రాణం కన్న ఎక్కువ!

కనీసం మీ ముఖ పరిచయమైనా నాకు లేదు. ఐనా మీ రంటే...

రేపు ఆదివారం రాత్రి ట్రెయిన్‌లో నేను ఇంటర్వ్యూ కని బొంబాయి వెళ్ళిపోతున్నాను. ఈ వూరిలో నాకు మిగిలిపోయిన కోరిక యీ ఒక్కటే!

ఆఖరుసారి మిమ్మల్ని ఎర్రచీరలో చూద్దాం... ... అందుకే ఆదివారం సాయంత్రం ఆరు గంటలకి ఆ చీర కట్టుకుని, వీధి కొస్తారు కదూ...! మీరు మీ ఫ్రెండ్స్‌తో వచ్చినా నా కభ్యంతరం లేదు... కాని మన సారా ఎర్రని చీరతోబాటు మిమ్మల్ని చూద్దాం నా ఆఖరి ఆశ...

మరో విధంగా భావించరనే తలుస్తాను...

మీ పేరు తెలియక పోవడంవల్లే ఎలా సంబోధించాలో తెలిసింది కాదు. క్షమించండి...

చక్రవర్తి."

● ● ●

ఉత్తరం చదవడం పూర్తిచేసి, నిట్టూర్చింది విశాలాక్షి.

ఏమాలోచించాలో, ముక్కూ మొహం, పేరూ తెలియని 'అతని' గురించి ఏమనుకోవాలో ఆమెకి తెలీలేదు.

తల నొప్పిగా వుందని క్లాసు నుంచి హాస్టల్‌కి వచ్చేస్తూంటే హాస్టలెదురుగా వున్న తెల్ల మేడలోంచి పదేళ్ళ పనిపిల్లవచ్చి ఆ కాగితాన్నిచ్చి "మీ కిచ్చేయమన్నారు" అనేసి మాటైనా వినకుండా వెళ్ళిపోయింది. అదృష్టవశాత్తూ రోడ్డుమీద జనం ఎక్కువ మందిలేరు. ఉన్న వాళ్ళెవరూ దీన్ని గమనించలేదు. ఆ కాగితాన్ని పారేద్దామనుకుంది విశాలాక్షి. కాని చేతులురాలేదు. ఎందుకో చదవాలనిపించింది... వణికే చేతుల్తో, కదిలే గుండెల్తో గబగబా రూమ్‌కివచ్చి వుత్తరం చదివేసింది. విశాలాక్షి...!

ముచ్చటగా ముద్దొస్తున్న గులాబీ రంగు కాగితంమీద నల్లటి ఇంకులో శ్రద్ధగా అందంగా అమర్చినట్లున్న అక్షరాలన్నిటినీ చదివేసింది విశాలాక్షి...

విశాలాక్షి కెవరూ ఇలాంటివుత్తరాన్నికాని... ఇంతకుమించిన ప్రేమ లేఖల్నిగాని ఇప్పటిదాకా రాయలేదు...

ఇరవైయేళ్ళ విశాలాక్షికి అనుభవం మొదటిసారి.

కథల్లో ఎక్కువసార్లు, కలల్లో తక్కువసార్లు ఇలా చదివింది, చూసింది విశాలాక్షి. కాని నిజ జీవితంలో విశాలాక్షి కెవరూ ఇలాటి వుత్తరాన్ని ఆమెను మెచ్చుకుంటూ రాయలేదు. "ఇరవైయేళ్ళ వయసుండీ, పట్నంలో బీ ఎస్సీ చదువు

శ్రీరంగం రాజేశ్వరరావు

తున్న విశాలాక్షికి... తెల్లని విశాలాక్షికి... ఎవరూ వుత్తరం రాయనే లేదా? ... ఉహు ... రాసే వుంటారు' అని చాలామందికి అనిపించవచ్చు ఐనా విశాలాక్షికి అనుభవం కొత్త... కారణం ... విశాలాక్షి వయసులో నేవున్నా... పట్నంలో చదువుతున్నా, తెల్లగా వున్నా, అంతబావుండదు...

అలాగని విశాలాక్షి అనాకారి కాదు... కాని అ లేని అనాకారి తనానికి అబ్బాయిల్ని పిచ్చెక్కించే ప్రేమలేఖ రాయడానికి పురిగొల్పే శక్తిలేదు. అందుకే విశాలాక్షి కొన్నాళ్ళు బాధపడేది...

తను పి. యు. సీ లో వుండగానే, తన క్లాస్‌మేటు సరస్వతికి తమ సీనియర్ వుంగరాల జుత్తబ్బాయి ప్రేమలేఖ రాసినప్పుడూ... ఫస్టియర్‌లో వున్నప్పుడు పక్క రూమ్‌లో వున్న అరుణని దేవానంద్ లాటబ్బాయి ప్రేమించి సినిమాలకీ, పిక్నిక్కులకీ తీసుకెళ్ళినప్పుడు. విశాలాక్షికి దాదాపు ఏడుపొచ్చింది.

అందర్నీ అందరూ కాపోయినా, ఎందరో చాలామంది అమ్మాయిలని అబ్బాయిలూ, అబ్బాయిల్ని అమ్మాయిలు ప్రేమిస్తున్నారు ... 'కాని తన్నెవరూ ప్రేమించరేం...?' అని కించపడేది విశాలాక్షి. అఖరికి 'ఛ! నే నంతందంగా వుండను కాబోలు...' అని సమాధాన పరుచుకుని, అప్పటికి నిట్టూర్చి ... ఓపికున్నంత వరకూ విచారించేది ప్రేమించడానికి చాలినంత అందంలేని విశాలాక్షి...

కాని ఇన్నాళ్ళకు...మూల పడేసిన వీణ నెవ్వరో తీసి ప్రమోగించినట్టూ, తంత్రులు సరిచేసినట్టూ ఐంది...

విశాలాక్షి తలనొప్పి పోయింది... విశాలాక్షి మనసిప్పుడు చాలా సంతోషంగా వుంది. 'ఆ అబ్బాయి, తనను ప్రేమిస్తున్నాడు కాబోలు. ప్రేమించకపోతే అలా ఎందుకు రాస్తాడు??'

ఇన్నాళ్ళకు తనను ఒక అబ్బాయి ప్రేమిస్తున్నాడు. విశాలాక్షి అద్దం దగ్గిరికి వెళ్ళి అద్దంలో చూసుకుంది...

తన కళ్ళల్లో తనకే తెలియని కాంతి, అప్రయత్నంగా మెరిసిన చిరునవ్వులో, ఏవో అందాలూ...

'నేనూ అందంగానే వున్నాను' అనుకుంది విశాలాక్షి. మోడైన హృదయం చిగిర్చిన విశాలాక్షి.

అరే! అసలు సంగతి తను మరిచిపోయింది. రేపే ఆదివారం...

ఇంతకూ ఆ ఎర్రచీర తనది కాదు. తన రూమ్‌మేట్ సరళది. రెండు మూడుసార్లు సరదాగా తనేముచ్చటపడి కట్టుకొంది. ఎర్ర చీరంటే తనకూ ఇష్టమే...

ఇప్పుడు ఎర్రచీరంటే తనకి మరీ యిష్టం...

ఫరవాలేదు... రేపు సరళనడిగి తీసుకోవచ్చు...

అసలింతకీ ఆ వుత్తరం సరిగ్గా తనకే ఎలా ఇచ్చాడో అపనిపిల్ల...?

పొద్దున్న గదిలోంచి ఏ చీర కట్టుకు వెళ్ళానో చూసుంటాడతను... మళ్ళీ వచ్చేదాకా పాపం వేచి వుంటాడు కాబోలు...!'

తనకోసం ఇంత శ్రమించిన ఒక మగప్రాణి వుందంటే విశాలాక్షికి చాలా సంతోషంగా వుంది... చెప్పలేనంత... ఎవరూ ఊహించలేనంత సంతోషంగా వుంది.

విశాలాక్షి కుర్చీలో కూర్చుని వుత్తరం మరోమారు చదివింది, దాన్ని జాగ్రత్తగా పెట్టోదా చేసి, మళ్ళీ కూర్చొని ఏదో ఆలోచించ నారంభించింది... చల్లనిగాలి వీస్తుండగా ఇరవైయేళ్ళ విశాలాక్షి మనసులో ఈ ప్రపంచంలో ఎవరూ సాధించలేని విజయం సాధించినంత సంతోషం కలగ నారంభించింది.

• • •

ఉదయం ఎనిమిది గంటలకు నిద్ర లేచిన విశాలాక్షి 'ఆదివారం వచ్చేసింది' అనుకొంది సంతోషంగా ఆరాటంగా ...

ఆమె మనసులో ఇప్పుడు ఆకాశమంత సంతోషం వుంది. ఆమె ఆలోచనలో సముద్రమంత ఆరాటముంది. గబగబా కాలకృత్యాలు ముగించుకొని పుస్తకంచేత్తో పట్టుక్కూర్చొంది విశాలాక్షి...

'ఏమిటోయ్! ఇవాళా చదువే? మార్నింగ్ షోకి పోదాం రారాదూ' అంది సరళ ...

విశాలాక్షి ఏదో చెప్పేంతలో బయట అడుగుల చప్పుడు వినబడింది. ఇంతలో వార్డెన్ గదిలోకి వచ్చింది.

'అమ్మాయీ! విశాలాక్షీ... మీ అన్నయ్య గాబోలు విజయనగరం నుంచి వచ్చారు ... నిన్ను చూడాలట. కింద విజిటర్స్ రూమ్ లో వున్నారు రా!' అంది.

'ఉండవోయ్ మళ్ళీవస్తాను' అని సరళతో చెప్పేసి క్రిందకి వెళ్ళింది విశాలాక్షి.

'ఏవమ్మా! బావున్నావా?' అన్నాడు కింద గదిలో కూర్చున్న అన్నయ్య.

'ఊఁ' అంది విశాలాక్షి.

'సుభద్రమ్మగారికి బొత్తిగా కనపడ్డం మానేశావుట' అన్నాడు రామారావు.

సుభద్రమ్మ రామారావు అత్తగారు. రామారావ్ విశాలాక్షన్నయ్య.

వాళ్ళంటే విశాలాక్షికి అసహ్యం. మనుషులకొద్దీ, ఆప్యాయత మాటల్లో కొలిచి మరీవాలకబోస్తారు...

అవిసకీ మిగతా వాళ్ళకి ... విశాలాక్షంటే అసూయా, కోపం ... హాస్టల్లో వుంటూ చదువుకుంటున్నందుకూ, పోకిరీ వేషాలేస్తుందని అభిప్రాయం వున్నందుకూ...!

'అమ్మ నాన్నల దగ్గర్నుంచి వుత్తరాలొస్తున్నాయా?' అన్నాడు రామారావు.

సందడిగా వుంది... చంటిపిల్లల దగ్గర్నుంచి, చరమదశ ఎంతో దూరంగా లేనివాళ్ళ వరకూ అందరూ గాలినీ, ఆనందాన్నీ ఆస్వాదిస్తున్నారు...

విశాలాక్షి తొందరగా పార్కులోకి ప్రవేశించింది. టైము ఆరున్నరైంది. చీకటి వెలుగు ఒకే సరిహద్దును చేరుకున్నట్టున్నాయి! ప్రకృతికి ఇద్దరు కవలపిల్లలు పుట్టినట్టు వెలుగు చీకటి - కలసి ఒకేలాగున్నాయి!

ఒక్కసారి విశాలాక్షికి దూరంగా లీలగా ఎర్రచీర కనబడింది.

'ఔను! సందేహంలేదు. ఆమె సరళే!! అనుకుని గబగబా సరళ వద్దకు నడిచింది విశాలాక్షి.

'సరళా...!

'హల్లో విశాలా? మధ్యాహ్నం ఏమైపోయావోయ్! నీకోసం చూసి చూసి, మా వాళ్ళతో వాళ్ళింటికెళ్ళి ఇలా వచ్చేశాను. పోనీలే ఏమైతేనేం వచ్చావుగా?' అంది సరళ అందంగా నవ్వుతూ.

విశాలాక్షి మనసక్కడ లేదు...

అతను... ...అతన్నెలా పోల్చుకోడం?

తనే ఎర్రచీర కట్టుకోవాల్సిన వ్యక్తినని ఎలా చెప్పడం? ఎలా...? ఇప్పుడె ?...

'ఏయ్ విశాలా! ఏమిటాలోచిస్తున్నావ్?' అంది సరళ. విశాలాక్షి ఉలిక్కిపడి సరళ కేసి చూసింది,

ఎర్రచీరలో సరళ ధగధగా మెరిసిపోతోంది. తనలాగే రెండు జడలు. దాదాపు తనంతే పొడుగు... విశాలాక్షి మనసులో ఏదో అవ్యక్తమైన ఆలోచన మెరిసింది. ఎడం కన్నొక్కసారి అదిరింది...'

ఛీ ఛీ... ... ...ఇసకా, పార్కు, సముద్రం... ...మనుషులూ, అన్నీ అందరూ అదిరారు...!!!

'ఏయ్! అదిసరేకాని ఓ చిన్న గమ్మత్తు చెప్పనా అంది' సరళ.

'ఊఁ' అంది మనసుని స్వాధీనపర్చుకోడానికి ప్రయత్నిస్తూ విశాలాక్షి.

'ఇందాక... నేను మా కజిన్స్‌తో బీచి కొచ్చినప్పుడు అంటే వాళ్ళూ ఇప్పుడిక్కడే వున్నారనుకో!' అంటూ నాలుగడుగుల దూరంలో కూచున్న మరో ఇద్దరమ్మాయిల్ని చూపించింది సరళ.

'వాళ్ళతో మాట్లాడుతున్నాను. ఇంతలోకి ఎవడో బ్రూట్ దగ్గరగా వచ్చి, మాట్లాడబోయాడు. మళ్ళీ మానేశాడు. చూస్తే పెద్దమనిషిలాగున్నాడని 'ఏమి'టని మామూలుగా అడిగాను. అప్పుడు ఏమన్నాడో తెల్సా—

'ఎర్రచీరలో మీరెంతో బావున్నారు. నా మాట కొట్టేయకుండా ఇలా వచ్చినందుకు చాలా థాంక్స్. జీవితాంతం మిమ్మల్ని మర్చిపోలేను. మీ పేరుకూడా చెబితే కృతజ్ఞుణ్ణి' అనింకా ఏదో అనబోయాడు.

'ఆఁ! అప్పుడేమైంది?' అడిగింది విశాలాక్షి కంగారుగా... ఆమె మనసులో అప్పుడే ఎవరో వెయ్యి డైనమైట్లు ముట్టించారు...

'ఏముందీ— మర్యాదగా మాట్లాడు మిస్టర్! పిచ్చిగా వాగవద్దని ఇంకా బాగా చీవాట్లుపెట్టి పంపించాను... మా కజిన్స్‌కూడా బాగా దులిపేశారనుకో! వెంటనే వెనక్కి చూసుకుంటూ వెళ్ళిపోయాడు పాపం ...' అని వెంటనే 'ఏయ్! అడుగో వాడే!' అంది పార్కుపైనున్న కిల్లీకొట్టు కేసి చూపిస్తూ సరళ.

విశాలాక్షి కంగారుగా అటు చూసింది.

అప్పుడే టర్నింగ్ తిరిగి ఎర్రటి ఇంజన్‌తోవున్న ఏదో నంబరు బస్సు ఆగింది. పార్కుపైన కిల్లీకొట్టు దగ్గర్నుంచి తెల్లటి పాంట్‌లో నల్లటి సిల్కు షర్ట్ టక్ చేసిన ఓ ఆకారం దిగులుగా, నీరసంగా — బస్‌వైపు నడిచింది.

'వాడే! బ్రూట్. ఆ నల్లషర్టు..' అంది సరళ.

విశాలాక్షికి పరిగెత్తుకువెళ్ళి అతని చేతులు పట్టుకు ఆపాలనిపించింది.

అన్నీ వివరంగా చెప్పేసి క్షమాపణ కోరుకోవాలనిపించింది. అప్రయత్నంగా కళ్ళవెంట నీళ్ళు కారి అరిపోయాయి విశాలాక్షికి. వెంటనే సరళ వెనక్కి వెళ్ళిపోయింది.

'ఏమోయ్. ఏమైంది?' అంది సరళ విశాలాక్షివైపు తిరుగుతూ...

సరళ ఎర్రచీర పైట గాలికి విలాసంగా ఎగురుతోంది... ఎగురుతోన్న ఎర్ర పైటలోంచి, మెల్లగా కదిలిన బస్సు స్వప్న శిఖరంలోంచి జారిపోయిన యదార్థంలాగ కనిపించింది విశాలాక్షికి. విశాలాక్షికి కన్నీళ్ళాగలేదు...

ఆమెతోపాటు ఆమె మనసు కార్చిన కన్నీళ్ళలో మధురమైన భావాలన్నీ తడిసి ఎటో కొట్టుకుపోయాయి! హృదయంలో లెఖ్ఖలేనన్ని డైనమైట్లు బద్దలవుతున్నాయి. అంతా పీడకలలు లాగ... అందరూ శత్రువుల్లాగ... సైనేడులో ముంచిన కత్తుల్లాగా కనబడుతున్నారు ... సముద్రమంతా తన మీదకే కొట్టుకొచ్చినట్లయింది.

'అరరే! ఇదేమిటి విశాలా? కన్నీళ్ళు!' అంది సరళ. దీనంగా సరళవైపు చూసింది విశాలాక్షి.

సరళ కట్టుకున్న ఎర్రచీర, కన్నీళ్ళలోంచి రక్తపుముద్దలా కనిపించింది విశాలాక్షికి... ...

□□□

చందాదారులకు మనవి

పాత చందాదారులు తిరిగి చందా పైకం పంపేటప్పుడు మీ చందా నంబరు, అడ్రసు వివరంగా వ్రాసి మాతో సహకరించ ప్రార్థన.

నాంచారమ్మ

"ఏపని చెప్పినా ఇంతేకదా! మీకు చెప్పేబదులు నే చేసుకుంటేనే నయం. ఈ కూరలు పశువులు తినడానికా మనం తినడానికా? పండు దొండకాయలు ... ముదర బెండకాయలు. అయ్యయ్యో! ఈ వంకాయలనిండా గింజలు. కూర వండుతాను. తింటారో, మీ నెత్తిన రుద్దుకుంటారో ఏదో చెయ్యండి నాకు తెలీదు. నే నిక ఈ సంసారం చెయ్యలేను. ఓ ముద్దూ ముచ్చటా లేదు. పైగా గొడ్డుచాకిరీ......"

కాసేపు నిశ్శబ్దం. మళ్ళీ 'ఎంత కాలమై ముచ్చట పడుతున్నాను... ఆ సరోజ కొనుక్కుంది కాశ్మీర్ సిల్కు చీర. అలాటి దొకటి కొనితెండి అంటోంటే ఆ నారచీర నా ముఖాన కొట్టేయి కట్టుకొని విహరించమని. అంతేలెండి. ఎవరికెంత రాసి వుందో అంతే — అందరూ మనలాగే ఉంటున్నారా? అకాంతం దాని మొగుడు, సాయంత్రం అయ్యే సరికల్లా టింగురంగా అని చక్కర్లు కొడతారు — పోనీ, మీ తోటి గుమాస్తా చలపతి, వాడి పెళ్ళాన్ని చూడండి. మనకన్న ఏమీ బావుకోటం లేదుకదా? పెళ్ళాం వెంట లేకుండా ఎక్కడికీ కదలడు. అలా విరగబడి పోతారు. ఈ చీని చీనాంబరాలు, రత్నాభరణాలతో నేను, మీ దివ్య సుందర విగ్రహాన్ని వెంటేసుకు బయల్దేరుతే వెయ్యి కళ్ళు చాలవ్!'

ఇక్కడ భోరున ఏడుపు. 'నా కని విరగడైపోతే చాలని మా అమ్మ, నాన్న మీకు కట్టబెట్టేరు — దానికి బదులు నే పుట్టినప్పుడే నా పీక నులిమి పారేసుంటే తీరిపోను.'

ఏడుపుకూడా ఆగిపోయింది. గిన్నెలు, చెంబులు వంటింట్లోంచి ధన్ ధన్ మంటున్నాయి.

ఆ ఇంట్లో ఉదయమే చిన్న ప్రళయం ఆరంభమయింది. ఆ మాట లంటున్నది ఓ స్త్రీ మూర్తి అని పాఠకులు గ్రహించే ఉంటారు. ఆమె పేరు నాంచారమ్మ. నాంచారమ్మ అనగానే పాఠకులకు రూక్ష వీక్షణాలు, చెదిరిన జుత్తు, రెండు వందల పౌన్లు బరువు, ఓ అరడజను పిల్లలతో ఒక మధ్య వయస్కురాలు కళ్ళకు కట్టడం సహజం.

కాని అది పొరపాటు. ఈమె ఇరవై ఏళ్ళ అందమైన చిన్నది. ఎర్రగా, పొడుగ్గా, నాజూగ్గా ఉంటుంది. 'ఈ ముఖంలోని అందం అంతా మాలోనే ఇముడ్చుకున్నాం. చూసేరా...' అని చాటేటట్టుండే పెద్దకళ్ళు.

వరదాచారి వీధి వరండాలో గోడ కానుకుని కూచున్నాడు. ఒడ్డూ పొడుగూ గల విగ్రహం. తలమీద ముందుసగం భాగం జుత్తు తీయించేశాడు. తక్కినజుత్తు పొడుగ్గా పెంచి వెనక్కి ముడివేశాడు. నుదుటనామం పెట్టుకున్నాడు. ముఖంలో చురుకుదనం లేదు. కళ్ళు శాంత స్వభావాన్ని చాటుతున్నాయి. కొందరు మనుష్యుల్ని చూడగానే, 'వీడిచేత దమ్మిడీ ఖర్చులేకుండా పనిచేయించుకోవచ్చు' ననిపిస్తుంది. వరదాచారి ముఖం ఆ కోవకి చెందుతుంది. ఉతికిన పంచకట్టుకొని బనియన్ తొడుక్కున్నాడు. వయస్సు ముప్ఫై దగ్గర దగ్గర. కోమటి గుమాస్తా ఉద్యోగం.

ఇల్లు పూరిల్లు, మట్టిగోడలు. నిమ్మళంటు గచ్చు. ఇటు ప్రక్కదొక బ్రాహ్మణ కొంప. అటు ప్రక్కనొక సందు. ఆ పక్కనే ఒక డ్రయివరు ఇల్లు. డ్రయివరు తెల్లవారుఝామున పోయి ఏ రాత్రికో వస్తాడు. కొన్ని కొన్ని రాత్రులు లారీతోసహా పై ఊళ్లో ఉండవలసి వస్తుంది. పడుచుపెళ్ళాం, పేరు రత్తి. నల్లగా ఉంటుంది. కాని మహా సొంపుగా నవ్వగలదు. ఎప్పుడూ నవ్వుతున్నట్టే ఉంటుందా ముఖం, మొగుడిచేత తాపులు తినేప్పుడు తప్ప. ఎదురుగా ఒక కోమట్ల ఇల్లు వుంది. దుకాణం ఇల్లూ ఒకటే. ఆ ఇంట్లో దుఃఖానికి అంతులేదు రోజూ ఆ ఇంట్లో రాగాలాపన జరుగుతూనే ఉంటుంది. ఎప్పుడో పోయిన తల్లికోసం, విధవ అక్కగారు, అందరూ పడుకునేవేళ దూనుకొని ఏడుపు లంకించుకుంటుంది. పిల్లల వస్తువులు కాని, చిల్లరడబ్బులు కాని ఎక్కడన్నా పడిపోయినప్పుడు ఇంట్లో రాగాలూ, పెడబొబ్బలూనూ.

వీళ్ళ ఇంట్లో దుఃఖం ఎలా ఆ వీధిలో అందరికీ చిరపరిచితమో, అలాగే నాంచారమ్మ కోపమూను. అది మామూలయిపోయింది. అందుకే ఉదయాన్నే ఆవిడ పెంకు లెగిరేటట్టు భర్తమీద విరుచుకుపడి కేకవేస్తున్నా రోడ్డుకి పోయే ఒక్కరూ అటు

వై. రఘునాథరావు

చూడడంలేదు. ఎవరిగొడవలు వాళ్ళకున్నాయి. అదీకాక 'ఈ ఇంటి లక్షణమే ఇంత' అనుకునే స్థితికి వచ్చేసింది వ్యవహారం.

వరదాచారి మౌనంగా కూర్చున్నాడు వీధిలో తిరుగాడే జనాన్ని చూస్తూ. దుకాణానికి పోయేందుకు మరోగంట సమయం ఉంది. ఈవిడ ఈ గొడవేదో తగ్గించి కాస్త వండి పడేస్తే నాలుగు మెతుకులు నోట్లో వేసుకొని కొట్టుకి పోతాడతను.

తన పెళ్ళయి మూడేళ్ళయింది. పెళ్ళయిన మొదటి ఆరు నెలలూ బాగానే గడిచింది. కాస్త పాత పడగానే ఏదో ఓ మిషమీద తప్పు లెంచడం, అసంతృప్తి తెలియచెయ్యడంతో ఆరంభమై రాను రాను ఈ స్థితికి వచ్చింది. తను భార్యను ఒక్కనాడూ ఒక చెడుమాట అనలేదు. ఆమె కోరిక లేవో తను తీర్చగలిగినంత మట్టుకు తీర్చేడు. తనకు స్తోమత లేనప్పుడు ఊరుకున్నాడు. అంతకన్నా తను మాత్రం ఏం చెయ్యగలడు? ఏ భర్త మాత్రం ఏం చెయ్యగలడు? అయినా ఎందుకని ఇలా ప్రవర్తిస్తోందో తన కర్థం కాదు. తనని చూడగానే ఎందుకా రుసరుస? ఇంటి కెవరొచ్చినా వాళ్ళతో బాగానే మాట్లాడుతుంది!

రోజూ ఉదయాన్నే పంచాంగం చెప్పే తిరపతి శాస్త్రి వీధంటపోతూ, వేగం తగ్గించి, ఆగుదామా వద్దా అని కాస్త తటపటాయించి అనుమానంగా ఆచారి దగ్గర కొచ్చేడు. లోనుంచి తుఫాను వీస్తోనే ఉంది. అయినా శాస్త్రిగారు తడబడకుండా ఒక్క వెకిలినవ్వు నవ్వి ప్రశ్నించారు. "ఏం ఆచారిగారూ! ఇంకా కొట్టుకివేళ అవనట్టుంది." అని.

అదో అర్థంలేని ప్రశ్న. వేళయితే ఇంటిదగ్గరెందుకుంటాడు? అయినా ఆప్రశ్న వేస్తూనే ఉంటాడు శాస్త్రి.

వరదాచారి విరాగిలా ఒక చిరునవ్వు చింది ఊరుకున్నాడు.

శాస్త్రి ఆచారి వేపు జాలిగా చూశాడు. తనకి ఇదొక అర్థంకాని సమస్య. చక్కనిపిల్ల! మొగుడికేమయినా తక్కువయిందా? ఆ జుత్తు ముడివేసుకున్నాడే కాని క్రాపింగు పెట్టుకుని, సూటూ బూటూ వేసుకున్నాడంటే రాజకొడుకులా ఉంటాడు. తిండికీ బట్టకీ లోపంలేదు. మరెందుకీ రాద్ధాంతం? ఈవిడెందుకిలా రోజూ నోరు పారేసుకుంటుంది? ఏమో! అంతా ఆ పరమాత్ముడికే తెలియాలి. ఇది కేవలం కర్మఫలం తప్ప వేరుకాదు అని నిశ్చయించుకున్నవాడై శాస్త్రి ఆచారి వేపు చెయ్యిచాచేడు. జేబులోంచి పొడుం డొక్కు తీసి ఆచారి శాస్త్రి చేతిలో పడేశాడు. శాస్త్రి ఒక పెద్ద పట్టుపట్టి, పొడుం డొక్కు తిరిగి అందించి ఏదో ప్రశ్నించబోయి తమాయించుకొని లేచాడు.

"సరే. మళ్ళీ కలుద్దాం" అన్నాడు. ఆచారి తల ఊపాడు. పంచాంగం





కట్టు పట్టుకొని శాస్త్రి నిష్క్రమించాడు.

నాంచారమ్మ నోరు ఇంకా ఖాళీ గానే వుంది. భర్త పుట్టింటివారి నందరినీ ఒక దులుపు దులుపుతోంది.

ఆచారి మౌనంగా, శాంతంగా కూర్చున్నాడు. ఆ వాడలో ఉండే జనం అంతా ఎవరిపనులకి వారు పోగా వీధి నిర్మానుష్యంగా ఉంది. అదే సమయాన, ఎదురుగావున్న కోమట్ల ఇంటికి బియ్యంకోసం వెళ్లిన రత్తమ్మ తిరిగివస్తూ గోడకి చేరబడి కూచున్న ఆచారిని చూసి జాలిగా చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వు కామె బుగ్గలు సొట్టబోయేయి. బొద్దుగా, పొట్టిగా, నిగనిగలాడే రత్తమ్మ మహాసొంపుగా నవ్వింది. ఆ నవ్వుకి ఆమె కళ్ళు మెరిసేయి. మెరిసే కళ్ళు ఓ కొత్త అందాన్ని పుంజుకున్నాయి.

ఆచారి రత్తమ్మకేసి చూసి తల దించుకున్నాడు. అతడి ముఖం ఎర్రబడింది.

నాంచారమ్మ అంటోంది 'ఈ సంసారం నే చెయ్యలేను. మీరే

ఖర్మాన పోతాతో పోండి. నేనేదో సుఖ్మో, గొడ్మో చూసుకుంటాను.'

ఆచారి మెల్లగా వంచిన తల పైకెత్తేడు. రత్తమ్మ ఆ జాగాలో అలాగే నిల్చుని మళ్ళీ ఆ జాలినవ్వే నవ్వింది. ఆచారి చరాలున లేచేడు. లేచి, విసవిస లోనికి వెళ్ళి భార్య ముఖంమీద ముఖంపెట్టి అరిచేడు. 'ఆ చచ్చేదేదో వేగంగా చావరాదూ? ఒకరిపీడ ఒకరికి వదుల్తుంది.'

నాంచారమ్మ బిక్క చచ్చిపోయింది. ఇన్నాళ్ళూ ఎదురు పలికి ఎరుగని ఈ మనిషికి ఇవాళ ఎక్కడిదీ ధైర్యం? ఇతనికి పిచ్చికాని ఎత్తలేదు కద! ఆమె తమాయించుకొని అంది.

'ఔను. నా పీడ ఎప్పుడు విరగడౌతుందా అనే కదూ చూస్తున్నారు? నాకు తెలుసులెండి. నే చస్తే ఒక ముద్దరాలిని కట్టుకొని ఊరేగుదామని చూస్తున్నట్టుంది. నే నివాళ చెబుతున్నాను వినండి. నా ఖర్మకాలి నేను మిమ్మల్ని చేసుకున్నాను కాని మీలో ఏం చూసి ఏ ఆడది మిమ్మల్ని కట్టుకుంటుంది?'

ఆచారికి ఆవేశం ఎంత హఠాత్తుగా వచ్చిందో, అంత హఠాత్తుగా మళ్ళీ చల్లారి పోయింది. ఠాణాలో జమాను ఎనిమిది గంటలు వేసేడు. ఇహ దుకాణానికి పోవాలి. ఇవాళ తిండి పెడుతుందన్నమాట కల్ల. బనియనుమీద వదులు చేతుల లాల్చీ తొడుక్కొని ఓ తువ్వాలుగుడ్డ భుజాన వేసుకొని ఆచారి వీధిలోకి పోయేడు.

సాయంత్రం ఏడుగంటల కల్లా ఇంటికి చేరుకొనే ఆచారి ఆరోజు తొమ్మిదయినా రాలేదు. నాంచారమ్మకి అర్థంకాలేదు. ఇతగాడు మధ్యాహ్నం భోజనానికికూడా రాలేదు. పోనీ అదెక్కడో తినేసేడనుకున్నా ఇంతవరకూ ఇంటికి రాకపోవడానికి ఏం కారణం?

ఇవాళ తన భర్త ప్రవర్తన తమాషాగా వుంది. తను ఏమన్నా, కుక్కిన పేనులా పడివుండే మనిషికి ఆ వెర్రి కోపం ఎలా వచ్చింది? ఇంతవరకూ ఇంటికికూడా రాలేదు తన ప్రవర్తనలో ఏమన్నా తప్పు వుందా అని ఆలోచించిందామె. దివిటీ పెట్టి చూసినా ఎక్కడా తనలో కాని తన ప్రవర్తనలో కాని లోపం అగుపడలేదు. తప్పెప్పుడూ అతనిదే. కోరికలుండడం తనదా తప్పు? ఓ మంచి చీర కొనుక్కోవాలని, ఈనాటికన్నా మెడలో ఓ గొలుసు వేసుకోవాలని కోరుకోడం తన తప్పు కాదు. అవి తీర్చలేక పోవడం అతనిది తప్పు. ఒక ముద్దూలేదు ముచ్చటా లేదు. ప్రేమ ఒలకబోస్తే సరా? ఎందుకా చప్పి ప్రేమ కబుర్లు, ఓ చిన్న కోరికన్నా తీర్చలేక పోయాక? ఒకనాడు పెళ్ళయిన కొత్తలో వీధంట మల్లెపూవులు పోతూంటే అనుపిల్చింది. పువ్వులు పుచ్చుకొని రెండణాలివ్వమంది. అతను జేబులు తడుముకున్నాడు. డబ్బులు లేవు. తెల్లమొహం వేసుకొని 'రేపు రా అబ్బీ' అన్నాడు. వాడు చేతిలోని పువ్వులు పుంజుకొని 'డబ్బులిచ్చే మొహంలానే ఉంది' అంటూ పోయాడు. తనకు తలతీసేసినట్లయింది. అనక చిలక పలికినట్లు ప్రేమ కబుర్లు చెప్పారు. ఎంతో బాధ పడుతున్నానన్నారు. ఎవరిక్కావాలా కబుర్లు? పోనీ ఆ జుత్తు పెంచి క్రాపింగ్ పెట్టుకోమని శతపోరినా వినరు. ఆ వేషమూ అతనూ! అతని వెంట వీధిలోకి వెళ్ళడానికే చచ్చే సిగ్గు వేస్తుంది.

ఒక వ్యవహారమూ సవ్యంగా నడవదు ఇతనితో. ఏమన్నా అంటే తను నోరు పెట్టుకొస్తున్నానని అందరూ అంటారు. డొక్కల్లా మొహాలు, మొహాలనిండా మొటిమలు, కొంగల మెడల్లాటి మెడలు వీళ్ళూ మహా అందగత్తెలమని విరగబడి పోతూ స్నోలూ, పౌడర్లూ పులిమేసుకొని అలాఅలా చీరలు కట్టుకొని మొగుళ్ళ వెంట 'నన్ను చూడు నా అందం చూడు' అని తిరిగేస్తూ ఉంటారే!

మరి తన బతుకేం ఇలా బుగ్గయింది? తనకేం అందానికి లోపమా? తనలాటి అందకత్తె నూటికి కోటికి ఒకత్తి. అద్దంలో తన కళ్ళని చూసుకుంటే తనకే ముచ్చట వేస్తుంది.

'ఇదంతా నా ఖర్మ' అనుకుంది నాంచారమ్మ.

నాంచారమ్మ ఏమన్నా వరదాచారి పట్టించుకోడం లేదిప్పుడు. వండి వడ్డిస్తే తిని పోతున్నాడు. లేనప్పుడు తినకుండా పోతున్నాడు. కానీ వేళపట్టున ఇంటికి చేరుకోడంలేదు. పది పదకొండు, ఒకప్పుడు రెండో అటు పదిలేక ఇల్లు చేరుకుంటున్నాడు. 'సత్రం భోజనం మఠం నిద్ర' అన్నట్టుంది పద్ధతి. నిలదీసి ఆమె అడుగుతే దుకాణంమీద పని అంటాడు. సినిమాకు పోయేనంటాడు. ఎక్కడో కబుర్లు చెప్పుకుంటూ వుండిపోయానంటాడు. రానురాను నాంచారమ్మకి అలవాటయిపోయింది. ఇతడి పద్ధతి ఆమె కూడా పట్టించుకోడంలేదు. 'ఎందుకింత ఆలస్యమయింది?' అని అడగడం కూడా మానేసింది.

కాని చాకలాడు రేవు పెట్టినట్టు వారానికో, పదిరోజులకో ఓసారి, ఓ దులుపు దులిపేయడం మాత్రం మానలేదు. రానురాను వాళ్ళిద్దరి మధ్యా కేవలం 'నువ్వు పుస్తెకట్టేవు కనుక నీతో ఉండక తప్పదు మరి. ఏం చేస్తాం? ఒక ఇంటి కప్పుకింద ఉండాలి కనక ఉంటున్నాం' అన్న పరిస్థితి ఏర్పడింది.

ఆవేళ సాయంత్రం పక్కింటి సరోజ ఆదరాబాదరాగా వచ్చి 'వదినా, కోనేటి దగ్గర ఇవాళ హరికథ ఉంది తెలుసునా ... రుక్మిణీ కల్యాణం' అంది.

'తెలుసు' అంది నాంచారమ్మ ముభావంగా.

'అయితే ఇంకా ఇలానే ఉన్నావేం? వేళయింది. భోజనం అదీ పూర్తి చేసుకో ... వెడదాం'

'నేను రాను, నువ్వెళ్ళు' అంది నాంచారమ్మ.

'ఏం? అన్నగారు రాలేదనా? మామూలేగా తాళంచెవి పక్కింటి రత్తమ్మకివ్వు ... పద వదినా' అంది లాలనగా సరోజ.

'తలనొప్పిగా ఉంది. ఒంట్లో బాగోటం లేదు, నువ్వెళ్ళు. నాకు ఈ హరికథలు నచ్చవ్' అంది నాంచారమ్మ.

సరోజ కాస్త తచ్చాడి వెళ్ళిపోయింది. సరోజ కిద్దరు పిల్లలు. నాంచారమ్మ ఈడుదే. ప్రతి సినిమాకీ పిల్లల్ని వెంటేసుకుపోతుంది. ఊళ్ళో ఏ హరికథ జరిగినా పురాణ కాలక్షేపమైనా వెళుతుంది. మొగుడొచ్చి ఏవో నాలుగు మెతుకులు నోట్లో వేసుకొని, ఏదో ఓ పుస్తకం చేతపుచ్చుకొని తొమ్మిదవగానే నిద్రలో వుంటాడు. భార్యకి సర్వస్వాతంత్ర్యం ఇచ్చేసేడు. నాంచారమ్మకి వైవాహికంగా చాలా అన్యాయం జరిగిందని సరోజ అభిప్రాయం.

సరోజ వెళ్ళిపోయేక నాంచారమ్మ వంటపని పూర్తిచేసుకుంది. అప్పటికప్పుడే రాత్రి ఎనిమిదయింది. తొమ్మిదయినా వరదాచారి రాలేదు. అది మామూలే. మొగుడి కోసం కూచోక తన భోజనం ముగించి వీధి సావిడిలో కొచ్చి కూచుంది.

వెన్నెల మల్లెపువ్వులు విరజల్లినట్టుగా వుంది. దూరంనుంచి హరిదాసు గొంతు వినిపిస్తోంది. హరికథ ఇప్పుడే ఆరంభ మయినట్టుంది. వీధి మలుపు తిరగ్గానేవుంది రామమందిరం. అక్కడ ఎప్పుడూ ఏదో హడావిడి జరుగుతూనే వుంటుంది.

రోడ్డు నిర్మానుష్యంగా వుంది. వీధి దీపాలు వెలగడంలేదు వెన్నెల కనక. అంతా హరికథకి పోయినట్టుంది. ఏదేమయినా రత్తమ్మమాత్రం ఇల్లు కదలదు. ఆ మొగుడు రక్తాలొచ్చేనట్టు తన్నినా ఎందుకు భరిస్తుందో. తనే అయి ఉంటే 'విజయమో వీరస్వర్గమో' అని ఏదో ఒకటి తేల్చేసి ఉండును. దాని మొగుడికి దానిమీద అనుమానం. ఈ మగాళ్ళు మహా చిత్రమైన మనుష్యులు! రెండిళ్ళ తరవాత ఉన్న చాకలి బోడిగాడు ఇస్త్రీ చేస్తున్నట్టుంది — ఇస్త్రీపెట్టె చప్పుడవుతోంది.

నాంచారమ్మ ఆవులించింది. నిద్ర వచ్చినట్టే ఉంటుంది కాని, నిద్ర పట్టదు. పోనీ కోవెలకే పోయి గడియసేపు ఆ హరికథ విని వస్తే, ఇక్కడ బిక్కు బిక్కుమని కూచోటం తప్పుతుంది ఆమె లేచి, వంటింట్లోని సామాన్లు సర్ది, తలుపులు మూసి తాళం వేసింది. ప్రక్కన ఉన్న రెండిళ్ళలోనూ ఏదో ఓ ఇంట్లో తాళం చెవి ఇచ్చి వెళ్ళడం మామూలయింది ఈ మధ్య తను ఎక్కడికి వెళ్ళినా. ఒకవేళ అతనొచ్చినట్టయినా, తాళం చెవి పుచ్చుకొని ఇల్లు తెరిచి ఉంచుతారు. ఆకలేస్తే అన్నంతిని గిన్నె లోమూల పారేసి పడుకుంటారు.

ఇరుగూ పొరుగూ హరికథకి

పోయేరు. తాళం చెవి రత్తమ్మకే ఇవ్వాలి. రత్తమ్మ ఉంటున్న ఇల్లు రోడ్డు ముఖంగా లేదు. చిన్న సందుంది, ఆ సందువేపు ఉంది రత్తమ్మ ఇంటిద్వారం.

'రత్తమ్మా!' తలుపులు తెరుచుకోగానే మత్తుగా మల్లెపూల సువాసన కొట్టింది. గాజులు గలగల చప్పుడు చేస్తూ తలుపు తీసింది రత్తమ్మ. తెల్లటి ఇస్త్రీచీర ఎర్రటి రవిక. ఇంట్లో హరికేన్ దీపం వెలుగుతోంది.

'ఎందుకిది ఇలా ముస్తాబయింది? మొగుడివాళ కాంపు నించి వస్తాడు కామోసు! ఆ మొగుడుమీద దీనికెందుకింత ప్రేమ? ఆ తాగుమోతు వాడిచేత నాలుగు తాపులు తిన్నాక ముస్తాబు ఎత్తిపెట్టి ముసుగు తన్ని పడుకుంటుంది' అనుకుంది నాంచారమ్మ.

'హరికథకి వెళ్తున్నాను. ఈ తాళం చెవి ఉంచు... ఆయన ఒకవేళ వచ్చి అడుగుతే ఇయ్యి.' 'అలాగే' అంది రత్తమ్మ వయ్యారంగా తాళంచెవి అందుకుంది. చిరునవ్వు నవ్వింది. బుగ్గలు సొట్టలు పోయేయి. 'సొంపుగా నవ్వడం మాత్రం దీనికి చాతనవును' అనుకుంది నాంచారమ్మ రామమందిరంవైపు బయలుదేరుతూ.

హరికథ ఆరంభమయి ఒక గంట అయింది. స్త్రీల కేర్పాటు చేసిన చోట ఓ మూల కూర్చుంది నాంచారమ్మ. దాసుగారు చాలా హుషారుగా కథ చెప్పుకుపోతున్నాడు. చిలవలు పలవలు అల్లి రుక్మిణీ కల్యాణంలో రాకెట్లు, అణుశక్తి కూడా కలిపి కట్టుకథలు చెప్తున్నాడు. అన్ని వర్గాల వాళ్ళనీ తృప్తిపరచాలని హోమ తాపత్రయ పడుతున్నాడు.

నాంచారమ్మకి హరికథ పడదు. ఏదో వచ్చి కూచుంది కాని కథ మాత్రం వినడంలేదు. తన ఆలోచనలలో తానుంది. ఇందాక తలనొప్పని అబద్ధ మాడిందికాని ఇప్పుడునిజంగా తలనొప్పి వచ్చింది.

వెంటనే వెళ్ళి రత్తమ్మని తాళం చెవి అడుగుతే ఓ వెర్రి వెధవ నవ్వు. నవ్వకుండా తాళం చెవి ఇవ్వదు, ఇదేనా నీ భక్తి! అన్నట్టు. కనక నాంచారమ్మకి కనీసం ఓ గంటన్నా కూర్చోడం తప్పని సరైంది.

మరింక కూర్చోలేక పోయిందామె. తలనొప్పితో బాటు నిద్ర కూడా ముంచుకొస్తోంది. 'హరికథ మాట దేముడెరుగును!' అనుకొని ఇంటి ముఖం పట్టింది నాంచారమ్మ.

దోవ నిర్మానుష్యంగా ఉంది. వీధిలో రెండుమూడు కుక్కలు అదే పనిగా ఇటూ అటూ మహా హడావుడిగా తిరుగుతున్నాయి. ఎవరో ముసలాడి దగ్గు దూరంగా వినిపిస్తోంది. రత్తమ్మ ఇల్లు చేరుకుంది నాంచారమ్మ. లోనుండిఆమె మాటలు వినపడుతున్నాయి. దేనికో రత్తమ్మ ఫకాల్న నవ్వింది. కిలకిలా నవ్వింది. ఆ నవ్వులో మొగవాసన కొట్టింది నాంచారమ్మకి. గడప ఎక్కి తలుపు తియ్యబోయిన నాంచారమ్మ గతు

క్కున ఆగిపోయింది. తలుపు ఓరగా వేసి ఉంది. తలుపు పగుళ్ళలోంచి దీపపు వెలుగు బయటికి చిమ్ముతోంది.

దీని మొగుడు కాని వేం చేసేడా ఏం? ఇది నవ్వుతోందే ఎప్పుడూ లేనిది! వా డెప్పుడూ దీనికి దేహశుద్ధి చెయ్యడమే తప్ప కులాసా కబుర్లు చెప్పడే! ఇవాళ వాడు తాగి ఉండకపోవచ్చు.

"ఏదీ నోరు ఆ... ఆగండి... ... ఇంకా... అబ్బ! వేలు కొరికేసేరు... అమ్మో! ఎంత కొంటెతనం ... మరొక చిలక తినండి ... మరొకటి."

నాంచారమ్మ సందిగ్ధ స్థితిలో పడిపోయింది నేరక హరికథనించి వచ్చేనే అనుకుంది. ఇప్పుడేం చెయ్యడం? ... గడప దిగబోతూ ఉండగా...

"మీ ఆవిడ ఇలా ఎప్పుడన్నా మీ నోటి కందించిందా చిలకలు?" అన్నది లాలనగా రత్తమ్మ.

"ఆ! నాగవిల్లినాడు!" శిలా ప్రతిమలా వుండిపోయింది నాంచారమ్మ. రక్తమంతా ముఖానికెక్కి ముఖం ఎఱ్ఱబడింది. పెదవులు వణికేయి. ఆ గొంతు వరదాచారిది.

"ఓ వందమంది ఆడవాళ్ళకి పంచగల అందం వుండి... ఎందుకు మగవాడి విలువ తెలియకపోయెక? ఏమంటారు?" రత్తి అంటోంది.

నాంచారి టక్కున వెనక్కి తిరిగి, గడపెక్కి దభాల్న తలుపు తోసుకుని గదిలోకి వెళ్ళింది.

వరదాచారి దివ్వెలా సంగా మందంమీద పడుకున్నాడు, విష్ణుమూర్తి ఆదిశేషువుమీద పవ్వళించినట్టు. ఒక చెయ్యి తలక్రింద ఉంచుకొని, ఆ ముఖంలో ఒక వెలుగు, చెప్పనలవికాని తృప్తి, ఆనందం ఒక లిప్త మాత్రం చూడగలిగింది నాంచారమ్మ.

ప్రక్కన కూర్చొని తమలపాకుల ఈనెలు తీసి సున్నం రాసి చిలకలు చుట్టి నోటి కందిస్తోంది రత్తమ్మ.

వరదాచారి, రత్తమ్మ కొయ్యబారి పోయేరు. వరదాచారి లేచేందుకు ప్రయత్నం చెయ్యబోయేడు.

మహిషాసురుడిని చంపబోయే శక్తిలా ఉంది నాంచారమ్మ. ఒళ్ళంతా వణుకుతోంది. ఆమె తన భర్తకేసి చూడలేదు. రత్తమ్మ వేపు చూస్తోంది. మంత్ర ముగ్ధలా.

వరదాచారి ఏదో మాటాడబోయాడు.

"మీరుఊరుకోండి" అంది నాంచారమ్మ. నాలుగు మూలలా చూసి ఒక చోట సదుపాయంగా ఉన్న చీపురు నందుకొని రత్తమ్మ మీద కలియబడింది. భర్త అడ్డుపడ్డా అతడ్ని పక్కకు నెట్టి ఎడా పెడా కొట్టింది రత్తమ్మను. తనేం చేస్తోందో తనకే తెలియని స్థితిలో ఉందామె.

రత్తమ్మకి దెబ్బలు లెక్కలోనివి

కావు. నాంచారి రెండు కాళ్ళూ పట్టుకొని ఈ సంగతి తన మొగుడికి మాత్రం చెప్పొద్దని ప్రాధేయ పడుతోంది.

నాంచారి ఆవేశం అంతా హరించి పోయేక శక్తిపూని వదిలిన మనిషిలా నిలబడి పోయింది.

అనక, వణుకుతూ నిల్చున్న వరదాచారి దగ్గరకు వెళ్ళింది. ఒక పురుగేదో వచ్చి అతడి కమీజు మీద వాలింది. ఆ పురుగును తీసిపారేసి, భర్త చేతులు తన చేతులలోకి తీసుకొంది. చిన్న గొంతుకతో అంది నాంచారమ్మ:


"పదండి మన ఇంటికి. ఊళ్ళో వాళ్ళందరికీ మన మీదే కళ్ళు" అంది. తన కన్నీళ్ళు చీర చెంగుతో ఒత్తుకుంటూ ముక్కు ఎగపీలుస్తూ.

మర్నాటినుంచీ యధా ప్రకారంగా నాంచారమ్మ గొంతు వినిపించక పోవడం వీధిలో నున్న వాళ్ళందరినీ ఆశ్చర్య సముద్రంలో ముంచింది. వీధికి కళ పూర్తిగా పోయినట్టుంది.

వరదాచారిప్పుడు ముసి ముసి నవ్వులతో పలకరిస్తున్నాడు దారిన పోయే వాళ్ళని.

□□□

తేడా కనిపెట్టండి




ఇక్కడ ఆరు డ్రాయింగు లున్నాయి. అవి ఆరు ఒకదాని కొకటి పోలిక లేనట్లు కనబడతాయి. కాని, జాగ్రత్తగా చూస్తే వాటిలో ఒక అయిదింటిలో పోలికలు కనిపిస్తాయి. మిగతాది మాత్రం మిగతా వాటికి భిన్నంగా వుంటుంది. అదేదో చెప్పుకోండి.

---

1 – 2 – 4 – 5 – 6 నంబర్లు గల డ్రాయింగులు మూడు సరళ రేఖలతోను, మూడు వంకర గీతలతోను వేసినవి. మూడవ నంబరు డ్రాయింగ్‌లో మాత్రం మూడు సరళరేఖలు, రెండే వక్రరేఖలు వున్నాయి. అదీ తేడా.

ఏది పెద్దది?



“అ – ఆ” అని ఇక్కడ రెండు రొట్టె ముక్కలున్నాయి. వాటిలో పెద్దదాన్ని యజమాని వచ్చేలోగా తినేయాలని ఎలుక చూస్తోంది. కాని, ఏది పెద్దదో తెల్చుకోలేక పోతోంది. కాస్త మీరైనా తేల్చి చెప్పండి.

“ఆ” పెద్దదనుకుంటున్నారు కదూ! పొరపాటు. “అ” “ఆ” రెండూ సమానమే.

ఏదైనా సరే నే కథ రాయాలి



"ఏదైనా సరే నే కథ రాయాలి" అనిపించింది నాకు.

లేకపోతే లాభంలేదు. బొత్తిగా అన్యాయంగా ఉంది. నిన్న మొన్నటి కిష్టిగాడు 'చూసుకో నేనో కథ రాశానంటూ' తీసుకు వస్తాడూ? వెళెడంతలేదు, వీరిగాడు కూడా ఒక వస్తాదా? స్కూలు ఫైనలు మూడో దండయాత్రకి సిద్ధంగా ఉన్నాడు చెంచయ్య కూడా ఓ కథ కుడే! ఆఖరికి సుధ—నిన్న మొన్నటి దాకా 'బావా టైమెంత?' అంటూ 'ట' కూడా సరిగ్గా పలకలేకుండా ఆఘోరించిన సుధకి—కథల పోటీలో బహుమతా?

రామ రామ! వీళ్ళంతా ఈ కథా ప్రపంచంలో హేమాహేమీలుగా చలామణీ అయిపోతూంటే, వీళ్ళ కంటే కాస్తో కూస్తో నాల్లో ముక్క ఉన్నవాడిని, దాదాపు నాలుగైదేళ్లు పెద్దవాణ్ణి, బి. ఏ. చదువుతూ ఝాంమ్మని ఇంగ్లీషు, తెలుగు రెండింటిలోనూ ఫస్టుమార్కు తెచ్చుకుంటూ ఉభయ భాషా ప్రవీణుడిగా, ఉభయ ఉపన్యాసకులద్వారా మెప్పు పొందుతున్నవాణ్ణి, నేను, ఏమీ చేతకాని వాడిలాగ చేతులు ముడుచుకుని కూచోడమా? అదేదో మహా విద్య అయినట్లు అందరూ ఆశ్చర్యంగా చూస్తూంటే, నేను కూడా నోరు వెళ్ళబెట్టుకొని చూడడమా?

ఛ... ఛ... ఇదేం బాగో లేదు. నేనూ రాసేస్తా ఓ కథ. నాకు మాత్రం వాళ్ళలాగ చేతుల్లేవా, పెన్నూ కాగితాలూ లేవా? రాసెయ్యాలి. ఏదైనా సరే కథ రాసెయ్యాలి. అయితే మంచి కథకి ఈ పాత పెన్నూ, చిత్తు కాగితాలు లాభంలేదు. కొత్తవి కావాలి. ఇలా ఓ నిశ్చయానికి రాగానే వెంటనే బజారుకెళ్ళి ఓ ఖరీదైన పెన్నూ, నాలుగు దస్తాల తెల్ల కాగితాలూ, నాలుగైదు డజన్ల ఫ్యాన్సీ కవర్లూ, వగైరా కావలసిన సామానంతా తీసుకుని ఇంటికి వచ్చాను.

టేబిల్ ముందు కూచుని ఇష్ట దేవతా ప్రార్థనచేసి, వీరిగాడు, కిష్టిగాడివంటి కుకథకుల నిందా, బాల్‌జాక్, ఓహెన్రీలవంటి సుకథకుల స్తుతిచేసి అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా చెప్పంబూనిన నూతన కథాక్రమం బెట్టిదనిన—

"ఏమిట్రా గంటున్నరయి కుర్చీకి అలా అతుక్కు పోయావ్? ఏమిటా వెధవ చదువు? ... వడ్డించాను లే—భోంచేద్దువుగాని" అంటూ గట్టిగా అరిచింది అమ్మమ్మ.

ఈ కేకలకి హడలిపోయి, నా 'మూడ్' కాస్తా ఎగిరిపోయింది. ఛ—ఈ ముసలాళ్ళకి బుద్ధి ఉండదు. ఎప్పుడూ తిండి తిండి తిండి—ఇప్పుడు చూడు. బంగారంలాంటి కథ కాస్తా ఎలా కరిగిపోయిందో—చెదిరిపోయిన కథ తాలూకు అవయవాలన్నీ ఓ చోటుకి పోగుచేసి సూదీ దారంతో కుట్టడానికి ప్రయత్నం చేస్తుంటే, "ఏరా—వినిపించటంలే? ఇక్కడ ఈగలు ముసిరి పోతున్నాయి. నువ్వు వస్తావా, నేను లేచివచ్చి ఆ కాగితాలన్నీ ఉంగచుట్టి అవతల పడేసేదా?" అని ఇంకో అరుపు అరిచింది అమ్మమ్మ.

అంతపని చేసినా చెయ్యొచ్చు ఆవిడ. ఇంక లాభం లేదు. ఏదో కాస్త ఎంగిలిపడి వచ్చేస్తే ఆ తర్వాత నిమితంగా కథ రాసుకోవచ్చు. ఓ పక్కనుంచి ఈవిడ గొడవపెడుతూంటే కథ నడవడం కల్ల. అందుకే ఋషులు అమ్మమ్మలూ వాళ్ళూలేని అరణ్యాల మధ్యకిపోయి ఇంచక్కా కథలు చెప్పుకుంటూ ఉండేవారు. నిజానికి కథ రాసుకొనే ప్రతీ 'సూతు'డికీ ఒక నైమిశారణ్యం కావాలి! ఆ కనీస అవకాశమైనా లేకపోతే కమ్మని కథలు రాయడం కష్టం.

భోజనం చేస్తున్నంతసేపూ నా మెదడులో ఎన్నో ఆలోచనలు ఈగల్లా ముసరసాగాయి. అమ్మమ్మ అరిచిన తర్వాత కథ ముందుకు సాగలేదు. సరే, బాగానే ఉంది. అరవకముందు

పి. రాజ్యలక్ష్మి


అరవైని మిషాలు పైగా కేబిల్ ముందు కూచున్నాను కదా – ఏం సాగినట్టు? అంతే కథ చక చకా నడవడానికి బాహిరమైనవి కావన్న మాట ముఖ్యమైన ఆటంకాలు. మరి? కథ రాయలేక పోయామంటే మన లోనే లోపం ఉందన్నమాట! ఎందువల్లో అందుకు ఒప్పుకోడానికి మనస్సు కొంచెం మొహమాటపడింది. నాలో ఏం లోపం ఉంది?... తక్కిన కథకులికి నేను ఏం తీసిపోయాను?

ఆ, అర్థం అయింది. వాళ్ళంతా ఏదో ఊహాలోకంలో తేలిపోతూ ఉంటారు. ఏ చిన్న సంఘటన చూసినా అహా! ఓహో! అంటూ తబ్బిబ్బు అయిపోతూ ఉంటారు. ఓ మోస్తరు ఉదాసీనత, చిన్న సైజు పరధ్యానం నేను కూడా ప్రారంభించాలి. అసలు ప్రపంచ విషయాల్లో పరధ్యానం తెచ్చుకుంటేనే కాని కావ్య ప్రపంచంలో పరాకాష్ఠ నందుకోలేరు. ఈ పరధ్యానంతోపాటు ప్రకృతిలో తన్మయం అవడం కూడా నేను కొంచెం నేర్చుకోవాలి.

అమ్మమ్మకి బాగా కునుకు పట్టిందని నమ్మకం కుదిరాక, రాత్రి పది గంటలకి వీధి తలుపు బార్లా తీసి, లోపల పడుతూన్న వెన్నెలని చూస్తూ ఆనందించ సాగాను. హమ్మయ్య! నిశ్శబ్దంతోపాటు ప్రకృతి సౌందర్యం కూడా లభించింది. ఇంక తప్పకుండా కథ రాసెయ్యొచ్చు. బ్రహ్మాండమైన — లోకం అంతా ఓహో అనే కథ—కిష్టిగాడూ వీరిగాడూ వీళ్ళంతా చూసి పైకి మెచ్చుకోలేకపోయినా లోపల ఈర్ష్యపడే కథ—

రైటో. కథ ప్రారంభించవచ్చు.

బయట వెన్నెల కాస్తోంది. వెన్నెట్లో అందమైన పుష్పాలుంటే బావుండును. ఆ—సన్నజాజి, మల్లె, చామంతి, బంతి–ఏడిసినట్టుంది. మల్లె ఏప్రిల్‌లో పూస్తుంది. బంతి సంక్రాంతికి విరుస్తుంది. తక్కినవి ఏయే కాలాల్లో పూస్తాయో మనకి తెలియవు. అందువల్ల కథలో పుష్పాల ప్రస్తావన చెయ్యడం అంత తెలివైన పనికాదు, పోనీ 'బాలభానుడు అస్తాద్రిని చేరుచున్నాడు' అని వర్ణిస్తే. అవును అది బాగుంది. కానీ – 'వెన్నెల కాస్తున్నప్పుడు సూర్యాస్తమయం ఏవిట్రా విచ్చికన్నా' అంటే, ఛట్ – బాగో లేదు. వెన్నెలేనా కాయాలి, బాలభానుడేనా కాయాలి. ఆ కాయలంటే జ్ఞాపకం వచ్చింది. 'రంగడికి జామకాయలంటే ప్రీతి'. పోనీ ఇలా మొదలెడితే కథ? ఊఁ!... సరే... తర్వాత ఏవిటో – నా మొహం... ఇలా తర్కించుకుంటుంటే కథ వస్తుందేవిటి? రాసుకు పోవాలి కాని. తెల్లని కొంగలు బారులు బారులుగా ఆకాశంలో ఎగురుతున్నాయి. చల్లని పిల్ల తెమ్మెరలు వీచుచున్నాయి. ఎదురుగా గోదావరి అభిసారికలా నడుస్తూ...



'అమ్మో– నా వేపు ఎవరో నడుస్తూ వస్తున్నారు' అంటూ గట్టిగా అరిచి రెండు చేతుల్తోటి కళ్ళు మూసుకున్నాను.

నిద్దట్లోంచి అమ్మమ్మ మాకంగారుగా లేచి కర్ర తీసుకుని నా కెదురుగుండా బార్లా తీసిఉన్న వీధిగుమ్మం దగ్గరకి వచ్చింది. ఉన్నట్టుండి గట్టిగా నవ్వి, 'తెలివి తెల్లవారినట్టే ఉంది. ఎవరిదో గేదె, తాడు తెంపుకుని వచ్చింది. దాన్ని చూశా ఈ భయం? అసలీ అర్ధరాత్రివేళ తలుపులు తీసుకుని కూర్చోమన్న దెవరు? లైటు ఆర్పేసి పడుకో' అంటూ ఒక్క కసురు కసిరి, తనే తలుపు వేసేసి లైటు ఆర్పేసి వెళ్ళిపోయింది.

నా తలపుల తలుపులు వేసేసినట్లూ, నా కథా రచనా జ్యోతి ఆరిపోయినట్టూ బాధపడ్డాను. కిటికీలోంచి పడుతూన్న వెన్నెలని చూస్తూ, నేను రాయబోయే కథ గురించి ఆలోచించుకుంటూ నిద్రపోయాను కొంతసేపటికి.

తర్వాత 'ప్రారంభించి పరిత్యజింతురురుః ఘ్నాయత్తులై మధ్యముల్' అన్నట్లు ఒక నెలదాకా కథ రాసే ప్రయత్నమే మానేశాను. ఆ మానెయ్యడం మానెయ్యడం పూర్తిగా మానేద్దును. కాని పరాంకుశం నాలో తిరిగి ఈ చైతన్యాన్ని కల్పించాడు.

వాడు కాలేజీ మేగజైన్ ఎడిటోరియల్ బోర్డులో మెంబరయ్యాట్ట. ఎద్వయిజరుగా ఉన్న వైస్ ప్రిన్సిపాలుకి వీడు ఎంతచెబితే అంతేట. అందువల్ల నన్ను ఓ కథ రాయమన్నాడు. పైగా 'ఆ కిష్టిగాడి కంటే, వీరిగాడి కంటే తీసిపోయా



వేమిటి ? వాళ్ళప్పుడే రెండుకథలూ ఇచ్చేశారు" అన్నాడు...

"అహా ! అప్పుడే రాసెయ్యడం, ఇచ్చెయ్యడం కూడా అయిందీ ?... అసలు ఛాన్సు ఎప్పుడు దొరుకుతుందా అనికూచున్నారన్న మాట!... ఊ... ఇంతకీ వాళ్ళకథల పేర్లేవిటి?" అన్నా.

"ఆఁ! ... ఒకటి "మధువ్రాడ" కాబోలు. రెండోద "వ్యధానిధి" అన్నాడు పరాంకుశం.

"అద్గదీ- అలాచెప్పు. శీర్షికలో 'థ' అనే అక్షరం విధిగా రావాలన్న మాట. శీర్షిక నాలుగు అక్షరాల్లో ఉండాలన్నమాట! వాళ్ళ రహస్యం నాకు తెలిసి పోయిందిలే- ఇంక నేనూ,రాసేస్తాను ఓ కథ" అన్నాను.

"ఎల్లుండి ఆఖరి రోజు"

"ఎల్లుండి ఎందుకు? రేపటికి ఇచ్చెయ్యనూ ? అప్పుడే శీర్షిక నిర్ణయం అయిపోయింది "సుధకథ". అసలు కిటుకు దొరికి పోయిందిగా ? ఇంక కథ రాయడం ఎంతా ?"

ఆ సాయంత్రమే ఊరికి బాగా మైలు దూరంలో ప్రశాంతంగా ఉన్న ఒక తోటలోకి వెళ్ళి కూర్చున్నా. చుట్టూ కొబ్బరి, అనాస, జామ, మామిడిచెట్లు చూడ్డానికి ఎంతో అందంగా ఉన్నాయి. చిలకలు జామి పళ్ళు కొరికి కిందపడేస్తూ చక్కగా ఒకదానితో ఒకటి వాట్ల తియ్యని భాషలో మాట్లాడుకుంటున్నాయి.

ఉండుండి దూరంగా మామిడీ చెట్టు మీంచి కోకిల అరుస్తోంది! ఆహా! ఎంత చక్కని వాతావరణం! కథ రాయడానికి ఎంత చక్కని సామగ్రి దొరికింది! నా కథలో కోకిల గురించి కూడా రాయొచ్చు. మహాకవు లెవ్వరూ కోకిల గురించి రాయకుండా మానలేదు.

మహాకవులంటే జ్ఞాపకం వచ్చింది. కాళిదాసు ఎంత గొప్ప కవి! ఆయన శాకుంతలం, మేఘసందేశం గొప్ప కావ్యాలంటారు. బహుశా ఆయనా తనకావ్యాల్ని ఇలాంటి అందమైన తోటలోనే కూర్చుని రాసి ఉండాలి. నేనూ అపం కాళిదాసులా 'సుధ కథ'ని రాసేస్తా.

ఈశీర్షిక మాబాగా ఎన్నుకున్నాను కదూ? ఇటు కావలసిన "థ"వచ్చింది. అటు మా మరదలు సుధ పేరూ వచ్చింది. దాన్ని నా యికను చేసి, నేను నాయకుడనై ఆ కథరాయాలి. అందులో అది ఓడిపోయినట్లూ,నేను విజయం సాధించినట్లూ రాస్తే ఇంక చూసుకో- ఎంత ఏడుస్తుందో. ఏడవ వలసిందే. లేకపోతే తానే గొప్ప దాన్నయినట్లు కథలు రాయడం, బహుమతులు సంపాదించడం, అక్కడికి తక్కినవాళ్ళేవళ్ళూ తనకి చాల రన్నట్లు గర్వంగా అందరికేసీ చూడ్డం. దాని గర్వం ఏవిటో ఈ మాటుతో తేలిపోవాలి! నాకథ చదివేసరికి దానితల తిరిగిపోయి గర్వం అంతా దిగిపోవాలి. చూస్తా. తానొక్కత్తే



కథ రాయగలననుకుంటోంది. అది కాదనీ దాని ఆలోచన తప్పనీ నిరూపించాలి. ఏమైనా నే కథ రాసి తీరాల.

ఓ చిత్తు కాగితం తీసి విఘ్నేశ్వరా సరస్వతీ వెంకటేశ్వరా అనిమూడేసి సార్లు రాసి కళ్ళకద్దుకున్నాను. నెల్లాళ్ళ క్రితం కథ రాయబోయే ముందిలా దేవుళ్ళ పేర్లు రాసిన జ్ఞాపకంలేదు. అందుకే కథ నడవలేదు. ఏదో ఒక అడ్డంకి వచ్చింది. ఇప్పుడా భయంలేదు. దేవుళ్ళపేర్లు రాసేశానుగా ? కథ చకచకా సాగిపోతుంది.

కాగితాలు ఒకమారు కుదించి అందంగా బొత్తిపెట్టి 'పిన్'చేశాను. "సుధకథ" అని పెద్దక్షరాలతో ఎర్ర సిరాతో హెడ్డింగు పెట్టి అందంగా నల్లసిరాతో షేడ్ ఇచ్చాను. అక్రింద గుండ్రంగా నా పేరు రాశాను. రాయబోయే కథకి అలంకారాన్ని, అందాన్నీ కూర్చేలా, ముచ్చటగా తయారయింది హెడ్డింగు.

ఇంక కథే [మొదలెట్టాలి. మెదడులో ఎన్నో ఆలోచనలు ఉన్నాయి. ఎంతో అందమైన ఇతివృత్తం ఉంది. చక్కని భాష ఉంది. నిజంగా నా మనస్సుని చదవగలిగిన పాఠకుడే ఉంటే, నన్ను ఆకాశానికి ఎత్తి ప్రపంచ కథానికా రచయితల శ్రేణి పైన కూర్చోపెట్టి ఉండును.. అంత గొప్పకథ మెదడులో ఉండికూడా కాగితం మీద ఏమీ పెట్టలేక పోతున్నా. అథవా, ఒకటి రెండు వస్తువో రాసినా, అవి నా భావంలో ఉన్న బరువుని తేలేక పోయాయని ఇట్టే తెలిసిపోతోంది. ఇలా ఎందుకు జరుగుతోంది.

ఆలోచించే మెదడు నాదే. రాసే చెయ్యి కూడా నాదే!... ఈ రెండింటికీ పొంతన ఎందుకు కుదరడం

లేదూ?... ఆఁ! బహుశా ఈ లోటు అంతా 'పెన్ను'ది అయి ఉంటుంది. నెల్లాళ్ళక్రితం కొల్లు డబ్బు పెట్టి కొన్నాను. ఖరీదు అయితే ఉంది కాని, కవిత్వం రాసే అలవాటు, సామర్థ్యం ఉండొద్దూ? లక్షలకి లక్షలు డబ్బున్న వాళ్ళల్లో తెలివి తేటలు లేని వాళ్ళు ఎంతమంది లేరూ? అలాగే ఈ కలమూను.

అందువల్ల, ఈ కలాన్ని కాదని, కవిత్వం రాయడం అలవాటున్న కలాన్ని సంపాదించాలి. అలాంటి కలం అయితే మన ఆలోచనలని చక్కగా కాగితంమీద పెడుతుంది. ఈ ఊళ్ళో అలాంటి కలం ఉన్న వాళ్ళు ఎవరున్నారు చెప్మా?

ఆ—ఎవర్నో ఎందుకు? సుధనే అడుగుదాం. మొన్న తనకి ప్రైజు సంపాదించి పెట్టిన కలాన్ని ఓమాటు ఇమ్మని. ఈ ఆలోచన రావడం తడవు అవతల వీధిలో ఉన్న మా మావయ్యగారింటికి వెళ్ళాను. సుధ ఊరెళ్ళిందట. రెండు రోజులదాకా రాదట. అలమారంతా వెదికినా దాని కలం కనిపించలేదు.

ఇంతకీ నేను కథ పూర్తిచేసే యోగంలేదు. పరాంకుశం ఆఖరు సారిగా అడిగి వెళ్ళిపోయాడు. నాకు కళ్ళ నీళ్ళ పర్యంతం అయింది. తర్వాత ఓ రోజున స్టూడెంట్సు కందరికీ మేగజైనులు ఇస్తారని తెలిసి ఆ రోజు శెలవుపెట్టి ఇంట్లోకూచున్నా- సాయంత్రం నాప్రాణానికి యములాళ్ళలా వచ్చారు కిష్టిగాడూ, వీరిగాడూను మా ఇంటికి. వస్తూనే "మా కథలు చూశావురా?" అన్నారు. నాకు బాధ, దుఃఖం ఒక్కసారిగా ముంచుకొచ్చాయి. వాటితోపాటు వాళ్ళమీద అసహ్యంకూడా వేసింది. "నువ్వు చెయ్యలేనిపని మేం ఎంత బాగా చెయ్యగలమో చూశావా?" అన్న గర్వరేఖకూడా వాళ్ళమాటలో గోచరించింది. అందుకే వెంటనే అన్నాను. "ప్చ్... ఆ... వందకథల్లో మీ దొకటి". నా మాట వాళ్ళకి గట్టిగా తగిలినట్టుంది. "అహా- అలాగా? అయితే నువ్వొకటి రాయి చూద్దాం" అన్నారు. "అదేం బ్రహ్మవిద్యటురా?" అన్నా. "బ్రహ్మవిద్యో కాదో—నువ్వు కథ రాసి ఏ మంచి కథకుడి చేతయినా ఇది మంచికథ అని అనిపించు. మేం కథలు రాయడం మానేస్తాం. ఏం, ఇదే పందెం" అన్నారు. నాకు వాళ్ళ పందెం చూస్తే పళ్ళు మండుకొచ్చింది. అంతే వీళ్ళ ఉద్దేశం ఏమిటి? నేను కథయినా రాయలేని వట్టి చవటననేకదా? వీళ్ళ కింత కింతా పొగరణచాలి అనుకున్నా.

"సరే. అలాగే. మనకి మధ్యవర్తి ఎవరు?" అన్నా.

'మొన్న ప్రైజు వచ్చిన సుధ' అన్నాడు కిష్టిగాడు.

'నేను ఒప్పుకోను. పత్రికల్లో తరుచు కథలు రాసే వెంకట్రావు గారు.'

'సరే. అలాగే కానియ్యి' అంటూ వాళ్ళు వెళ్ళిపోయారు.

తర్వాత నేను ఎన్ని కథలు చదివానో, ఎన్ని దస్తాల కాగితాలు పాడు చేశానో, ఎన్ని రాత్రులు 'టీ' తాగి మెలుకువగా ఉండి ఆలోచనలతో మతి పోగొట్టుకున్నానో లెఖ్ఖలేదు. చూసిన ప్రతి మనిషి మీదా కథ రాయాలనీ, విన్న ప్రతి సంఘటనా కథకి పనికొస్తుందనీ' పుస్తకాల్లో చదివిన ప్రతి వర్ణనా నా కథల్లో ఉపయోగించుకోవచ్చనీ, అవన్నీ ఓ పెద్ద బౌండు బుక్‌లో నోట్ చేశాను. బౌండు బుక్ పేజీలు నల్లబడుతున్నాయి కాని తెల్ల కాగితాలమీద కథ మాత్రం కదలటం లేదు. లాభంలేదు. కథలు రాయడం అలవాటున్న కలం కావాలి. ఓ రోజున వెళ్ళి సుధ కలం "నే రేపిదో పని ఉం"దనీ వంకపెట్టి పట్టుకొచ్చా.

ఆలోచించకూడదు. ఏమొస్తే అది రాసెయ్యాలి. రాసింది ఏ పరిస్థితిలో కూడా కొట్టెయ్యకూడదు. అలాగని కలం ఆపకూడదు. కళ్ళు మూసుకుని రాసెయ్యడమే పని. ఇలా గట్టిగా ఒట్టుపెట్టుకొని మొండిగా మొదలెట్టేశాను.

ఆశ్చర్యం, అర్ధరాత్రి దాటకుండా కథ పూర్తి అయింది. నా ఆనందానికి అంతులేదు. నేను కథ రాసేశాను. ఇకముందు ఎన్నో రాసేస్తాను. కథకుడిగా నాకు పెద్దపేరు వచ్చేస్తుంది. అప్పుడు కిష్టిగాడూ వాళ్ళూ... ఆ వాళ్ళ మొహం – ఇంక వాళ్ళేం రాయగలరు? అన్నట్టు పందెం ప్రకారం వాళ్ళు మానెయ్యాలిగా?

మర్నాడు ముగ్గురం వెంట్రావుగారి దగ్గరికి వెళ్ళాం. నేను కథ చదివాను. "నేనూ సుధా చిన్ననాటి స్నేహితులం. పక్కింటి శాస్త్రిల్లుగారింట్లో దొంగతనంగా జామకాయలు కోసుకోవడం, అవి పంచుకోడంలో తగవు లాడుకోవడం మళ్ళీ స్నేహితులం అవడం ఇలా కొన్నాళ్ళు జరిగింది. ఓ రోజున సుధావాళ్ళ నాన్నగారికి ట్రాన్స్ఫరయి సుధ వెళ్ళిపోతుంటే నాకు కోపంవచ్చి 'పో తేపో—నీ జత వచ్చి—ఇంచక్కా వానూ నేనూ జత' అన్నా. సుధ ఏడుస్తూ వెళ్ళిపోయింది. తర్వాత నాకూ ఏడుపువచ్చి వాను జత



కూడా మానేశా' ఇదీ కథ. 'ఎలా ఉందండీ' అన్నాను.

వెంకట్రావుగారు ఓ చిత్రమైన నవ్వు నవ్వారు. అంతకంటే ఏం మాట్లాడలేదు. 'నిజంగా మంచి కథ కాదండీ?' అన్నా. ఆయన కొంచెంసేపు ఇబ్బందిపడి 'కొన్నాళ్లు ఏదో అలా రాస్తూ ఉండు. ఎప్పటికేనా కథ రాయగలవు' అన్నారు.

నేను ఆ రోజున ఆయనని పెట్టిన ఇబ్బంది ఏమిటో ఇప్పుడు నాకు అర్థమయింది. బాబిగాడు సీసా మూతతో తడి ఇసక నొక్కి అచ్చులు వేసి 'బిసకత్తులు నాన్నా. తిను, తిను' అంటూ గంటనుంచీ బాధపెడుతున్నాడు నన్ను. పాపం అప్పుడు వెంకట్రావుగారిని అదే బాధపెట్టి ఉంటాను. ఏమిటో, అప్పటికీ ఇప్పటికీ కథే రాయలేక పోయాను— ఏదైనా సరే నే కథ రాయాలి

□□□

- 'ఒకడు ఈజిప్టు వెళితే అక్కడి వాళ్ళు రెండు పుర్రెలు చూపించి, ఒకటి క్లియోపాత్రా చిన్నప్పటిదని, ఇంకోటి పెద్దప్పటిదని చెప్పారట, ఈ జోకు తెలుసా?'
  'తెలియదు; చెప్పు చెప్పు.'

- కళ్ళడాక్టరు: 'మీకు కళ్ళజోడు అవసరం.'
  రోగి: 'పెట్టుకున్నాగా?'
  డాక్టరు: 'అయితే నాకవసరం.'

- పురిటి గదిలోంచి వస్తూ అత్తగారు: 'అమ్మాయికి కవల పిల్లలు పుట్టారని అల్లుడితో చెప్పండి.'
  మామగారు: 'కాస్సేపాగు. గడ్డం గీసుకుంటున్నాడు.'

నవ్వితే నవ్వండి!

● ఇద్దరు స్నేహితులు వేట కెళ్ళారు. చీకటి పడ్డాక డేరాలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. మొదటివాడు వున్నట్టుండి 'తలుచుకుంటే ఇప్పటికిప్పుడు ఒక సింహాన్ని చంపి తీసుకొస్తాను. రూపాయి రూపాయి పందెం' అన్నాడు. రెండోవాడు సరే నన్నాడు. మొదటివాడు బయటికి వెళ్ళాడు. ఒక గంట గడిచింది. డేరా బయట అడుగుల చప్పుడు వినిపించింది. ఒక సింహం డేరాలో తలదూర్చి 'నీకో స్నేహితుడుండాలి కదూ ?' అంది.

'అవును' అన్నాడు రెండోవాడు వణికిపోతూ.

'వాడు నీ కో రూపాయి బాకీ' అంది సింహం వెళ్ళిపోతూ.

● ఒక పత్రికా సంపాదకుడు రచయితకు వ్యాసాన్ని తిప్పి పంపిస్తూ ఇలా రాశాట్ట : 'మీరు పంపిన కాయితాలు మాకు పనికిరావు. ఒక పేపున ఎవరో రాసేశారు.'

● ఒక రాజుగారు పెద్ద పరివారంతో వేటకి బయలు దేరాడు. రాజధాని నుంచి పదిహేను మైళ్ళు వచ్చాక ఆయన గుర్రానికి హఠాత్తుగా జబ్బుచేసి పడిపోయింది. దగ్గర్లో ఒక పల్లెటూరుంది. ఆ వూళ్లో ఇద్దరు మోతుబరులకు చెరో గుర్రం వుంది. రాజుగారు ఒకణ్ణి గుర్రం ఇమ్మని అడిగాడు. వాడు తన గుర్రం చచ్చిందని, సరిగ్గా నడవనే లేదని అన్నాడు. రెండోవాడూ అలాగే అన్నాడు

'అయితే ఓ పని చేద్దాం. రెండు గుర్రాలకి పందెంపెట్టి ఏది బాగా పరిగెత్తితే అది తీసుకుంటాను' అన్నాడు రాజుగారు.

మంత్రి రాజుగారి చెవిలో 'లాభం లేదండి. వాళ్ళు గుర్రాల్ని సరిగా పరిగెత్త నివ్వరు' అన్నాడు.

'ఎందుకు పరిగెత్త నివ్వరో చూస్తాను. వాడి గుర్రంమీద వీడిని, వీడి గుర్రంమీద వాడిని స్వారీ చెయ్యమనండి.'

చిత్రరథుని

చైత్రయాత్ర

"వీరాభిమన్యు" తెరవెనుక

కథా, కళా తరంగాలు

వ్యాపారరీత్యా పరిమితమైన తెలుగు రంగంలో భారీ ఆడంబర చిత్రాలకు అవకాశం పరిమితం. ప్రొడక్షన్ వాల్యూస్‌లో (నిర్మాణపు విలువలు) 'వీర' (సాహస) ప్రదర్శనానికి వీలు మరింత పరిమితం. కాని ఆ 'పరిమితాన్ని' అపరిమితం చేసిన సినీ వీరాభిమన్యులు 'వీరాభిమన్యు' నిర్మాతలు.

● ● ●

పెద్దపెద్ద యుద్ధాలు, ఊహాలు వ్యూహాలు కథలు వుంటే వాటిని నూటిగా కొత్తగా చిత్రీకరించడం కంటె సులువైన పద్ధతి ఈవరకే ఆయుద్ధాలుచేసి, తీసివున్న వారిపద్ద చిత్రభాగాలను ఎరువు తీసుకొని (స్టాక్ షాట్స్ అనే లైబ్రరీ షాట్స్) మన కొత్త చిత్రాలలో జోడించడం కద్దు! అట్టి భాగాలూ, చిత్రాలు తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదంగా వుంటవి. అయినా పిండికొద్దీ రొట్టె గనుక కాబట్టి మన పరిమిత మార్కెట్‌కు అదే రొట్టెగా చప్పరించక తప్పడంలేదు.

ఈ రకం రొట్టెలను ముట్టదలచని వారు ం-జలక్ష్మి ప్రొడక్షన్స్‌వారు. ఒక్క అంగుళం 'ఎరువు బొమ్మ' (స్టాక్ షాట్) అయినా మన సర్వాకర్షక చిత్రంలో వుండరాదని, ఈ విధంగా తెలుగులో సంపూర్ణస్వయం కృషికి ఓ చిన్న ఆదర్శమార్గం చూపుదామని నిర్మాతలు సుందరలాల్ నహాతా, డూండీ, దర్శకుడు వి. మధుసూధనరావు అనుకొన్నారు. అనుకొన్నది అక్షరాలా ఆచరించారు కూడా.

కురుక్షేత్ర గాథను, దాదాపు అంత భారీ యెత్తునా మనం మన స్వయాధారాలపై తెరకెక్కించడం ఆ యుద్ధానికి మించిన యుద్ధం చెయ్యడమే ఈ కథా కామూషి. 'గారె'లంత రుచి; 'భారత' మంతటి రసభాండం.

● ● ●

ఆంధ్ర మహాభారతంలో తిక్కన

విరచిత పర్వాలలో నాలుగు- విరాట పర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం, ద్రోణపర్వం - కేటిన వీనకళకు (సినిమా) నాలుగు దిక్కులు వాటి మధ్య నవరసాలు, విశేషించి వీరరసం ఈ కాలానుగుణంగా కలంతో ప్రదర్శింప జేసింది రాఘవాచార్య. సముద్రమంత భారతాన్ని మూడు గంటల రసయాత్రా సరస్సు చేసినది సముద్రాలవారు కృష్ణ రాయబారం ఘట్టంలో వారి ముద్ర ఎల్లకాలమూ భద్రముగా వుండేదే! ఐదేళ్ళ పేపర్ వర్క్, ఒక ఏడాది షూటింగ్ వెరసి 'వీరాభిమన్యు' అయినది.

● ● ●

సుభద్ర గర్భంలో అభిమన్యు శిశువుగా వున్నప్పుడు అర్జునుడు పద్మవ్యూహ ప్రశస్తి గావించి, వ్యూహచ్ఛేదనం చెప్పబోయే టప్పటికి అంతరాయం రావడం పద్మవ్యూహ "వీరాభిమన్యు" చిత్ర కథకు ప్రధాన ప్రాతిపదిక.

అసలు కథ విరాట పర్వ 'అజ్ఞాతవాసం'తో ప్రారంభమౌతుంది. అభిమన్యు వీర స్వర్గయానానంతరం భిన్నుడై కృష్ణునిపైనే క్రోధాగ్నిని అర్జునుడు వర్షింప జేయగా సుభద్రా సోదరుడు విశ్వరూపం ప్రదర్శించి త్రికాలోపదేశం చేయడంతో ఈ సినిమా కథ సమాప్త మంటుంది.

విశ్వరూప ప్రదర్శనం ఈస్ట్మన్ కలర్‌లో 'ఈస్ట్'కె (ప్రాచ్య ఖండానికే) గర్వకారణంగా తీశారు. తెరపై ముద్భుతంగా మూడు నిముషాలు కన్పించే ఈ 300 అడుగుల నిడివి దృశ్యం నాలుగైదు వేల అడుగులు ఎక్స్‌పోజ్ చేసిన ఫిల్ము నుంచి కుదించబడిందీ అంటే దానిసారం ఎంతటిదో ఊహించవచ్చు. ఒక్క ఫ్రేములో ఏడెనిమిది 'ఎక్స్‌పోజర్'లు వుండడమే ఘనం. అట్టిది ఈ విశ్వరూప ప్రదర్శనం. ఒక సందర్భంలో 40-50 ఎక్స్‌పోజర్‌ల సత్ఫలం. ఒక కంటిలో సూర్యుడు, ఒక కంటిలో చంద్రుడు, వక్షమున చంద్ర లోకం. ముఖ ద్వారమున అగ్ని ప్రవాహము అక్షోహిణుల సైన్యము మహారూపమున వినవగుట, దశావతార వర్ణన మొదలైన వెన్నో దిగ్భ్రాంతి కలిగించేటట్టు అమర్చారు. ఇది రవికాంత్ 'ట్రిక్ వర్క్' కాదు; థ్రిల్ వర్క్!

● ● ●

ఆ మాటకువస్తే "వీరాభిమన్యు" ట్రిక్ ఫొటోగ్రఫీ (మాయా ఛాయా గ్రహణం)లో నూతనాధ్యాయం ప్రారంభించవచ్చు.

ఘటోత్కచునిచే విరాటనగర విధ్వంసం, కృష్ణునిచే 30 మంది మాయాఉత్తరల సృష్టి, అసలు ఉత్తర ఎన్నికకై వారినందరిని రాజప్రాసాదంతో సహా ఘటోత్కచుడు పెకళించుట, ఘటోత్కచ - అలంబస రాక్షస పోరాటంలో శిలాపతనం, అగ్నివర్షం, ప్రకృతి ప్రళయం, సైంధవ భీష్మ బంధనం, ఉత్తరాభిమన్యుల ఊహా మధుర మోహ యాత్ర, దక్షిణ గోగ్రహణం, కురుక్షేత్ర సమరములలో మాయా ఛాయా మహిమలు చలనచిత్ర కళకు వినూత్నకళ తెచ్చే విధంగా ఉపయోగించారు.

● ● ●

మాయా ఛాయాగ్రహణం చేతిలోని పని! లాబ్ పని. ఎంతయినా కొంత ఉంటే కదా అంతకు వెయ్యింతల 'మాయ' సృష్టించేది. ఆ 'కొంత'కు కూడా కొండంతపని తప్పలేదు.

కురుక్షేత్ర సంగ్రామం పైన చెప్పినట్టు 'ఎరువు సీను'ల ద్వారా కాక- స్వయం కల్పనతో తెరకు తీర్చిదిద్దారు.

రథ, గజ, తురగ, పదాతి దళా



రాజ్యలక్ష్మివారి "వీరాభిమన్యు" చిత్రంలో

శోభన్ బాబు, కాంచన

లనే స్వయంగా సమకూర్చుకొన్నారు రాజలక్ష్మివారు.

దాదాపు 60 రథాలు స్వయంగా నిర్మించారు. వాటిలో దాదాపు పది ప్రత్యేక మహారథాలు. కౌరవ, పాండవ ప్రముఖులకు వీటిని తయారు చేశారు.

గజబలంలో ఈ తెలుగు సినిమా యూనిట్ బలం పదుల సంఖ్యలో వుండడమే విశేషం. ఎక్కువగా దగ్గరిషాట్స్‌కు వినియోగించారు. భీమ సైంధవ పోరాటంవంటి వాటికి వీటిని ఉపయోగించారు.

ఎలుగుబంటిని కొనడానికే తెలుగు మార్కెట్‌కు తాహతులేక ఎలుగుబంటి చర్మంతో మనిషిని కప్పి సినిమా కాలం వెళ్ళబుచ్చుతున్న ఈ కాలంలో రాజలక్ష్మివారు ఒక ఏనుగునే కొనేశారు. పాట్నావద్ద సోనేపూర్ నుంచి తెచ్చారు. మదగజం ఒక్కటి తెచ్చి మద్రాసు వాహినీలో పెట్టితే ఏమి లాభం. ఆ లైట్లకు బెదిరి ఏమైనా చేయవచ్చు. అంచేత ఓ శిక్షకుని కూడా తెచ్చారు. రథాలను తొండంతో ఎత్తి నేలపైముక్క చెక్కలు చేయించడంవంటి "ఫీట్స్" ఎన్నిటినో నేర్పారు; తీశారు. సినిమాలో ఈ గజరాజు "రాజా" అట్రాక్షన్, రేపు ఊళ్ళ ఊళ్ళకూతిప్పి పబ్లిసిటీలో "రాజా" అట్రాక్షన్ చేసినా ఆశ్చర్యపడ నవసరంలేదు.

ఆ ఏనుగుశాక మలబార్, మద్రాసు నగరం, కంచి, ఇతర తమిళ దేవాలయముల నుంచి మరికొన్నింటిని తెచ్చారు.


ఏనుగు రథాన్ని ఎత్తికొట్టడం కంటె 'న్యూస్' మనిషే రథాన్ని ఎత్తి విసిరివేయడం. ఎవరు చేయగలరా పని భీముడు తప్ప. భీమబలుడు విజయవాడ దండమూడి రాజగోపాల్ శాండో తప్ప. భీమ (రాజగోపాల్) ఘటోత్కచ (నెల్లూరు కాంతారావు పహిల్వాను) పోరాటం 'రియల్ ఫైట్'. డూప్‌లు లేవు. ఇదీ కొత్తదనమే.

ఇక తురగ దళం. దగ్గరి దృశ్యాలకు వినియోగించేందుకు 50—60 అశ్వములు తెచ్చారు. దూర దృశ్యములలో మెరుపువలె పరుగిడుటకు 20 పందెపు గుర్రములు (రేస్ హార్సెస్) వినియోగించారు. జంపింగ్, క్లాష్‌పల్టి మొదలైన ఫీట్స్‌కు ఓ ఆరు గుర్రాలే కొనేశారు. వాటిలో రెండు నిజ సమరధాటికి తట్టుకోలేకా, పల్టీ లప్పుడు కాలి మృతి చెందాయి.

పదాతి దళానికి ఆ రేడువేల మంది 'ఎక్స్‌ట్రాల'ను నియోగించారు. ఇంతటి వాస్తవ సమూహ సమ్మేళనం తెలుగు రంగంలో అపూర్వం.

సర్పవ్యూహం, గరుడవ్యూహం, దుర్గవ్యూహం పద్మవ్యూహాలలో వీరిని, పైవాటిని నేత్రపర్వంగా ఉపయోగించుకొన్నారు.

గిండి రాజభవన మైదానంలో లక్ష్మణకుమార (నాగరాజ్), అభి



ప్రసాద్ ఆర్టు పిక్చర్సువారి "మనుషులు - మమతలు"లో నాగేశ్వరరావు, సావిత్రి

మన్యు (శోభన్ బాబు) రథాల వరుగుల(ఛారియట్ ఛేజ్) దృశ్యాలు తీశారు. వెలచ్చేరి, మహాబలిపురం, మద్రాసు, వాహినీలోని అనియాలో కెల్ల పెద్దదైన ఎనిమిదవ నెంబరు ఫ్లోర్‌లలో యుద్ధదృశ్యాలు చిత్రీకరించారు.

40 అడుగుల ఎత్తున చెక్క 'మేడ'లు నిర్మించి అంత ఎత్తునుంచి, 20, 80 అడుగుల ఎత్తునుండి ఒకేసారి 3, 4 కెమెరాలు పెట్టి సమర సన్నివేశాలు చిత్రీకరించారు.

విలువిద్యకు కురుక్షేత్రయుద్ధంలో ప్రత్యేక ప్రాధాన్యం కలదు. కాబట్టి ఆంధ్రదేశంలో శోధించి మేటి విలుకాండ్రను తెచ్చి అస్త్రసమరంలో ఉపయోగించారు.

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం ఏజెన్సీలో ఈనాటికీ ఏటా విలువిద్యలో ప్రచండమైన పోటీలు

జరుగుతవి. గత నాలుగైదేళ్ళలో ఆ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వారిని, మరి కొందరిని తీసుకొని వచ్చారు. గుంటూరునుంచి సామంతపూడి చిన రామభద్రరాజు, షేక్ మస్తాన్‌వంటి అస్త్ర, ఆయుధ నిపుణులను తెచ్చి పోరాటదృశ్యాలు వీలైనంత సహజంగా వుండేందుకు కృషి చేశారు.

సబ్జెక్టుకు, శాస్త్రానికి న్యాయం చెయ్యడానికి అడుగడుగున నిర్మాతలు కృషిచేశారు.

సంగీతం, సెట్స్, సన్నివేశ సృష్టి—ఈ మూడింటిలో కూడా "వీరాభిమన్యు" ప్రేక్షక విశేషాభిమానం చూరగొన గలదు వీటికి ఒక్కొక్క ఉదాహరణ.

కృష్ణ రాయబార సన్నివేశంలో ఆరు నిమిషాలపాట (గాయని ఎస్. జానకి) వున్నది; గీతాంజలి నృత్య బృందంపై చిత్రీకరించారు. కృష్ణునిపై దూషణతో ప్రారంభమైన పాట కృష్ణ మాయవల్ల భూషణగా మారుతుంది. స్పెషల్ రికార్డుకింద ఈ పాటను విడుదల చేయబోతున్నారు సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్.

దుర్యోధనుని దర్బారు, ఉత్తర జలక్రీడా సరస్సు, ఉత్తరాభిమన్యుల మధుర లోకయాత్ర, విరాటునగరం సెట్‌లు భారీ తనానికి, అందానికి పేరెన్నిక గన్నవి. కళా దర్శకుడు కృష్ణారావు.

వ్యూహాలూ, యుద్ధాలూ, ఆడంబరాలూవున్న చిత్రం ఎక్కువగా కంటిని రంజింప జేస్తుంది. హృదయాన్ని కదలించేవి సృష్టించినా, ఆ ఆడంబరాలముందు కొన్ని షేడ్‌లు తగ్గుతుంది. కాని ఈ చిత్రంలో సవాలక్ష ఆడంబరాలనే "షేడ్"చేసే భావగర్భిత సన్నివేశాలు కొన్ని ఉన్నాయి. అవే దర్శకుని విన్నాణమునకు పరీక్ష.

అభిమన్యు నిర్యాణానంతరము ఉత్తర ఉద్వేగం, దానికి అలంబన అయిన సన్నివేశాలు, అటులనే వీరార్జునుడు తనపుత్రుడు వీరస్వర్గమలంకరించినందుకు విలపించవలెనా, గర్వించవలెనా అన్నప్రశ్నకు సమాధాన మివ్వగల సన్నివేశముల చిత్రీకరణ కళా హృదయులకు చిరస్మరణీయం కాగలవు. దర్శకుడు వి. మధుసూదనరావు, అసోసియేట్ దర్శకుడు వి. రామచంద్రరావు, సహాయ దర్శకులు కె. ఏ. ఆచార్య, గోపాలకృష్ణ. మొదట పేర్కొన్న నాలుగు పర్వములలో సినిమా విలువలు కలవాటిని "వీరాభిమన్యు" పరంగా కొత్త వెలుగులోకి తేవడానికి చక్కటి కృషి చేశారు.

ఎస్. ఎస్. ప్రకాష్ కూర్పు, సముద్రాల రాఘవాచార్య, ఆత్రేయ, ఆరుద్ర, దాశరథి పాటలు, కృష్ణమూర్తి నృత్యనిర్మాణం ఆస్సెట్స్‌గా కల ఈ భారతగాథలో ముఖ్య పాత్రధారులు:

రామారావు (కృష్ణుడు), కాంతారావు (అర్జునుడు), ధూళిపాళ (ధర్మ



జెమినీ చిత్రం "ఆడబ్రతుకు"లో దేవిక, ఎన్. టి. రామారావు

రాజు), రాజనాల (దుర్యోధనుడు), కె. వి. ఎస్. శర్మ (శకుని), డాక్టర్ రమేష్ (కర్ణుడు), రావి కొండలరావు (ద్రోణుడు), జూనియర్ ఏ వి. సుబ్బారావు (భీష్ముడు), పద్మనాభం (ఉత్తరకుమారుడు), జి. వరలక్ష్మి (ద్రౌపది), కాంచన(ఉత్తర), సుభద్ర (ఎస్. వరలక్ష్మి).

నిర్మాతలు నవతా, డూండీ. నవ్యత్వాభిమానమే "వీరాభిమన్యు" విశిష్టత.

"సుప్రభాతం"

సుప్రసిద్ధ రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి కథ ఆధారంగా కళా మందిర్ సంస్థవారు "సుప్రభాతం" అనే చిత్రం తీయబోతున్నారు. నిర్మాత : పిళ్ళారిసెట్టి మధుసూదన్; మాటలు, పాటలు : ఆచార్య ఆత్రేయ; సంగీతం : పెండ్యాల. అగ్రశ్రేణి తారలతో ఈ చిత్రం నిర్మించ నున్నట్లు తెలుస్తున్నది.

ఆకాశరామన్న

చిన్న తారాగణంతో తీసిన పెద్ద చిత్రం గౌరీ ప్రొడక్షన్స్‌వారి "ఆకాశ రామన్న".

కథ పైటి ఆడంబరాలకంటె (కత్తి యుద్ధాలు, తంత్ర మంత్ర యంత్ర ప్రదర్శనలు, గుహలు, ఊహాలోకాల వంటి వాటికంటె) కథలోని ఆడంబరాలకు (ప్రేమ, కుట్ర, ధన దాహం, ద్రోహం, ప్రతిద్రోహం, లక్ష్యం, జయంవంటి వాటికి) ప్రాధాన్య మిచ్చిన కొద్ది జానపదాలలో ఒకటి ఈ 1321 మీటర్ల నిడివి చిత్రం.

సినిమా శక్తు లన్నింటిలోకి కథ శక్తి ప్రధాన విజయ దాయకమని నిరూపించిందికూడా, ఈ జిత్తులమారి కథానాయకుని కథ చిత్రం.

స్వచ్ఛ కథలో కొత్తదనం, వినోదబలం, యాక్టింగ్‌కు అవకాశ బలం, పాటలబలం, నృత్య బలం, సంగీత బలం అనే సప్తవర్ణాలువుంటే ఆ స్వచ్ఛత రాణిస్తుందని కూడా చిత్రం చూడగానే ప్రేక్షకులకు అనిపిస్తుంది.

ఆకాశరామన్నలకు (లేఖకులు) నాగరికతతో, న్యాయ శాస్త్రమూ మరీ పెరిగిన ఈ కాలంలో అయితే అంత విలువలేదుకాని ఆ కాలంలో ఒక్క ఆకాశరామన్న హనుమంతుడిలా లోక ఝూడించినట్లు ఈ చిత్రం బట్టి తోస్తున్నది.

మహేంద్రపుర యువరాజైన అనంగపాలుడు (రామకృష్ణ) పరాక్రమవంతుడే. కాని ...

అనంగపాలుని సహోదరి చంద్రావతి (రాజశ్రీ) కుమారశ్రీ వసంత రామరాయలు (కాంతారావు)ను ఊహాసీమలో ప్రేమించింది. కాని... అనంగుని మేనమామ గోపాలకృష్ణ రాయలు (డాక్టర్ ప్రభాకరరెడ్డి) రాజప్రతినిధిగా మహేంద్రపురమును ప్రజారంజకంగా పాలిస్తూ మద్యపానం, జూదం, వ్యభిచారం, లంచగొండితనం నిషేధించి, అనంగునికి పట్టాభిషేకంచేసి, అదే తరుణంలో తన కుమార్తె కళావతి (విజయలక్ష్మి) నిచ్చి వివాహం జరిపించాలనుకొంటాడు. కాని...

మహేంద్రపుర సేనాని వరసింగ రాయలూ (రాజనాల), అతని సహచర బృందం-చాచాలుడు (పేకేటి), దువ్వన్న (సత్యనారాయణ), కామమంజరి (వాణిశ్రీ) ఆ పట్టాభిషేకం జరుగకుండా అనంగపాలుని దుర్వ్యసనాలకు లోనుచేసి, గోపాలకృష్ణ రాయలును, ఆయన కుమార్తెను అడవిపాలుచేసి, 'రత్నకోశ రహస్యం, తెలుసుకొని స్వయంపాలన సాగించాలనుకొంటారు కాని...

వారందరికథ అడ్డం తిరిగించింది వసంతరాయలు (కాంతారావు). చించా, పండు ముత్తయిదు, భజరంగ



ప్రసాద్ ప్రొడక్షన్స్ "ఇల్లాలు"లో
కొత్తనటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి

శాస్త్రి, విలుదొరగా పై అందరిమధ్య 'ఆకాశ రామన్న' వుంటూ, పైన పేర్కొన్న "కాని... కాని..." సమస్యలు తెచ్చిపెట్టుతాడు. తుదకు ప్రాణాలు బలిపెట్టడానికైనా అంగీకరించి మంచివారికి మంచి, చెడ్డవారికి చెడ్డ మిగుల్చుతాడు. ఈ మహాత్కార్యంలో తనకు సహాయపడిన విశారదునికి (నాగరాజ్) అతని ప్రేయసి మంజరి (గీతాంజలి) నిచ్చి వివాహం జరిపిస్తాడు.

ఊహాలోకంలో వసంత రామరాయలును (కాంతారావు) మోహించి, అతడే ప్రళయాలు సృష్టించిన ఆకాశ రామన్న అని తెలుసుకొన్న చంద్రావతి (రాజశ్రీ) తన ప్రేమకే పట్టం కట్టదలచింది. కాని...

ఈ "కాని..." సమస్యకు సముచిత సమాధానం 'ఆకాశ రామన్న' అంతంలో కానవస్తుంది.

కాంతారావు విశిష్ట నటన, ఎస్. జానకి మధురాతి మధురగానం, ఆనంద ప్రదమైన దృశ్య చిత్రీకరణ,

అందమైన ఛాయాగ్రహణం, సర్వాంగసుందరములకు ప్రాతిపదిక వేసిన కలం కళ మెచ్చదగినవి.

"ఆకాశరామన్న" సాంకేతిక బృందం వివరమిది:

నిర్మాత: వై. వి. రావ్, దర్శకత్వం: జి. విశ్వనాథం, కథ, సినిమా అనుకరణ: ఎస్. భావనారాయణ, మాటలు, పాటలు : వీటూరి, సంగీత : కోదండపాణి, కెమెరా: హెచ్. ఎస్. వేణు, కూర్పు: కె. ఎస్. ఆర్. దాస్, కళ: బి నాగరాజన్. శబ్దగ్రహణం: ఎన్. సి. రామనాథన్,

ప్రతిజ్ఞాపాలన

ఇంతవరకు గురుదక్షిణల గురించి విన్నాము. గురువును మించిన శిష్యుల కథలు కన్నాము. సురేశ్ ప్రొడక్షన్స్‌వారి 'ప్రతిజ్ఞాపాలన' గురుభక్తికి సంబంధించిన కథ. గురువుకు యిచ్చిన మాట నిలబెట్టుకొనేందుకు శిష్యుడు జరిపిన సాహసాలు; ఆ సాహస యాత్రలో ఒయాసిస్‌లవంటి ప్రేమయానాలు; ఇంకా ఎన్నో సంతోషకరమైన సందర్భాలూ కథాపథంలో మజిలీ లయినాయి.

'ప్రతిజ్ఞాపాలన' నాలుగు లోకాల కథ. ఇద్దరు అబ్బాయిలూ, ఇద్దరు అమ్మాయిలూ కథ.

బ్రహ్మలోకంవారు భూలోకంలో ధర్మ రక్షణార్థం శత్రుంజయుని చంద్రాయుధ మిచ్చి పంపారు. శత్రుంజయుడు రాజశేఖరుడనే పేరుతో భూలోకంలో వరిపాలన ప్రారంభించి యక్ష, నాగలోకాది పరదేశవాసుల అకృత్యాలపై ఆంక్షలు విధించాడు. యక్షకాపాలికుడు అరిందముడు, నవకపాలవ్రతం ప్రారంభించి నవకపాలం కోసం రాజశేఖరుని (రాజ) గురువు బాలకుమారుని యక్షలోకానికి తెప్పిస్తాడు.

విషగ్రస్తుడైన బాలకుమారునినుంచి విషంలాగి వేయడానికి నాగలోకం నుంచి అనంగ మోహినిని రప్పించి చెరబెట్టుతాడు. వ్రత పరిసమాప్తిచేసి యక్ష రాజకుమారి చంద్రకళను పరిణయమాడి అపారమైన యక్ష నిధులు పొందడం అరిందముని ఆశయం. ఈతడు కామించిన ఇద్దరు అమ్మాయిలూ రాజశేఖరునివరించారు. కాని వారిలో ఒక్క అమ్మాయిని చంద్రకళను – రాజశేఖరుడు పొందదలచాడు. భూలోకంనుంచి తీసుకొనిపోబడిన రాజగురువు బాలకుమారుని ఏమైనా సరే తెచ్చియిస్తానన్న ప్రతిజ్ఞ చేశాడు రాజశేఖరుడు. అది ప్రతిజ్ఞాపాలన సమస్య. ఇటు ఇద్దరు అమ్మాయిల ప్రేమసమస్య. ఇంకొకవైపు ఈ ముగ్గురినీ కబళించేందుకు సిద్ధంగావున్న యక్షకాపాలికుడు తెచ్చిపెట్టే లక్ష ప్రమాదాల సమస్య. వీటిని రాజశేఖరుడు ఎలా ఎదుర్కొంటాడు? ప్రతిజ్ఞాపాలన సాగుతుందా? అన్న విషయాలు మొత్తం 4533 మీటర్ల నిడివి ఫిలింతో, కళ్ళు జిగేలుమనిపించే కాంతిసెట్లతో కొల్లలుగా వున్న స్టంటులతో, పాటలతో, నృత్యాలతో పరిష్కారం చేసి వేస్తారు.

రీలుకొక సమస్యతో, అంరీలుకొక స్టంటుతో, కొన్నేసి రీళ్ళకు కొన్ని కొన్ని పాత్రల చావు బ్రతుకులతో చిత్రం 'తెర యాత్ర' సాగిస్తుంది.

యాత్ర అంతా అయిపోయాక ప్రేక్షకుల మనసులో నిలచే అంశాలు — చరిత్రకు సంబంధించిన ఇంగ్లీషు చిత్రాలలోవలె స్పష్టమైన, నొక్కి నొక్కి వలికే సంభాషణలు, బీభత్సం కలిగించే కాపాలిక సెట్లు, కొన్ని సుందర ప్రకృతి



"మనుషులు - మమతలు" చిత్రంలో జగ్గయ్య, రాజశ్రీ.

దృశ్యాలు (బాట్ డోర్), స్వయంవర సన్నివేశం.

పైన పేర్కొన్న నాలుగు ముఖ్య భూమికలను కాంతారావు, రాజనాల, రాజశ్రీ, విజయలక్ష్మి నిర్వహించారు. చిత్ర నిర్మాణంలోని నాలుగు ముఖ్య భూమికలను నిర్వహించింది నిర్మాత డి. రామానాయుడు, దర్శకుడు సి. ఎస్ రావు, కవి సముద్రాల రామానుజాచార్య, కళా దర్శకుడు రాజేంద్ర కుమార్.

క్షుద్ర దేవతా రాధన పనికి రాదన్నది ఈ చిత్రం నీతి.

పూర్తి అయిన చిత్రాలు

మనుషులు - మమతలు, జ్వాలా ద్వీప రహస్యం, సింహాచలక్షేత్ర మహిమ, రాజభక్తి చిత్రాల నిర్మాణం పూర్తిఅయి విడుదలకు నిరీక్షిస్తున్నవి.

తారల దృష్టిలో....

"తేనెమనసుల" సుబ్బారావు

మూకుమ్మడిగా తెరతారా పరిచయం చేసిన ఆదుర్తి సుబ్బారావు, "తేనె మనసులు" నిర్మాత సి. సుందరంగార్లకు ఆంధ్ర ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ జులై ఐదవ తేదీన మద్రాసు వాణీ మహల్‌లో ఘన సన్మానం జరిపింది.

"అనసూయ - ధృవ"లో దాదాపు అంతా కొత్త బాల తారలను పరిచయం చేసిన చిత్రజల్లు పుల్లయ్య బాబూ మూవీస్ "బాల తారలపై" (అనుభవజ్ఞులతో పోల్చిచూస్తే ఇప్పటికీ బాల తారలే కదా) ఆశీస్సుల జల్లులు కురిపించారు. వేదికపై, ఘంటసాల బలరామయ్య, గూడవల్లి రామబ్రహ్మం గారల పెద్ద ఛాయా చిత్రాలు పెట్టబడినవి.

ఇప్పటికీ ఫైల్‌లోవున్న 'నిన్నటి హీరో' "పద్మశ్రీ" చిత్తూరు వి. నాగయ్య, "తేనెమనసులు" విడుదల వరకు తాజా ప్రథమశ్రేణి తెలుగు తార జమున, ఆంధ్ర ఫిలిం జర్నలిజం మూలపురుషులలో ఒకరైన ఇంటూరి వెంకటేశ్వరరావు ఆ సన్మానోత్సవంలో ప్రముఖ పాత్ర వహించారు. పెక్కుమంది 'తమిళ' తారలను పరిచయంచేసిన తెలుగుబిడ్డ శ్రీధర్ ఆరోజనే "ప్రేమించి చూడు" హిందీ వర్షన్ ప్రారంభించినందువల్ల ఉపన్యాసం వ్రాసి పంపారు. పెక్కుమంది స్త్రీతారలను ప్రోత్సహించిన, పరిచయంచేసిన ఎన్.టి. రామారావు తన "శ్రీకృష్ణ పాండవీయం" భారీ చిత్ర నిర్మాణంలో నిమగ్నమై, ధుర్యోధన పాత్ర వేషంలోవున్నా "మీ సన్మాన కార్యక్రమానికి మా హృదయపూర్వక అభినందనాలున్నాయి. మీ సన్మానమే మా సన్మానం" అని ధర్మజ వాక్కులు ఉత్సవ నిర్వాహకులతో పలికారు.

ఆదుర్తి, సుందరం అభినందన ధ్వజం మద్రాసులో ఇలా ఎగురగా వారి యత్నానికి తిరుపతి. విజయవాడ సెంటర్‌లు శతదినోత్సవ సన్మానాలు జరిపినవి. విజయవాడ సభకు అక్కినేని నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయనకు తొలుత తెర యోగం కల్పించిన సి. పుల్లయ్య, మద్రాసు సభలో ప్రముఖ పాత్ర వహించిన సి. పుల్లయ్యచే పరిచయం చెయ్యబడిన అంజలిదేవి విజయోత్సవంలో ప్రముఖపాత్ర వహించారు.



మద్రాసులో ఆంధ్రఫిలిం జర్నలిస్టుల సంఘంవారు సన్మానించిన సందర్భంలో ఆదుర్తికి నటి జమున తిలకం దిద్దుతున్న దృశ్యం

విజయవాడ, మద్రాసు ఉత్సవాలకు "తేనే మనసులు" యూనిట్ పెద్దలు స్వయంగా హాజరైనారు.

ఈ రెండు ఉత్సవాలలో 'ఆదుర్తి అద్భుత దీపం' పై తెరతారలు, సాంకేతిక శాఖ 'తారలు' నుతివిన పలుకు ఒక్కొక్క 'టూకీ'గా సమీకరిస్తున్నాము.

అక్కినేని నాగేశ్వరరావు: నా పదవ చిత్రంలో నేను చూపిన ప్రజ్ఞ కంటె "తేనెమనసులు" తారాగణం తను తొలిచిత్రంలోనే అధిక ప్రతిభ చూపారూ అంటే పదిసార్లు అభినందనలకు అర్హులైనవారు ఎవరో మన అందరికీ తెలుసు

అంజలీదేవి: ఆదుర్తి కొత్త ప్రయోగం, దాని అపూర్వ విజయం అఖిలభారతానికే ఆనందదాయకం.

దర్శకతార పి. పుల్లయ్య: తెలుగులో, అందులో హైదరాబాద్‌లో, అందులో కలర్‌లో, అందులో సాంఘికం, అందులో అందరూ కొత్త తారలతో ఆదుర్తి చిత్రంతీసి యింకా నిలవగలిగారూ. అంటే సాహసానికి అసలు నిర్వచనం ఇన్నాళ్ళకు దొరికిందన్న మాట!

ఆంధ్ర ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ (సన్మానపత్రంలో ఉదాహరణ): రెండు మంచి మనసుల (ఆదుర్తి, సుందరం) కలయిక మూగ మనసులను సయితం పలికించింది; తెలుగు సినిమా చరితలో మధుర (తేనె) అధ్యాయాన్ని ప్రారంభించింది.

నాగయ్య: ఈ తరం సి. పుల్లయ్య యువ ఆదుర్తి. తొలి ప్రయత్నంలో సమర్థుడైన దర్శకుని చేతిలో పడడం "తేనె మనసులు" తారల భాగ్యం.

సి. ఎస్. రావు (దర్శకుడే అయినా సినిమాలలో నటించారు): ఆ రోజులలో హెచ్. ఎమ్. రెడ్డి, సి. పుల్లయ్య మీసం మెలేస్తే కొత్త తారలు తయారయ్యేవారు. ఈ రోజున ఆదుర్తి కొత్త తారలను పరిచయంచేసి మీసం మెలేస్తున్నారు.


ముదిగొండ లింగమూర్తి: దక్షిణ శాంతారామ్ ఆదుర్తి. ఉపయోగించుకొనే నిర్మాతబట్టి ఆ శాంతారామ్ రాణింపులు కన్పిస్తూ వుంటవి. ఆదుర్తి దర్శకుడే కాదు మానవుడు కూడా.

కవితార దాశరధి: అర్తులపాలిటి జ్యోతి ఆదుర్తి.

జమున: మనిషిలోని, మనసులోని మంచిని – అనగా ప్రజ్ఞను – మెత్తగా ఉవ్వెత్తున తీసుకు వెళ్ళగల దర్శక "బాబు" ఆదుర్తి.

రామమోహన్: మావల్ల ఆదుర్తి గారికి ఎక్కడ చెడ్డపేరు వస్తుందోఅని దిగులు చెందాం. మావంటివారిని పెట్టుకొనీ విజయం పొందారూఅంటే ఆదుర్తికి వేరే నిర్వచనం అనవసరం.

కృష్ణ: మేమెంతటి అగ్నిపరీక్షల ముందయినా 'డ్రిల్లు'– అనగా విజయ విన్యాసం చెయ్యగలం.



విజయవాడలో "తేనెమనసులు" శతదినోత్సవ సందర్భంలో బహుమతులు పంచిపెట్టిన అంజలీదేవి, అధ్యక్షతవహించిన నాగేశ్వరరావు.

శక్తికో ధైర్యం కలిగించిన వ్యక్తికాదు. మా ఆదుర్తి.

కెమెరాకు కొత్త నిర్వచనం

సుకన్య: కెమెరాకు కొత్త నిర్వచనమిచ్చినది ఆదుర్తి. కెమెరా అంటే ముక్కోటి ఆంధ్రుల కళ్ళు, జాగ్రత్త, అని వారు చేసిన హెచ్చరిక ముందుశతాబ్దాల వారికి మార్గదర్శకం.

సంధ్యారాణి: ఆశలను అందుకోడాలకు వారధి, మావంటివారలకు పెన్నిధి ఆదుర్తి.

వి. వెంకటేశ్వరరావు, జి. ఎస్. ఆర్. మూర్తి, పుష్పకుమారి, రోజారాణి, జయశ్రీ ("తేనెమనసులు" తారలు): ఆదుర్తి ప్రయోగం మా ప్రయోగం, సవ్యత్వారాధకుల భాగ్యం.

మద్రాసు ఉత్సవంలో రావికొండలరావు బృందం 'కుక్కవిల్లు దొరికింది' నాటిక, వేయిగ'పాల్ బృందం సూర్యం విరచిత మూగ నాటిక 'మానవుడు దిగంబరి' ప్రదర్శించారు. వసంత, మనోహర్, బసవేశ్వర్. వెంకట్రావు – వర్ధగాన గాయకులు – పాటలు పాడారు.

చలన చిత్ర వార్తలు

కొత్త దర్శకుడు విశ్వం

చాలాకాలంగా ఆదుర్తికి, అన్నపూర్ణా పిక్చర్స్ సంస్థలోను అసోసియేట్ డైరెక్టర్‌గా వుంటున్న కె. విశ్వనాథ్ (విశ్వం) అన్నపూర్ణావారి తదుపరి చిత్రానికి స్వయంగా దర్శకత్వం వహించనున్నారు. భమిడిపాటి రాధాకృష్ణను సినీ రచయితగా కూడా ఈ చిత్రం పరిచయంచేస్తుంది ఈ సంపూర్ణ హాస్య చిత్రంలో ప్రధాన పాత్రధారి నాగేశ్వరరావు. ఈ సంచిక వెలువడే తేదీకి పూర్తి తారాగణం నిర్ణయమై షూటింగ్ షెడ్యూల్ కూడా తయారౌతుంది. నిర్మాత దుక్కిపాటి మధునూధనరావు.

అన్నపూర్ణ సంస్థకు ఆదుర్తి చిత్రం

అన్నపూర్ణ పిక్చర్స్ నిలయ (దర్శక) విద్వాంసులు ఆసంస్థకు దర్శకత్వం వహించే చిత్రం జనవరి ప్రాంతాల సెట్ దర్శనం చేసుకోగలదు. సంభాషణలు ముళ్ళపూడి. ముఖ్య నటుడు నాగేశ్వరరావు. నిర్మాత దుక్కిపాటి మధునూదనరావు.

రామారావు త్రిబాధ్యతలు

ఎన్. ఏ. టి, రామకృష్ణ కంబైన్స్ వారి "శ్రీ కృష్ణ పాండవీయం"లో దుర్యోధన దర్బారు సెట్టుపై (వాహినీ) జులై ప్రథమార్థంలో షూటింగ్ జరిగింది. అదే చిత్రంలో శ్రీకృష్ణుడిగా నటించిన రామారావు యిక దుర్యోధన నటన ప్రారంభించారు. అంతేకాక దర్శకత్వం బాధ్యత కూడా వహిస్తున్నారు. నిర్మాత త్రివిక్రమరావు. 1965 లో తయారౌతున్న సర్వాడంబర చిత్ర ద్వయంలో ఇది ఒకటి. రచన సముద్రాల రాఘవాచార్య.

రవీంద్ర ఆర్ట్స ఔట్‌డోర్ షూటింగ్

రవీంద్ర ఆర్టువారి సస్పెన్స్ త్రిల్లర్‌లో ఔట్‌డోర్ షూటింగ్ షెడ్యూలు జులై మొదటి వారంలో మద్రాసు శివారులో జరిగింది. సి. నారాయణరెడ్డి రచించిన పాటను ఘంటసాల, సుశీల పాడగా నాగేశ్వరరావు, కృష్ణకుమారిలపై చిత్రీకరించారు. జులై మూడు నాలుగు వారాలలో హైదరాబాద్ శ్రీ సారథీ స్టుడియోస్‌లో మరొక షూటింగ్ షెడ్యూలు సాగింది. కవాలివంటి పాట చిత్రీకరణకు హంగులన్నీ అమర్చుకోవడమైనది. దర్శకుడు

వి. మధుసూదనరావు. సంగీత దర్శకుడు టి. వి. చలపతిరావు. నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి

"కన్నె మనసులు"

బాబూ మూవీస్‌వారి "కన్నె మనసులు" అగస్టు సాగనంపబడే లోగా సెట్స్‌కు వెళ్ళగలదు. 1965 సాగనంపబడేలోగా పూర్తి కాగలదు. "తేనెమనసులు" తారలు కొందరు ఇందులోను వుండగలరు. రచన ముళ్ళపూడి, దర్శకుడు ఆదుర్తి, నిర్మాత సి. సుందరం.

"భక్త ప్రహ్లాద"

ఏ. వి. ఎమ్. ప్రొడక్షన్స్‌వారు రంగారావు, అంజలి మొదలైన వారితో "భక్తప్రహ్లాద" తీయబోతున్నారు. బాల ప్రహ్లాదునికోసం అన్వేషిస్తున్నారు. సెప్టెంబర్‌లో షూటింగ్ ప్రారంభం కాగలదు. దర్శకుడు చిత్రపు నారాయణమూర్తి రచన: డి. వి. నరసరాజు.

కొత్త చిత్రాలు, సంస్థలు, పేర్లు

పి. ఏ. పి. వారు "భాగ్యనగర్" చిత్రం నిర్మించనున్నారు. నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి ప్రధాన పాత్రధారులు,

● ● ●

విజయరేఖా ఫిలిమ్సు అనే మద్రాసు సంస్థ "మహాసాధ్వి అరుంధతి" పౌరాణిక చిత్ర నిర్మాణం సంకల్పించారు,

● ● ●

విఠలాచార్య తదుపరి చిత్రం "అగ్గి భరాటా" రామారావు. కృష్ణకుమారి ప్రధాన పాత్రధారులు. రచన: జి. కృష్ణమూర్తి.

● ● ●

గోకుల్ ఆర్ట్ థియేటర్స్ వారు "ప్రేమించి పెళ్ళి చేసుకో" పేరు మార్చేశారు. "విశాల హృదయాలు" అనే నామకరణం చేశారు. చిత్రం విడుదలకు సిద్ధంగా వున్నతరుణంలో నూతన నామకరణం జరిగింది. రామారావు, కృష్ణకుమారి ప్రధాన పాత్రధారులు. రచన: బి. శివరామకృష్ణ, దర్శకుడు: సత్యం.

● ● ●

ఛాయాగ్రహణ దర్శకుడు వి. శ్రీధర్ లైట్‌హౌస్ ఫిలిమ్సు అనే సంస్థ స్థాపించి సస్పెన్స్ చిత్ర నిర్మాణం తలపెట్టారు. అగస్టులో సెట్స్‌కు వెడుతుంది. నవంబర్‌కు నిర్మాణం పూర్తికావచ్చు. రామారావు, రంగారావు, కొత్త స్త్రీ తారలు తారాగణంలో వుండగలరు.

● ● ●

వాహినీ వారికి బి. ఎన్. రెడ్డి తీయనున్న సాంఘికం స్క్రీన్‌ప్లే సిద్ధమైనది. పద్మరాజు కథ ఫైనల్ వర్షన్ వ్రాసి యిచ్చారు. కొత్త తారలకు ఈ చిత్రంలో అవకాశం వుండగలదు.

బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్ "మోహినీ భస్మాసుర" జెమినీ స్టుడియోలో ఘంటసాల పాట రికార్డింగ్‌తో ప్రారంభమైంది. ఈ సంచిక వెలువడే సరికి జెమినీలో షూటింగ్ ప్రారంభమై వుంటుంది. రంగారావు రావు భస్మాసురుడు, బాలయ్య నారదుడు. దర్శకుడు బి. ఏ. సుబ్బారావు.

● ● ●

బి. ఎస్. పిరవ్వ భరణీ స్టుడియోస్‌లో "వో కౌన్ థీ" ఆధారంగా తెలుగులో ఒక చిత్రం మొదలెట్టారు. మూడురీళ్ళు తయారైంది. దర్శకుడు బి. ఎస్. నారాయణ. జగ్గయ్య. జయలలిత, నాగభూషణం. రాజబాబు. మాలతి తారాగణంలో కలరు. దర్శకుడు బి. ఎస్. నారాయణ, పాటలు: దాశరథి, మాటలు: శివరామకృష్ణ.

షూటింగ్ ప్రోగ్రెస్

ప్రసాద్ ప్రొడక్షన్స్ "ఇల్లాలు"లో జులైలో ప్యాచ్‌వర్క్ జరిగింది. అంతటితో షూటింగ్ పూర్తి అయినట్టే. కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి ప్రధాన పాత్రధారులు. రచన ముళ్ళపూడి. దర్శకుడు: సంజీవి.

శ్రీ శంభూ ఫిలిమ్స్ "ఆంధ్రమహా విష్ణువుకథ"లో మరి రెండు సెట్లుపై షూటింగ్ జరిగింది. రచన: పింగళి నాగేంద్రరావు, దర్శకుడు: శేఖర్, రామారావు, జమున ప్రధాన పాత్రధారులు.

● ● ●

వేదాంతం రాఘవయ్యగారి "సక్కుబాయి"లో కృష్ణుడు సక్కుబాయిగా రావడం, ఇద్దరు సక్కుబాయిలు ఒకరినొకరు ఆశ్చర్యంగా చూడడం మొదలైన ట్రిక్ షాట్స్ సీనన్‌లో చిత్రీకరించారు. అంజలి సక్కుబాయి. పండరీపురంలో కొంత షూటింగ్ జరిగింది.

□□□

రచయితలకు మనవి

"జ్యోతి"కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితే రచనలతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలనిమనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని అట్టివారికి రచనలు త్రిప్పి పంపడం కష్టసాధ్యమని గుర్తించాలని కూడా మా విజ్ఞప్తి.

— మేనేజింగ్ ఎడిటర్.

Edited and Published by V. V. Raghavaiah and Printed by him at Jyothi Press, Congress Office Road, Governorpet, Vijayawada-2.

JYOTHI AUGUST'65 Regd.No.H368

